సూర్య
19 వ వసంతంలోకి ...

visit us @ https://www.suryaepaper.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం | 22 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 124
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, పంచమి ప.12.09, అశ్విని రా.7.01, వర్జ్యం మ.3.13 నుంచి 4.44 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం ఉ.4.21 నుంచి 5.06 వరకు

## భారత్-బ్రెజిల్ కలిస్తే గ్లోబల్ సౌత్
# మరింత బలోపేతం

- భారత పర్యటనలో బ్రెజిల్ అధ్యక్షుడు లులా ద సిల్వా
- రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం
- గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో పాల్గొన్న లులాకు మోడీ కృతజ్ఞతలు

అంతర్జాతీయ వేదికపై భారత్, బ్రెజిల్ దేశాలు కలిసి పనిచేస్తే 'గ్లోబల్ సౌత్' స్వరం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్, బ్రెజిల్ దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రానున్న రోజుల్లో భారీగా పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఈ వాణిజ్యాన్ని ఏకంగా 20 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భారత పర్యటనలో ఉన్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వాతో ప్రధాని మోదీ శనివారం ఢిల్లీ సమావేశమయ్యారు.



6 లో

## మోడీ చేసిన ద్రోహం బయటపడింది



6 లో

- అగ్రరాజ్యానికి పూర్తిగా సరెండర్ అయిపోయారు
- మోడీ సర్కార్‌ది 'క్లూలెస్ విదేశాంగ విధానం'
- కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల విమర్శ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గ్లోబల్ టారిఫ్లను యూఎస్ సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోడీపై విరుచుకుపడ్డారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో, మోడీ దేశానికి చేరిన ద్రోహం బయపడిందని వ్యాఖ్యానించారు. భారత్-యూఎస్ డీల్ విషయంలో మోడీ పూర్తిగా రాజీపడ్డారని ఆరోపించారు. మరోవైపు, ప్రధాని మోడీ తన ఇమేజ్ను కాపాడుకునే ఆరాటంలో మన దేశాన్ని అమెరికాకు అప్పగించారని కాంగ్రెస్ విమర్శించింది.

## నేనూ వ్యతిరేకత
# ఎదుర్కొన్నాను

- డీసీసీ శిక్షణ శిబిరంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- డీసీసీగా లభించిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని హితవు

కాంగ్రెస్ పార్టీలో అందరి పని తీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



2 లో

## ట్రంప్ దూకుడుకు ఇండియన్ లాయర్ బ్రేకులు



6 లో

మిత్రదేశాలు, శత్రు దేశాలు అనే తేడా లేకుండా సుంకాలతో ప్రపంచ దేశాలను వణికించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుకు అగ్రరాజ్య సుప్రీంకోర్టు బ్రేక్ వేయడంలో ఓ భారతీయ లాయర్ కీలక పాత్ర పోషించారు. ఐఈఈపిఏ చట్టాన్ని ఉపయోగించుకుని ట్రంప్ ఇష్టారీతిన సుంకాలు విధించడాన్ని తప్పుపడుతూ ఆయన వాదనలను వినిపించారు. మరోవైపు పిల్లల ఆట బొమ్మలను అమ్మే చిన్న కంపెనీ కూడా ట్రంప్‌నకు చుక్కలు చూపించింది. సుంకాల పిడుగుతో మనుగడే కోల్పోయే దశ నుంచి అది మళ్లీ ఊపిరి పోసుకుంది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మహిళల ఆర్థిక సాధికారతే
# తెలంగాణ ప్రగతి

- వారిని వ్యవస్థలో భాగస్వాములను చేసి ప్రోత్సహిస్తున్నాం
- సీఎం రేవంత్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట : మంత్రి సీతక్క

మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి అని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ డా.ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. శనివారం జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మహిళా సాధికారతలో తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతిని ఆవిష్కరించిన మంత్రి సీతక్క. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా స్థితిమంతులుగా చేయడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతంగా అమలుపరుస్తున్నాము. మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేసేందుకు ఎన్నో రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తున్నాం 46.68 లక్షల మహిళలు 4.37 లక్షల ఎస్‌హెచ్‌జి ల ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోంది. మహిళల ఆర్థిక ప్రగతి ద్వారానే సమాజం ఆర్థికంగా పురోగమిస్తుంది,



2 లో

## ఏఐ మాట వింటేనే వణుకు



- ఏఐని అదుపులో ఉంచాలి
- మానవ సంబంధాలు దెబ్బతినకూడదు
- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సాంకేతికతలో వడివడిగా దూసుకెళ్తున్న కృత్రిమ మేథస్సు పై భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ అంటే భయమేస్తుందని, వింటేనే వణుకు పుడుతోందని ఆయన పేర్కొన్నారు. కృత్రిమ మేథ (ఏఐ) వినియోగాన్ని నియంత్రిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## కేంద్రం వివక్షత విడనాడాలి


- భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ బీజేపీ పార్టీది కాదు.. ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమం
- భారత్ అంటే ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కరే కాదు
- ప్రతిపక్ష నాయకులను కూడా గౌరవించి ఆహ్వానించాలి
- రాహుల్ గాంధీ పదవుల కోసం, హోదా కోసం ప్రాకులాడే వ్యక్తి కాదు..దేశం కోసం ప్రాణాలను అర్పించిన కుటుంబం గాంధీలది
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ఢిల్లీలో జరిగిన భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ బీజేపీ పార్టీ ది కాదు భారత ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. భారత్ ఏఐ సమ్మిట్ అంతర్జాతీయ కార్యక్రమం. భారత్ అంటే ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కరే కాదు.. ప్రతిపక్ష నాయకులను కూడా గౌరవించి ఆహ్వానించాలి. తెలంగాణ లో విజన్ 2047 భారత్ సమ్మిట్ కార్యక్రమం చేపట్టినప్పుడు బీజేపీ నుండి కిషన్ రెడ్డి,,బండి సంజయ్ లను పిలిచాం.. ప్రతిపక్ష నాయకులు కేసీఆర్ ను కూడా పిలిచి గౌరవించాం.



2 లో

## అంతా ఇంతే!





సోనియా గాంధీనా, రాహుల్ గాంధీనా లేక ప్రియాంక గాంధీనా...?

## యూత్ కాంగ్రెస్ నిరసనపై
# భగ్గుమన్న బీజేపీ



- దేశవ్యాప్తంగా నిరనసలకు దిగిన కమల దళాలు
- అశ్లీలతను సమర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు
- దేశాన్ని కించపరచడానికి యువతను ఉపయోగించుకుంటున్నారు
- కేంద్ర మంత్రి రిజిజు తీవ్ర వ్యాఖ్యలు

వివరాలు-6లో

## జీఎస్‌టీ అప్పీల్స్
# పరిష్కారానికి కృషి



3 లో

- వ్యాజ్యాలపై హైకోర్టును ఆశ్రయిస్తే అప్పీళ్లకు మరింత ఆలస్యం కావచ్చు
- అందుకే పన్ను చెల్లింపుదారులు చివరి వరకు వేచి ఉండవద్దు
- జీఎస్‌టి ఏటీ ఛైర్మన్ జస్టిస్ డా. సంజయ్ కుమార్ మిశ్రా పిలుపు

## హైదరాబాద్‌లో ఉగ్రకుట్ర



7 లో

- చంచల్ గూడ జైలు ములాకత్ నుంచి ఉగ్రకుట్రకు ప్లాన్
- మూసారాంబాగ్, సైదాబాద్, మలక్‌పేట్ ప్రాంతాలపై పోలీసులు నిఘా

## చేనేత దుస్తులను ప్రతి ఒక్కరు
# ప్రోత్సహించాలి



2 లో

### ఎవ్వాహ్ - వీవర్స్ హబ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తూ మంత్రి తుమ్మల వెల్లడి

చేనేత దుస్తులను ప్రతి ఒక్కరు ధరించాలని, చేనేత కారులను మరింత ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. సోషలైట్ అలేఖ్య రెడ్డి ఆధ్వర్యంలో నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో గల ఫైర్ వాటర్ నియో కిచెన్ బాంకెట్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎవ్వాహ్ - వీవర్స్ హబ్ ఎగ్జిబిషన్ ను శనివారం నాడు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.

## చొరబాటుదారులను
# తరిమేస్తాం

- త్వరలోనే నక్సలిజం నుంచి దేశానికి విముక్తి
- అదే తరహా చొరబాట్లపైనా వ్యవహరిస్తాం
- అక్రమ వలసదారులకు ఓటర్ల జాబితాలోనే కాదు దేశంలోనూ చోటుండదు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా.. దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు.



6 లో

# నేనూ వ్యతిరేకత ఎదుర్కొన్నాను

● డీసీసీ శిక్షణ శిబిరంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు ● డీసీసీగా లభించిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని హితవు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీలో అందరి పని తీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. శనివారం వికారాబాద్?లో జరుగుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణా తరగతులలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. వారసత్వంగా అవకాశాలు ఎవరికీ రావని మనం చేసిన కష్టం, శ్రమ ఎప్పటికీ వృథాగా పోదన్నారు. శిక్షణను శిక్షగా భావించవద్దన్నారు. డీసీసీలుగా పార్టీ మమ్మల్ని ఎన్నుకున్నది కాబట్టి ఈ జిల్లాపై మాదే ఆధిపత్యం మేమే అధిపతులం అని ఎవరైనా భావిస్తే అది మీరు చేసే మొదటి తప్పిదం అవుతుందన్నారు. డీసీసీ పోస్టు అనేది అధికారం కాదని ఇది కుటుంబ పెద్ద లాంటి బాధ్యత అన్నారు. పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే వారు ఉంటారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో కొత్తేం కాదని మహాత్మాగాంధీ నాటి నుండి కొనసాగుతోందని దీన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతే తప్ప మనల్నీ వ్యతిరేకిస్తున్నారు కాబట్టి అలాంటి వారిన పార్టీ నుంచి బయటకు తరిమేయాలని చూస్తే మీరు పార్టీకి కీడు చేసినవారవుతారన్నారు.

**నేను వ్యతిరేకత ఎదుర్కొన్నాను**

నేను పీసీసీ చీఫ్?గా అయ్యేనాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉండేదని పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని చెప్పారు. కానీ నేతలందరీ ఇళ్లకు వెళ్లి వారిని కలిశాను.మీకంటే వయసులో,అనుభవంలో చిన్నవాడినే కావచ్చు. కానీ పార్టీ నాకు ఒక అవకాశం ఇచ్చింది నాకు సహకరించాలని నా ఆలోచనలు వారికి చెప్పి అందరినీ ఒప్పించాను. అందరం సమిష్టిగా కృషి చేయడంతో పార్టీ ఓటింగ్ 2.5 శాతం నుంచి 40 శాతానికి చేరిందన్నారు. డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యేలుగా టికెట్లు ఇచ్చామని ఎమ్మెల్యే టికెట్లు పొందని వారికి ఎమ్మెల్సీగా ఇచ్చామన్నారు. పార్టీ కోసం కృషి చేసిన మరో 60 మందికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చామన్నారు.

# కేంద్రం వివక్షత విడనాడాలి



● భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ బీజేపీ పార్టీది కాదు.. ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమం
● భారత్ అంటే ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కరే కాదు ● ప్రతిపక్ష నాయకులను కూడా గౌరవించి ఆహ్వానించాలి
● రాహుల్ గాంధీ పదవుల కోసం, హోదా కోసం ప్రాకులాడే వ్యక్తి కాదు..దేశం కోసం ప్రాణాలను అర్పించిన కుటుంబం గాంధీలది
● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః ఢిల్లీలో జరిగిన భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ బీజేపీ పార్టీ ది కాదు భారత ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. భారత్ ఏఐ సమ్మిట్ అంతర్జాతీయ కార్యక్రమం. భారత్ అంటే ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కరే కాదు.. ప్రతిపక్ష నాయకులను కూడా గౌరవించి ఆహ్వానించాలి. తెలంగాణ లో విజన్ 2047 భారత్ సమ్మిట్ కార్యక్రమం చేపట్టినప్పుడు బీజేపీ నుండి కిషన్ రెడ్డి,,బండి సంజయ్ లను పిలిచాం.. ప్రతిపక్ష నాయకులు కేసీఆర్ ను కూడా పిలిచి గౌరవించాం . దేశ అభివృద్ధికి ఆయా రాష్ట్రాల ఐక్యత అవసరం..కేంద్ర ప్రభుత్వం వివక్ష పూరితంగా వ్యవహరించడం సరైంది కాదు. భారత్ ఏఐ సమ్మిట్ అడ్డుకోవాలనే ఆలోచన కాంగ్రెస్ కి లేదు.. నిన్న జరిగిన ఏఐ సమ్మిట్ లో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు వారి సంకుచిత బుద్ధికి నిదర్శనం. భారతదేశం ప్రపంచ దేశాల ముందు మేమంతా ఒకటే నాయకుల మధ్య ఐక్యత ఉంది అని చాటాల్సి ఉండే.. కానీ బీజేపీ ప్రభుత్వం ప్రతిసారీ ప్రతిపక్ష నాయకులను అవమాన పరుస్తోంది. జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజు రాహుల్ గాంధీ కి ఎక్కడో 3 వ లైన్ లో సీటు కేటాయించారు. గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు ప్రధాన మంత్రి తో సమానంగా ప్రతిపక్ష నాయకులను సైతం గౌరవించిన చరిత్ర మాది. ప్రతిపక్ష నాయకులను సైతం ముందు లైన్ లో కూర్చోబెట్టే వాళ్ళం. మీరు సంకుచితంగా వ్యవహరించడం సరికాదు. భారతదేశం అనేది విశాల దృక్పథంతో భిన్నత్వంలో ఏకత్వం గల దేశం మనకు మనం రాజకీయాలు ఉంటే పార్లమెంటు వేదికగాను ఎన్నికల లోను చూసుకోవాలి. ఇంత పెద్ద అంతర్జాతీయ సదస్సు జరుగుతున్నప్పుడు ప్రతిపక్ష నాయకుడిని కావాలని అవాయిడ్ చేయడం ఇదేమి రాజకీయ నీతి. భారత పురాణ గాదాల్లో విశాల దృక్పథం ఉంటుంది.. భారత ప్రభుత్వం విశాల దృక్పథాన్ని చాటుకోవాలి ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని అవమానించి మీరు ఏం సాధించాలి అనుకుంటున్నారు. సూర్యుడి మీద ఉమ్మేస్తే మీ మొఖం మీదనే పడుతుంది.. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకిరణాలను ఆపలేరు. రాహుల్ గాంధీని మీరు ఎంత అడ్డుకుంటే ఆయన వైభవం ఆయన కీర్తి అంత ఎత్తుకు ఎదుగుతుంది. రాహుల్ గాంధీ పదవుల కోసం, హోదా కోసం ప్రాకులాడే వ్యక్తి కాదు. దేశం కోసం ప్రాణాలను పెంచిన కుటుంబం గాంధీలది.. వారి నాన్న , నానమ్మ దేశం కోసం ప్రాణాలు అర్పించారు.ప్రపంచ దేశాల్లో గాంధీ కుటుంబం అంటే ఇండియాకి పర్యాయపదంగా ఉండేది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ విధానాలు మారి ప్రపంచ దేశాల ముందు భారత్ ఐక్యత ను చాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి

● వారిని వ్యవస్థలో భాగస్వాములను చేసి ప్రోత్సహిస్తున్నాం
● సీఎం రేవంత్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట : మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి అని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ డా.ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. శనివారం జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మహిళా సాధికారతలో తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతిని ఆవిష్కరించిన మంత్రి సీతక్క. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా స్థితిమంతులుగా చేయడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతంగా అమలుపరుస్తున్నాము. మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేసేందుకు ఎన్నో రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తున్నాం 46.68 లక్షల మహిళలు 4.37 లక్షల ఎస్‌హెచ్‌జి ల ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోంది. మహిళల ఆర్థిక ప్రగతి ద్వారానే సమాజం ఆర్థికంగా పురోగమిస్తుంది అన్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరిస్తున్నాం. ఈ రెండు ఏళ్లలో మహిళా సంఘాలకు రూ. 35,435 కోట్ల బ్యాంకింగ్ రుణాల మంజూరు చేశాము. ఇందిరా మహిళా శక్తితో 2.05 లక్షల సూక్ష్మ వ్యాపారాలను మహిళా సంఘాలు స్థాపించాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సంఘాలకూ రూ. 1,121 కోట్లు వడ్డీలను మాఫీ చేశాము. మహిళా స్వయం సహాయక సభ్యులకు లోన్ బీమా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తున్నాము ఆర్థిక వ్యాపారాల్లో మహిళా సంఘాలకు ప్రాధాన్యత నిస్తున్నాము. సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళా సంఘాలకు రూ. 3.5 కోట్లు లాభాలు వచ్చాయి. మహిళా స్వయం సహాయక బృందాలకు స్థిరమైన ఆదాయం కల్పించేందుకు ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంకులు సోలార్ ప్లాంట్లు మహిళా సంఘాల చే ఏర్పాటు చేయిస్తున్నాం. జిడిపిలో మన దేశ మహిళల భాగస్వామ్యం 18 శాతమే నమోదయింది. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళల భాగస్వామ్యం 40 శాతంగా ఉంది. మహిళల వృద్ధితోనే దేశ ఆర్థిక వేగం పుంజుకుంటుంది. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకర్లు కలిసికట్టుగా పనిచేయడం ద్వారా మహిళా సాధికారతను మరింత వేగవంతం చేయవచ్చు. మంత్రి సీతక్క ప్రసంగాన్ని ప్రశంసించిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. సీతక్క ప్రసంగంలో మహిళా సాధికారత ప్రతిధ్వనిస్తోంది అన్న పెమ్మసాని.

### లైట్ తీసుకో

# కవితపై బీఆర్ఎస్‌లో ఆసక్తికరమైన చర్చ



● మున్సిపల్ ఎన్నికల్లో కవిత ప్రభావంపై విశ్లేషణ ● భయపడాల్సిన అవసరం లేదని క్లారిటీ
● అక్కడక్కడా పార్టీని దెబ్బ తీస్తారని మొదట్లో ఆందోళన

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అనవసరంగా ఎక్కువ భయపడ్డాం.... చాలా ఊహించేసుకున్నాం.... అందుకే అవసరమైనదానికంటే ఒకింత ఎక్కువ జాగ్రత్తపడ్డాం. కానీ... అంత సీన్ లేదని తేలిపోయింది. లైట్ తీస్కో బాసూ.... డోంట్‌వర్రీ. ప్రస్తుతం బీఆర్ఎస్ సర్కిల్స్‌లో ఏ ఇద్దరు ముఖ్యులు కలిసినా ఇలాగే మాట్లాడుకుంటున్నారట. ఇంతకీ ఇన్నాళ్ళు ఏ విషయంలో భయపడ్డారు వాళ్ళంతా? ఇప్పుడా భయం ఎందుకు పోయింది? ఎవర్ని లైట్ తీసుకోవాలనుకుంటున్నారు? తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాజకీయంగా చాలా ప్రశ్నలకు సమాధానం చెప్పాయి. పార్టీ గుర్తుల మీద జరిగిన లోకల్ పోరులో ఎవరి బలమేంటో తేలిపోయింది. పైకి ఎవరెన్ని బింకాలు పలికినా....అంతర్గత విశ్లేషణల్లో మాత్రం వాస్తవాల గురించి మాట్లాడుకుంటూ జరిగిన లాభ నష్టాలు, ఇక మీదట తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అన్ని పార్టీల్లో మాట్లాడుకుంటున్నారట. ఈ క్రమంలోనే... బీఆర్ఎస్‌లో ఒక ఇంట్రస్టింగ్ డిస్కషన్ నడుస్తోందట. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వల్ల మనకు ఏదన్నా డ్యామేజ్ అయిందా? కారు గుర్తు మీద ఆమె ప్రభావం ఏమన్నా ఉందా అంటూ రకరకాల విశ్లేషణలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. వాటి సారాంశమే భయపడాల్సిన పని లేదన్న కన్‌క్లూజన్ అంటున్నాయి పార్టీ వర్గాలు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోటీ చేశారు కొందరు కవిత అనుచరులు. ఎక్కడా వాళ్ళ ప్రభావం తమ మీద లేదన్న నిర్ధారణకు వచ్చారట బీఆర్ఎస్ పెద్దలు. పార్టీ నుంచి బయటికి వెళ్ళిపోయాక కవిత మాట తీరు, ఆమె దూకుడు చూసి... ఈ ఎన్నికల్లో ఆమె ప్రభావం ఎంతోకొంత ఉంటుందని, అక్కడక్కడా గెలుపు అవకాశాలు దెబ్బతింటాయేమోనని భయపడ్డారట బీఆర్ఎస్ లీడర్స్. కవిత పార్టీ నుంచి సస్పెండ్ అయ్యాక పార్టీ గుర్తుతో జరిగిన మొదటి ఎన్నికలు కావడంతో... సహజంగానే కంగారు పడ్డామని, అంత అవసరం లేదని ఫలితాలే చెప్పాయని మాట్లాడుకుంటున్నారు గులాబీ లీడర్స్. ఆమెవల్ల ఎన్నికల్లో తమకు ఎలాంటి లాస్ లేదన్నది వాళ్ళ అభిప్రాయం. పదేళ్ళు అధికారంలో ఉండి ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చిన కారు పార్టీ... గత లోక్‌సభ ఎన్నికల్లో పూర్తిగా విఫలమైంది. రెండేళ్ళుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగానే విమర్శిస్తోంది. సహజమైన ప్రభుత్వ వ్యతిరేకత, విపక్షానికి ఉండే పొలిటికల్ అడ్వాంటేజ్ అన్నీ కలిసి ఇక నుంచి ఏ ఎన్నికలు జరిగినా తమకు మెరుగైన ఫలితాలు వస్తాయని అనుకుంటున్న టైంలో కవిత ఎపిసోడ్ పార్టీని డిఫెన్స్‌లో పడేసింది. పార్టీ అధ్యక్షుడి కుమార్తె, మొన్నటిదాకా కీలకంగా వ్యవహరించిన నాయకురాలు కావడం, బయటికి వెళ్ళాక ఆమె బీఆర్ఎస్ టార్గెట్‌గానే మాట్లాడ్డంవల్ల ఏం చేయాలో అర్ధంకాని డైలమాలో ఉండేవారట పార్టీ నేతలు. సొంత కుటుంబ సభ్యురాలు, గత ప్రభుత్వంలో అన్నిటినీ దగ్గరగా చూసిన వ్యక్తి చేసే ఆరోపణలు, విమర్శల్ని ప్రజలు నమ్మే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని కూడా ఒక దశలో ఆందోళన పడ్డారట గులాబీ పెద్దలు.ఇదే సమయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరిగినా అందులో కవిత ఎంటర్ అవకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

కానీ... మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం ఎఫెక్ట్ పడుతుందని భయపడ్డా... అలాంటిదేం లేదని ఫలితాలే చెప్పాయంటూ రిలాక్స్‌డ్‌గా ఉన్నారట గులాబీ ముఖ్యులు. కవిత వల్ల తమకు ఎక్కడా డ్యామేజ్ కాలేదన్న నిర్ణయానికి రావడంతో పాటు...ఆమె విషయంలో ఇప్పటివరకు తాము వ్యవహరించిన తీరు కరెక్ట్ అని కూడా భావిస్తున్నారట. ప్రభావం లేదని తేలిపోయింది కాబట్టి.... ఇక ఆమెను లైట్ తీసుకోవడమే బెటర్ అన్న చర్చలు జరుగుతున్నాయట పార్టీలో. బీఆర్ఎస్‌లో.... ముఖ్యంగా కేటీఆర్, హరీశ్‌రావుని అంతకు ముందు టార్గెట్ చేసిన కవిత... మెల్లిగా తండ్రి కేసీఆర్‌ని కూడా ఆ పరిధిలోకి తీసుకు వస్తున్న టైంలో... ఆమె పొలిటికల్ స్టామినా ఏంటో ఈ ఫలితాలు చెప్పేశాయని, ఇక మీదట ఎంత రెచ్చగొడుతూ మాట్లాడినా... మనం మాత్రం స్పందించవద్దని అధిష్టానం నుంచి పార్టీ నాయకులకు మౌఖిక ఆదేశాలు అందాయట.

ఈ ఇంటర్నల్ ఆదేశాల ప్రకారమే ఇక మీదట కిందిస్థాయి నేతలు కూడా నడుచుకునే అవకాశం ఉందని అంటున్నారు. అయితే... ఈ సమయమనాలు, లైట్ తీసుకోవడాలు ఎన్నాళ్ళు? ఒకవేళ కవిత డోస్ పెంచి, ఆమెవల్ల డ్యామేజ్ మొదలయ్యాక కూడా ఇలాగే ఉంటారా లేక పునస్సమీక్షించుకుంటారా అన్నది కూడా ముఖ్యమేనని అంటున్నారు రాజకీయ పరిశీలకులు

# కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో కుంభకోణం

● బంకర్ బెడ్ల కొనుగోలులో రు.160 కోట్లకు పైగా భారీ కుంభకోణం
● ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ విద్యాశాఖలో విద్యార్థినుల సంక్షేమం పేరుతో జరుగుతున్న అత్యంత దారుణమైన "బంకర్ బెడ్ టెండర్ కుంభకోణం" పై డాక్టర్ శ్రవణ్ దాసోజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు రూ.160 కోట్లకు పైగా ప్రజాధనాన్ని అధికారుల మరియు పాలకుల అపవిత్ర కలయికతో లూటీ చేస్తున్న తీరును ఆయన ఆధారాలతో సహా ఎండగట్టారు.కుంభకోణం వెనుక ఉన్న విస్తుపోయే అంశాలను డాక్టర్ శ్రవణ్ ఈ క్రింది విధంగా వివరించారు. ధరల భారీ పెంపు - 300% దోపిడీ: గతంలో స్థానిక పాత టెండర్ల ద్వారా అత్యంత నాణ్యమైన బంకర్ బెడ్లు రూ. 12,000 నుండి రూ. 15,000 లోపు సరఫరా అయ్యేవి. కానీ ప్రస్తుత టెండర్‌లో ఒక్కో బెడ్ ధరను అసాధారణంగా రూ. 35,830 గా నిర్ణయించారు. మార్కెట్ ధర కంటే ?100 కోట్లకు పైగా అదనంగా చెల్లిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.నాణ్యత తగ్గింపు - ధర పెంపు (వింత లాజిక్): గతంలో 95 కిలోల బరువైన స్టీల్ బెడ్లను వాడేవారు. ప్రస్తుత టెండర్‌లో బెడ్ బరువును 75 కిలోలకు (20 కిలోల తగ్గింపు) కుదించారు. ముడిసరుకు తగ్గినప్పుడు ధర తగ్గాలి, కానీ ఇక్కడ ధర రూ. 20,000 పెరగడం వెనుక ఉన్న అవినీతి నెట్‌వర్క్ ఏమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.స్థానిక పరిశ్రమలను దెబ్బతీసే "టెండర్ ట్రాప్ తెలంగాణలోని స్థానిక ఎమ్మెస్ ఎం ఈ లను ఈ టెండర్ ప్రక్రియ నుండి తప్పించడానికి టర్నోవర్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా పెంచారు. ట్రూఫ్లో లేదా మాఫత్ లాల్ వంటి బడా సంస్థలకు మేలు చేసేలా టెండర్ నిబంధనలను రూపొందించడం వెనుక విద్యాశాఖ ఉన్నతాధికారుల మరియు సీఎం ఓ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. ఆర్టీఐ నిబంధనల ఉల్లంఘన: ఈ టెండర్‌కు సంబంధించిన "నోట్ ఫైల్స్" "టెండర్ ఎవాల్యుయేషన్ రిపోర్ట్స్" సమాచార హక్కు చట్టం కింద అడిగినా అధికారులు సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్నారు.

పారదర్శకతకు పాతర వేస్తూ సమాచారాన్ని దాచడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని డాక్టర్ శ్రవణ్ దాసోజు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం (జియో) వాటా 60% ఉన్నందున, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ దోపిడీపై జోక్యం చేసుకోవాలన్నారు. ప్రజల చెమట, రక్తం కష్టమైన పన్ను డబ్బును ఇలా అప్పనంగా దోచిపెడుతుంటే చూస్తూ ఊరుకోబోమని, బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెట్టేవరకు పోరాడుతామని డాక్టర్ శ్రవణ్ దాసోజు హెచ్చరించారు.

### శాంతి యుత నిరసనపై

# పోలీసులు లాఠీ ఛార్జ్ చేస్తారా

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బాన్స్వాడలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన మా బిజెపి కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసిన ఘటనను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. శాంతియుత నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు. అలాంటి హక్కును యాదృచ్ఛిక అరెస్టుల ద్వారా అణచివేయడం అత్యంత విచారకరం అన్నారు. ఒక రిలయన్స్ మార్ట్ దుకాణంలో దేవి దుర్గమ్మకు సంబంధించిన భక్తిగీతం ప్లే చేయడంపై అక్కడ పనిచేస్తున్న ఒక ఇతర మతానికి(ముస్లిం)ఉద్యోగి అభ్యంతరం వ్యక్తం చేయడంతో ప్రారంభమైన ఈ సంఘటన తరువాత, హిందువులపై ముస్లిం సమూహం రాళ్లు రువ్వినట్లు వచ్చిన నివేదికలు మాకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటన స్థానిక ప్రజల్లో భయాందోళనలు సృష్టించిందన్నారు. సమాజంలో సామరస్య వాతావరణం, పరస్పర గౌరవం అత్యంత ముఖ్యమైనవి అని బీజేపీ నమ్ముతుంది. ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం సమర్థనీయం కాదన్నారు. అదే సమయంలో, అన్ని వర్గాల పౌరులకు రక్షణ కల్పిస్తూ, ఎలాంటి పక్షపాతం లేకుండా హిందూ వర్గాల పై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరి కాదన్నారు. శాంతియుతంగా తమ ఆందోళనను వ్యక్తం చేసిన బీజేపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని పోలీసులు వ్యవహరించడం తగదు అని అన్నారు. హింసకు, అల్లర్లకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడంపైనే దృష్టి పెట్టాలి. ఎంపికచేసి హిందూ సమాజ వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇతర వర్గాలను వదిలి పెట్టే చర్యలు, ముస్లిం వర్గాలపై సానుకూలత ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీసి ప్రజాస్వామ్య విలువలను బలహీనపరుస్తాయన్నారు. మా కార్యకర్తలను వెంటనే విడుదల చేసి, న్యాయంగా, పారదర్శకంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేశారు.

# ఎన్నికల కమిషనర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగేలా చూడండని వినతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ను కలిశారు. ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని ఎన్నికల కమిషనర్‌ను బీఆర్ఎస్ నేతలు కేపీ వివేకానంద, శంభీపూర్ రాజు, దాసోజు శ్రవణ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి కోరారు. ఇదిలా ఉంటే.. క్యాతనపల్లిలో బీఆర్ఎస్, సీపీఐ కూటమి అభ్యర్థులు 14 మందితో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, సీపీఐ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతా రామయ్య మున్సిపల్ కార్యాలయానికి బయలుదేరగా, మార్గమధ్యంలో పోలీసులు వీరిని అడ్డుకున్నారు. అభ్యర్థుల వెంట బాల్క సుమన్‌ను పంపించేందుకు నిరాకరించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో కోరం లేక ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి సతీష్ ప్రకటించారు. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి కనిపించకుండా పోవడం, బీఆర్ఎస్ నేతలు తనను తీసుకువెళ్లారని ఆయన చెప్పడంతో చైర్మన్ ఎన్నికను రెండు రోజుల క్రితం వాయిదా వేయగా.. తాజాగా కోర్టు ఆదేశాలతో గ్రీన్‌సిగ్నల్ వచ్చింది.

# చేనేత దుస్తులను ప్రతి ఒక్కరు ధరించి ప్రోత్సహించాలి

ఎవ్వాహ్ - వీవర్స్ హబ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తూ మంత్రి తుమ్మల వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : చేనేత దుస్తులను ప్రతి ఒక్కరు ధరించాలని, చేనేత కారులను మరింత ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. సోషలైట్ అలేఖ్య రెడ్డి ఆధ్వర్యంలో నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో గల ఫైర్ వాటర్ నియో కిచెన్ బాంకెట్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎవ్వాహ్ - వీవర్స్ హబ్ ఎగ్జిబిషన్ ను శనివారం నాడు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ చేనేత అమ్మ చల్లని ఒడివంటిదని అభివర్ణించారు. భారతీయ భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్ర ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. నేత కార్మికులను ప్రోత్సహించడం తో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యం అని తెలిపారు. మొదటి సారిగా నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన ప్రతి నెలలో ఒక సారి ఉంటుందన్నారు. చేనేత వృత్తిలో డిజైన్ వృత్తి లో పనిచేస్తున్న వారిని ప్రోత్సహిస్తామన్నారు. చేనేత కార్మికుల విభాగంలో అత్యంత నైపుణ్యం కలిగి ఉన్న వారు చాలా మంది ఉన్నారన్నారు. నిర్వహకులు అలేఖ్య రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ వరకు కొనసాగుతున్నలి ప్రదర్శన లో సాంప్రదాయ వస్త్రాలు, చేతితో తయారు చేసిన ప్రత్యేక వస్త్రోత్పుల కలెక్షన్ వేదికగా బనారసి, కంజీవరం, గద్వాల్, పోచంపల్లి, మంగళగిరి వంటి విభిన్న వెయ్యి రకాలకు పైగా హ్యాండ్ లూమ్ చీరలు ప్రదర్శిస్తున్నారని వివరించారు.

# సంస్థల నియామకాలలో రిజర్వేషన్ల ఉల్లంఘన

● సుదీర్ఘంగా చర్చించిన బీసీ కమిషన్ ● మార్చి 4వ వారంలో విచారణ నిర్వహించాలని కమిషన్ నిర్ణయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం శనివారం నాడు ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో చైర్మన్ జి. నిరంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి మరియు కమిషన్ మెంబర్ సెక్రెటరీ శ్రీమతి బాల మాయ దేవి, ఐ.ఏ.ఎస్., పాల్గొన్నారు. ఈ సమావేశంలో అధికారులు డిప్యూటి డైరెక్టర్ యు. శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కె. మనోహర్ రావు, సెక్షన్ ఆఫీసర్ జి. సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశంలో కమిషన్ వివిధ అంశాలపై చర్చించింది. ముఖ్యంగా, రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్ మరియు ఎస్‌పీడీసీఎల్ సంస్థల నియామకాలలో రిజర్వేషన్ల ఉల్లంఘన జరుగుతుందని తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం కమిషన్ ద ష్టికి తీసుకువచ్చిన అంశంపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. ఇందులో భాగంగా మార్చి 4వ వారంలో విద్యుత్ సంస్థల కార్యాలయాలను సందర్శించి ఈ విషయంపై విచారణ నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. మరోవైపు రాష్ట్రంలోని విద్యార్థుల వివరాల సేకరణ వేగవంతం చేయాలని కమిషన్ అధికారులకు సూచించింది.




## మంచి చేసే వారికి భగవంతుని ఆశీర్వాదాలు ఉంటాయి

### రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మంచి చేసే వారికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉంటాయని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శనివారం భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం లోని కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సభాపతి మాట్లాడుతూ.. దేవాలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 12.15 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా అదనపు నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సభాపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఆలయ పునః ప్రతిష్ఠకు సంబంధించిన సంప్రోక్షణ కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు.

దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలేకాక సామాజిక ఐక్యతకు ప్రతీక : ఎమ్మెల్యే గండ్ర పునః ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య యాగశాల కార్యక్రమాలు, కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహించబడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలేకాక సామాజిక ఐక్యతకు ప్రతీకలని తెలిపారు. కొడవటంచలోని ఈ చారిత్రక దేవాలయం పునఃప్రతిష్ఠ జరగడం శుభసూచకమని పేర్కొన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాలయ చైర్మన్ సంపత్ రావు, ఈఓ మహేష్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు నియంతృత్వం కొనసాగుతోంది

- ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అరెస్టు అప్రజాస్వామికం
- బీజేపీ ఎమ్మెల్యే అరెస్ట్ వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉంది
- ఈటల రాజేందర్‌ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు
- ఏసీపీతో సహ పెద్దయెత్తున ఈటల నివాసానికి చేరుకున్న పోలీసులు
- అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి నివాసం పై కాంగ్రెస్ శ్రేణులు దాడికి యత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి తో ఫోన్ లో మాట్లాడి పరామర్శించిన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. ఒక ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసి కాంగ్రెస్ పార్టీ గుండాయిజం చేస్తుందన్నారు. ఎమ్మెల్యేకే రక్షణ లేకపోతే ఇక సామాన్య ప్రజలకు ఏం రక్షణ కల్పిస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులను ప్రజలు సహించరు. హింసను క్షమించరు. కామారెడ్డి నియోజకవర్గంలో బీజేపీ బలపడడం జీర్ణించుకోలేకే ఇలాంటి దాడులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకుల రాజకీయ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఈ విధమైన దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గం అని అన్నారు. దీనికి పూర్తి భాధ్యత సీఎం రేవంత్ రెడ్డి వహించాలన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి ఇంటిమీద దాడి నేపథ్యంలో ఆయన్ను పరామర్శించేందుకు కామారెడ్డి బయలుదేరిన ఈటల రాజేందర్ ను అడ్డుకున్న పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును తీవ్రంగా ఖండించిన ఈటల రాజేందర్, గుండాయిజం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## ఛలో సెక్రటేరియట్‌కు ఆర్‌టీసీ జేఏసీ పిలుపు

- ఆర్‌టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి
- టీజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : టీజీఎస్ ఆర్‌టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని టీజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, ముఖ్యంగా రాష్ట్ర ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేస్తున్నటికీ ఆర్టీసీ ఉద్యోగుల విషయంలోనే మీన మేషాలు లెక్కించడం సరికాదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని మర్చిపోవడం చాలా విచారకరమని అందువలన ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. అలాగే ఆర్‌టీసీ ఉద్యోగులకు వేతన సవరణను వెంటనే అమలు చేయాలని, రావాల్సిన బకాయిలను చెల్లించాలని, డ్యూటీ పరంగా డబుల్ డ్యూటీలకు రెట్టింపు వేతనం చెల్లించాలని, పెంచిన పని భారాన్ని తగ్గించాలని, కాంట్రాక్టు విధానం రద్దుచేసి రెగ్యులర్ ప్రాతిపదికన ఉద్యోగాలు చేపట్టాలని, వెల్ఫేర్ బోర్డులను రద్దు చేసి యూనియన్లను వెంటనే అనుమతించాలని హనుమంతు ముదిరాజ్ కోరారు. ఈ సమస్యల పైన జేఏసీ 24వ తేదీ రోజు చలో సెక్రటేరియట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నందున తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో సంపూర్ణంగా పాల్గొంటుందని తెలిపారు. అందువలన రాష్ట్రంలోని అన్ని డిపోలలో ఉన్న తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ కార్మికులు అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వాములయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోలి రవీందర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పీకే మూర్తి, రాష్ట్ర కార్యదర్శులు అతిక్ ,చంద్రశేఖర్, నరేందర్, సిటీ రీజినల్ నాయకులు రాజయ్య.రాజ్య లక్ష్మి,విజయ లక్ష్మి,జోనల్ ,రీజినల్ ,డిపో అధ్యక్ష కార్యదర్శులు కార్మికుల పాల్గొన్నారు.

# జీఎస్‌టీ అప్పీల్స్ పరిష్కారానికి కృషి

- వ్యాజ్యాలపై హైకోర్టును ఆశ్రయిస్తే అప్పీళ్లకు మరింత ఆలస్యం కావచ్చు
- అందుకే పన్ను చెల్లింపుదారులు చివరి వరకు వేచి ఉండవద్దు
- జీఎస్‌టి ఏటీ ఛైర్మన్ జస్టిస్ డా. సంజయ్ కుమార్ మిశ్రా పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పన్ను చెల్లింపుదారులు మరియు నిపుణులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే అప్పీలు దాఖలు చేయాలని జీఎస్‌టి ఏటీ ఛైర్మన్ డా. జస్టిస్ సంజయ్ కుమార్ మిశ్రా విజ్ఞప్తి చేశారు. జీఎస్‌టీ చట్టం ప్రకారం జీఎస్‌టీ అధికారి ఇచ్చిన ఉత్తర్వుపై అసంతృప్తి ఉంటే మొదట ఫస్ట్ అప్పీలేట్ అథారిటీ ముందు అప్పీల్ దాఖలు చేయవచ్చని, అక్కడ కూడా అసంతృప్తి ఉంటే జీఎస్‌టిఏటీని ఆశ్రయించవచ్చని తెలిపారు. గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ (జీఎస్‌టిఏటీ) ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని హోటల్ హయత్ లో నిర్వహించిన జీఎస్‌టిఏటీ సమ్మిట్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 జూన్ 30 చివరి తేదీగా నోటిఫై చేయబడిన గడువుకల్లా లక్షల సంఖ్యలో జీఎస్‌టిఏటీ ముందు అప్పిల్స్ దాఖలు కావచ్చని అంచనా వేస్తున్నామన్నారు. వాణిజ్య పరంగా జీఎస్‌టీకి సంబంధించిన వివాదాలను విచారించే ప్రత్యేక అప్పీలేట్ పనిచేస్తుందని తెలిపారు. జీఎస్‌టిఏటీ కార్యాచరణ ప్రారంభం భారతదేశపు పరోక్ష పన్నుల వివాద పరిష్కార వ్యవస్థలో కీలక అడుగుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. జీఎస్‌టీ సంబంధిత అప్పిల్స్ పరిష్కారానికి ఇది పారదర్శక, సమర్థవంతమైన మరియు పూర్తిగా డిజిటల్ వేదికగా ఉంటుందని తెలిపారు."2026 జూన్ 30 గడువుకల్లా గణనీయమైన సంఖ్యలో అప్పీలు దాఖలు కావచ్చు. అందువల్ల పన్ను చెల్లింపుదారులు మరియు నిపుణులు ముందుగానే అప్పీలు దాఖలు చేస్తే సాఫీగా ప్రక్రియ పూర్తవడమే కాకుండా అనవసర ఇబ్బందులు తప్పించుకోవచ్చు" అని అన్నారు.జీఎస్‌టిఏటీ కార్యాచరణ ప్రారంభానికి ముందు, మొదటి అప్పీల్ తర్వాత నేరుగా హైకోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, దీని వలన ఆలస్యాలు మరియు వ్యాజ్య వ్యయాలు పెరుగుతాయని అన్నారు. పన్ను డిమాండ్ వివాదాలు, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) సమస్యలు, రీఫండ్ క్లెయిమ్స్, పెనాల్టీలు, వర్గీకరణ వివాదాలు మరియు జీఎస్‌టీ నిబంధనల వివరణ వంటి అంశాలను జీఎస్‌టిఏటీ పరిష్కరిస్తుందని జస్టిస్ మిశ్రా గారు తెలిపారు. ఈ ట్రిబ్యునల్ సాంకేతిక మరియు న్యాయ నిపుణుల సమన్వయంతో కూడిన వేదికగా ఉండి, వివాద పరిష్కారాన్ని వేగవంతం చేయడంతో పాటు హైకోర్టులపై భారం తగ్గిస్తుందని అన్నారు. అప్పీలు నిర్ణీత జీఎస్‌టీ పోర్టల్ ద్వారా ఎలక్ట్రానిక్ విధానంలో దాఖలు చేయాలని, మొత్తం వ్యవస్థ పారదర్శకంగా, పేపర్‌లెస్‌గా, పూర్తిగా ఆన్‌లైన్‌లో పనిచేస్తుందని ఆయన వివరించారు. జీఎస్‌టీ 2.0 కింద ప్రతిపాదిత సరళీకరణ చర్యలు దీర్ఘకాలంలో వ్యాజ్యాలను తగ్గించే అవకాశముందని తెలిపారు.ఈ సమ్మిట్‌ను తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడు ఆర్. రవి కుమార్ స్వాగత ప్రసంగంలో మాట్లాడుతూ, జీఎస్‌టిఏటీ కార్యాచరణ ప్రారంభం వ్యాపార మరియు నిపుణుల వర్గాలకు కీలక మలుపుగా నిలుస్తుందని అన్నారు. "జీఎస్‌టిఏటీ వంటి నిర్మిత మరియు ప్రత్యేక అప్పీలేట్ వేదిక జీఎస్‌టీ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచుతుంది. వివాదాలకు సమయానుకూలంగా, నిపుణుల ఆధ్వర్యంలో పరిష్కారం లభిస్తుంది. వ్యాపార సంస్థలు మరియు పన్ను నిపుణులు ఈ వ్యవస్థను సమగ్రంగా అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టీసీసీఐ జీఎస్‌టీ & కస్టమ్స్ కమిటీ ఛైర్ మహ్మద్ ఇర్షాద్ అహ్మద్ , అలాగే రాష్ట్ర జీఎస్‌టీ శాఖకు చెందిన సీనియర్ అధికారులు మరియు నిపుణులు అలాగే తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జీఎస్‌టిఏటీ సభ్యులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, కంపెనీ సెక్రటరీలు, కాస్ట్ అకౌంటెంట్లు, న్యాయవాదులు, పన్ను నిపుణులు, జీఎస్‌టీ వ్యవహారాలు చూసే వ్యాపార ప్రతినిధులు , ఆర్థిక నిపుణులు సహా 250 మందికి పైగా ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు.



# పోలీసులతో కలిసి పనిచేసే అవకాశం!

- విద్యార్థుల కోసం అద్భుతమైన అవకాశాన్ని ప్రకటించిన హైదరాబాద్ సిటీ పోలీసులు
- యువత కోసం సరికొత్త ఇంటర్న్‌షిప్, వాలంటీర్ ప్రోగ్రామ్‌లు ప్రారంభం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ నగర పోలీసులు సరికొత్త నిర్ణయంతో ముందుకొచ్చారు. విద్యావంతులైన యువతలోని సృజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాన్ని పోలీసింగ్‌లో భాగస్వామ్యం చేసేందుకు 'ఇంటర్న్‌షిప్', 'ప్రొఫెషనల్ వాలంటీర్' ప్రోగ్రామ్‌లను ప్రారంభించారు. దీని ద్వారా అటు విద్యార్థులకు ప్రభుత్వ పరిపాలనపై అవగాహన, ఇటు పోలీస్ శాఖకు నూతన దృక్పథం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

**ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ వివరాలు.. :** ఈ ప్రోగ్రామ్ ముఖ్యంగా డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థుల కోసం ఉద్దేశించబడింది. 25 ఏళ్ల లోపు వయస్సు ఉండి, ప్రస్తుతం డిగ్రీ లేదా పీజీ చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన వారికి డేటా అనాలసిస్, రీసెర్చ్ ప్రాజెక్టులు, ఆధునిక పోలీసింగ్ పద్ధతులకు సంబంధించిన పనులను కేటాయిస్తారు. ప్రోగ్రాంను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు హైదరాబాద్ సిటీ పోలీస్ నుంచి అధికారిక సర్టిఫికెట్ అందజేస్తారు. ఈ ప్రక్రియ అంతా పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో ఎస్ఎమ్ఐటీ సెల్ ద్వారా జరుగుతుంది.

**ప్రొఫెషనల్ వాలంటీర్ ప్రోగ్రామ్.. :** కేవలం విద్యార్థులే కాకుండా, వివిధ రంగాల్లో నైపుణ్యం ఉన్న నిపుణులు కూడా 'వాలంటీర్'గా చేరి తమ సేవలను అందించవచ్చు. సాంకేతిక లేదా ప్రక్రియ ఆధారిత పనుల్లో వీరు పోలీసులకు సహకరించవచ్చు. ఈ అంశంపై నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. 'విద్యార్థులు పోలీసు అధికారులతో కలిసి పనిచేస్తూ, విభాగపు పనితీరులో సరికొత్త ఆలోచనలను జోడించడానికి ఇదొక చక్కని వేదిక. ఈ కార్యక్రమం ద్వారా అటు విద్యార్థులకు విలువైన అనుభవం, ఇటు పోలీస్ శాఖకు యువత నుంచి నూతన దృక్పథం లభిస్తాయి' అని తెలిపారు.

**దరఖాస్తు చేసుకోవడం ఎలా? :** ఆసక్తి కలిగిన విద్యార్థులు, నిపుణులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. హైదరాబాద్ పోలీస్ అధికారిక వెబ్‌సైట్ www.hyderabadpolice.gov.in సందర్శించండి. అందులో ఉన్న నిర్దేశిత లింక్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్‌ను నింపండి. అర్హత ప్రమాణాలు మరియు మార్గదర్శకాలను పూర్తిగా చదివి దరఖాస్తును సమర్పించండి.

ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులు నేర పరిశోధన, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, సోషల్ మీడియా పోలీసింగ్ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవచ్చని హైదరాబాద్ సిటీ పోలీస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.

# పాఠశాలలకు సొంత భవనాలేవీ ?

- రేవంత్ రెడ్డి ఇంకెప్పుడు స్పందిస్తారు?
- సిద్దిపేట జిల్లా లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సొంత భవనం ఏదీ?
- అద్దె బకాయిలు చెల్లించలేదని తరగతి గదులకు తాళం వేస్తున్నారు
- మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సొంత భవనం లేకపోవడంతో.. అద్దె బకాయిలు చెల్లించలేదని తాజాగా భవన యజమాని తరగతి గదులకు తాళం వేశారు. పాఠశాల గేట్లు సైతం మూసివేశారు. దీంతో చిన్నారులు పుస్తక సంచులతో రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. తాజాగా ఈ ఘటనపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కీలక ట్వీట్ పెట్టారు.

**రేవంత్ రెడ్డి ఇంకెప్పుడు స్పందిస్తారు?**

'సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం జబ్బాపూర్‌లో ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌కు యజమాని తాళం వేశాడు. తరగతి గదిలో పుస్తకాలు పట్టుకుని కూర్చోవాల్సిన పసిపిల్లలు.. ఈరోజు రోడ్డు మీద కూర్చుని 'వియ్ వాంట్ జస్టిస్' అని నినదిస్తుంటే ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు. విద్యాశాఖ నిర్వహణ మరెవ్వరి వల్ల కాదని, అందుకే తన వద్దే పెట్టుకున్నానని పదే పదే చెప్పే రేవంత్ రెడ్డి ఈ సంఘటనను చూసి సిగ్గుపడాలి. వరుసగా విద్యాశాఖకు సంబంధించి జరగకూడని ఘోరాలు జరుగుతున్నా ప్రేక్షక పాత్ర వహిస్తున్న రేవంత్ రెడ్డి ఇంకెప్పుడు స్పందిస్తారు? ఈ శాఖను నిర్వహించడం చేతకాకపోతే.. తప్పుకుని వేరే వారికి బాధ్యతలు అప్పగించాలి.

**పిల్లలకు భోజనం పెట్టేందుకు చేతులు రావడం లేదా?**

సుమారు రూ.100 కోట్లతో వీఐపీ గెస్ట్ హౌస్ పేరిట ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, రూ. 4.5 కోట్లతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి మూడో క్యాంప్ కార్యాలయం కట్టడానికి నిధులుంటాయి కానీ.. బడి పిల్లలు చదువుకునే పాఠశాలకు అద్దె కట్టడానికి మాత్రం డబ్బులు లేవా?. రూ.5000 కోట్లతో మూసీలో 'గాంధీ సరోవర్' కడతామంటూ గొప్పలు చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి.. బడి అద్దె కట్టేందుకు, నాణ్యమైన భోజనం పెట్టేందుకు చేతులు రావడం లేదా?. వేల కోట్లు ఖర్చు చేసి పెట్టే విగ్రహాలకు సామాన్య ప్రజల ఇండ్లు కూలగొట్టి నిరాశ్రయులను చేయడం.. బడికి అద్దె కట్టక విద్యార్థులను రోడ్డున పడేయడం.. ఈ విధ్వంసక పాలన మీకే చెల్లుతుంది రేవంత్ రెడ్డి' అని హరీష్ రావు ట్వీట్‌లో పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా క్యాంపస్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్

### వాటిని బలోపేతం చేయడానికే వీ హబ్ తోడ్పాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామికవేత్తల కోసం స్థాపించబడిన భారతదేశపు తొలి రాష్ట్ర నోడల్ సంస్థ వీ హబ్ తన ప్రాధాన్య విద్యార్థి పారిశ్రామిక కార్యక్రమమైన 'క్యాంపస్‌ప్రెన్యూర్' ను గ్రాస్‌రూట్ యూత్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ (జీవైఐపీ ) కింద అధికారికంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం యువ ఆవిష్కర్తలకు 12 వారాలపాటు ఆలోచన దశ నుండి ప్రోటోటైప్ దశ వరకు నిర్మితమైన ప్రయాణాన్ని అందిస్తుంది. తెలంగాణ అభివృద్ధికి యువతే శక్తి అనే దృష్టితో రూపొందించిన (జీవైఐపీ ) తెలంగాణలోని టైర్ 2- టైర్ - 3 నగరాల్లో ఆవిష్కరణ మరియు పారిశ్రామిక వాతావరణాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా కలిగి ఉంది.వీ హబ్ సీఈఓ సీతా పల్లాచొల్ల మాట్లాడుతూ "క్యాంపస్‌ప్రెన్యూర్ యువతులను కేవలం ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తమను తాము చూడగలిగేలా ప్రేరేపిస్తుంది. ముఖ్యంగా టియర్--2, టియర్--3 ప్రాంతాల్లో సరైన నైపుణ్యాలు, మార్గదర్శకత్వం, ఎకోసిస్టమ్ మద్దతు అందించడం ద్వారా వారు ఆత్మవిశ్వాసంతో తమ ఆలోచనలను రూపుదిద్దుకుని ఆర్థిక స్వావలంబన మరియు నాయకత్వ దిశగా అడుగులు వేయగలుగుతారు" అని పేర్కొన్నారు.కాగా, విద్యార్థులకు నిర్మిత మార్గదర్శకత్వం, పరిశ్రమ పరిచయం, సంస్థాగత మద్దతు అందించడం ద్వారా ఈ కార్యక్రమం వ్యవస్థీకృతంగా వారిని ప్రోత్సహిస్తుంది.


'క్యాంపస్‌ప్రెన్యూర్' విద్యార్థుల ఆవిష్కరణాత్మక ఆలోచనలను స్థిరమైన మరియు ధృవీకరించబడిన వ్యాపార నమూనాలుగా మార్చేందుకు రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం. ఈ కార్యక్రమానికి 112 ఆలోచనలు నమోదు కాగా, అందులో 143 మంది విద్యార్థి పారిశ్రామికవేత్తలతో కూడిన 57 ప్రతిభావంతమైన జట్లు మొదటి బ్యాచ్ (కోహార్ట్--1) కోసం ఎంపికయ్యాయి. ఈ కోహార్ట్‌లో తెలంగాణలోని 9 జిల్లాల 26 కళాశాలల విద్యార్థులు పాల్గొంటున్నారు. అదనంగా పుణె మరియు నవి ముంబై నుంచి కూడా పాల్గొనడం ద్వారా అంతర్‌ప్రాంతీయ సహకారం బలపడుతోంది. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, డీన్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అలాగే వీ హబ్ సీఈఓ సీతా పల్లాచొల్ల, డైరెక్టర్ సోషల్ ఇంపాక్ట్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ జాహిద్ అఖ్తర్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ హెడ్ ఆఫ్ మీడియా అండ్ కమ్యూనికేషన్ ఉహా ఎస్ మరియు ఎస్ఐబీ బృందం హాజరయ్యారు.అలాగే తెలంగాణలోని ప్రముఖ విద్యాసంస్థల విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రిన్స్టన్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్, సిఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజ్, వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, బివిఆర్ఐటీ, జీఎన్ఐటీఎస్, లయోలా అకాడమీ, ఆర్జీయూకేటీ బాసర, గీతం యూనివర్సిటీ (హైదరాబాద్) వంటి సంస్థలతో పాటు తెలంగాణ వెలుపల న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పుణె), డివై పాటిల్ యూనివర్సిటీ వంటి సంస్థల విద్యార్థులు కూడా పాల్గొంటున్నారు. ఇది కార్యక్రమం రాష్ట్ర సరిహద్దులను దాటి విస్తరిస్తున్నదనడానికి నిదర్శనం.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ మీడియా అకాడమి కట్టుబడి ఉందని చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారంనాడు తెలంగాణ మీడియా అకాడమిలోని కాన్ఫరెన్సు హాలులో 2వ పాలకమండలి సమావేశం చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోని 8 జిల్లాలకు చెందిన జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలు, వివిధ అంశాలపై 7 వర్క్ షాప్ లు, 12 మంది సీనియర్ జర్నలిస్టులు చేసిన సేవలను రాబోయే తరాలకు తెలియపర్చాలనే ఉద్దేశ్యంతో వారి జీవితాలపై మోనోగ్రాఫ్స్ (చిరు పుస్తకాలు) ముద్రించినట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా విడతల వారీగా 120 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, 5 సంవత్సరాల కాల పరిమితితో నెలకు 3 వేల రూపాయల పెన్షన్ సదుపాయం కల్పించినట్లు ఆయన వివరించారు. అదే విధంగా అనారోగ్యం, ప్రమాదాలకు గురైన 19 మంది జర్నలిస్టులకు ఆర్థిక సహాయం చేశామన్నారు. అకాడమి భవన నిర్వహణలో భాగంగా 250 మంది సీటింగ్ కెపాసిటీ గల ఆడిటోరియం అద్దెకు ఇవ్వడానికి సమావేశంలో చర్చించగా కమిటీ సభ్యులు తమ ఆమోదం తెలుపడం పట్ల కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు మీడియా అకాడమి భవన నిర్వహణలో భాగంగా ఆడిటోరియం అద్దెకు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేస్తునే ఈ విధానం పూర్తిగా ఆన్ లైన్ విధానం ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా మీడియా అకాడమి వెబ్ సైట్లో ఆయా తేదీలు, సమయ పాలనని పొందుపర్చాలని సూచించారు. అప్పుడే పూర్తి పారదర్శకత చేకూరుతుందని వారు వెల్లడించారు. అందుకోసం ప్రభుత్వ ఆధీనంలోని రవీంద్రభారతి, జె.ఎన్.టి.యూ., సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయాకు సంబంధించిన విధి, విధానాలను అధ్యయనం చేసి అద్దెకు సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని మీడియా అకాడమి కార్యదర్శికి సూచించారు.

ఈ పాలక మండలి సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ శ్రీమతి సి.హెచ్. ప్రియాంక, ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ ఇంచార్జి హెడ్ డా. సునిల్ కుమార్ పోతన, దూరదర్శన్ కేంద్ర ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి ఎ. చాందిని, ఆల్ ఇండియా రేడియే ప్రోగ్రామ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. రమేష్ సుంకసారి, స్పెషల్ గెస్ట్ వీర నారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ బి.వి. కృష్ణాజీరావు, తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ భాషా దినోత్సవం

### నలుగురు భాషా ప్రొఫెసర్లకు అవార్డులు ప్రధానం



హైదరాబాద్ : ప్రపంచంలో ఎన్నో భాషలు ఉన్న అందులో మాతృభాష గొప్పదని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ.బాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఇందిర ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ భాష దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. హిందీ భాషలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ గచ్చిబౌలి తెలుగు భాషాధిపతి ప్రొ.పిల్లలమర్రి రాములు, హిందీలో ఓయూ నుండి ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.చంద్ర ముఖర్జీ, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీలో ఆంగ్లం భాషలో డీన్ స్కూల్ ఆఫ్ ఇంగ్లీష్ లిటిరరీ స్టడీస్ ప్రొ.సోంబ సాల్వి, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఉర్దూ విభాగం అధిపతి హెచ్‌ఓడి ప్రొ.ముసరత్ జహాన్ లకు లాంగ్వేజ్ ప్రొఫిసియన్సీ ఎక్సలెన్స్ అవార్డు-2026ను ప్రొ.బాలకృష్ణారెడ్డి ప్రధానం చేశారు. ప్రముఖ పర్యావరణ వేత్త విద్యావేత్త లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ఓయూ అడ్మిషన్స్ జాయిన్ డైరెక్టర్ ప్రొ.మహమ్మద్ అక్తర్ అలీ, ఓయూ రిసెర్చ్ స్కాలర్ డాక్టర్ రవితేజ చౌహన్, అయోధ్య రాములు, డా.అమతుల్ వాహెబ్, డా.ఆసియా జబీన్, సంస్థ కో-ఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య పాల్గొని ప్రసంగించారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

డివిజన్ - 30, GHMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.72/E.E.30/GHMC/2025-26, తేది: 20-02-2026

పని పేరు: డివిజన్ 30, KZ, GHMC క్రింద వివిధ ఇంజనీరింగ్ పనులు విల్ పనులు. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 20.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది తేది మరియు సమయం :** 21-02-2026 ఉ॥ 11.00 గం॥లకు మరియు **బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం:** 24-02-2026 ఉ॥ 11.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-30, GHMC, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కిగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. మిగిలిన వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్‌నందు చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్- 30, GHMC

DIPR.RO.No.15807-PP/CL/Advt/1/2025-26 , Dt: 21-02-2026

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## కోర్టు తీర్పును తుంగలో తొక్కిన తుగ్లక్!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విదేశీ దిగుమతులపై విధించిన భారీ సుంకాలను అమెరికా సుప్రీంకోర్టు తాజాగా కొట్టివేస్తూ ఒక సంచలన తీర్పును వెలువరించింది, ఫిబ్రవరి 20, 2026న వెలువడిన ఈ తీర్పు ప్రకారం 1977 నాటి అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టాన్ని ఉపయోగించి సుంకాలను విధించే అధికారం అధ్యక్షుడికి లేదని కోర్టు స్పష్టం చేసింది, పన్నులు లేదా సుంకాలు విధించే అధికారం రాజ్యాంగబద్ధంగా కేవలం పార్లమెంటుకు మాత్రమే ఉంటుందని, అధ్యక్షుడు తన పరిధిని మించి వ్యవహరించారని ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్ నేతృత్వంలోని ధర్మాసనం 6-3 మెజారిటీతో తేల్చి చెప్పింది, ఇది ట్రంప్ తీసుకున్న అత్యంత దూకుడుతో కూడిన ఆర్థిక నిర్ణయాలకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది, ముఖ్యంగా భారత్ వంటి దేశాలపై విధించిన 50 శాతం వరకు ఉన్న సుంకాలు ఈ తీర్పుతో చెల్లకుండా పోయాయి.

అయితే ఈ తీర్పుపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ దీనిని ఒక అవమానంగా అభివర్ణించారు, సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన కొద్ది గంటల్లోనే ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పట్టు వదలని విక్రమార్కుడిలా తన పంతాన్ని ప్రదర్శించారు, సుప్రీంకోర్టు తీర్పు వల్ల తమ వాణిజ్య ఒప్పందాలలో ఏమీ మారదని, భారత్ సహా ఇతర దేశాలు సుంకాలు చెల్లించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు, అంతేకాకుండా కోర్టు తీర్పును ధిక్కరిస్తూ వెంటనే 10 శాతం ప్రపంచ సుంకాలను విధిస్తూ కొత్త కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేస్తానని ప్రకటించారు, దేశీయ పరిశ్రమలను కాపాడుకోవడానికి తాను మరింత కఠినమైన మార్గాలను ఎంచుకుంటానని, తనను ఎవరూ అడ్డుకోలేరని ఆయన చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ సమాజంలో ఆందోళన కలిగిస్తున్నాయి.

ట్రంప్ ప్రవర్తనపై రాజకీయ విశ్లేషకులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు, ఆయన ఒక ప్రజాస్వామ్య దేశ అధ్యక్షుడిలా కాకుండా నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, న్యాయస్థానాల తీర్పులను గౌరవించకుండా, పార్లమెంటు అధికారాలను హరిస్తూ, కేవలం తన ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకోవడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని విమర్శకులు పేర్కొంటున్నారు, ముఖ్యంగా భారత్ వంటి మిత్ర దేశాల విషయంలో కూడా ఆయన బెదిరింపు ధోరణిని ప్రదర్శిస్తున్నారు, రష్యా నుంచి చమురు దిగుమతులను ఆపాలని, లేదంటే సుంకాలు తగ్గింపు ఒప్పందాన్ని రద్దు చేస్తానని షరతులు విధించడం ద్వారా ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని కూడా ఆయన సవాలు చేస్తున్నారు.

భారతదేశానికి ఈ పరిణామం ఒక సంక్లిష్ట పరిస్థితిని సృష్టించింది, ఒకవైపు సుప్రీంకోర్టు తీర్పు వల్ల భారత ఎగుమతిదారులకు ఊరట లభించినట్టు అనిపించినా, ట్రంప్ తన మొండి వైఖరితో కొత్త సుంకాలు విధిస్తానని హెచ్చరించడం ఆందోళనకరం, అమెరికా మార్కెట్లపై ఆధారపడిన భారతీయ వస్త్ర, సమాచార సాంకేతిక, వాహన రంగాలకు ఈ వాణిజ్య యుద్ధం పెను సవాలుగా మారింది, ట్రంప్ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను తుంగలో తొక్కుతూ వ్యవహరిస్తున్న తీరు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరతకు గురిచేస్తోంది, అధికార యంత్రాంగాన్ని తన గుప్పిట్లో ఉంచుకుని, చట్టాలను తనకు అనుకూలంగా మార్చుకోవాలనే ఆయన ప్రయత్నాలు అమెరికా ప్రజాస్వామ్యానికే ముప్పుగా పరిణమించాయని పలువురు మేధావులు హెచ్చరిస్తున్నారు.

అమెరికా సుప్రీంకోర్టు డొనాల్డ్ ట్రంప్ విధించిన పరస్పర సుంకాలను కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పు భారత ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా దలాల్ స్ట్రీట్‌పై సానుకూల ప్రభావం చూపనుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు, ఫిబ్రవరి 20న వెలువడిన ఈ తీర్పు ప్రకారం అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద సుంకాలు విధించే అధికారం అధ్యక్షుడికి లేదని తేలింది, దీనివల్ల అమెరికాకు ఎగుమతులు చేసే భారతీయ కంపెనీలకు దాదాపు 50 బిలియన్ డాలర్ల విలువైన ఊరట లభించనుంది, ముఖ్యంగా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు వంటి కార్మిక ఆధారిత రంగాలు గతంలో ఎదుర్కొన్న 18 శాతం అదనపు పన్ను భారం తగ్గి, ఇప్పుడు కేవలం 10 శాతం సుంకానికి పరిమితం కానున్నాయి, ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో సోమవారం భారతీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ప్రారంభమయ్యే అవకాశం ఉంది, గిఫ్ట్ నిఫ్టీ ఇప్పటికే నిఫ్టీ 50 ముగింపు కంటే 200 పాయింట్లు ఎక్కువగా ట్రేడ్ అవుతుండటం దీనికి సంకేతంగా కనిపిస్తోంది. అయితే సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన కొద్ది సేపటికే ట్రంప్ తన మొండి వైఖరిని ప్రదర్శిస్తూ అన్ని దేశాలపై 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ కొత్త కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు, కోర్టు తీర్పును అవమానకరమైనదిగా అభివర్ణించిన ఆయన, తన రక్షణవాద విధానాల నుండి వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు, ఈ నిర్ణయం వల్ల అంతర్జాతీయ వాణిజ్యంలో అనిశ్చితి మరింత పెరిగింది, అమెరికా ప్రభుత్వం ఇప్పటికే వసూలు చేసిన 175 బిలియన్ డాలర్ల సుంకాలను తిరిగి చెల్లించాల్సి ఉంటుందా లేదా అనే విషయంపై స్పష్టత లేకపోవడం మార్కెట్లలో ఆందోళన కలిగిస్తోంది, ట్రంప్ నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ న్యాయస్థానాల ఆదేశాలను ధిక్కరించడం వల్ల భవిష్యత్తులో వాణిజ్య యుద్ధాలు మరింత ముదిరే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న మొండి వైఖరి, అంతర్జాతీయ నియమ నిబంధనలను బేఖాతరు చేసే తీరు ఆయన పాలనలోని అపరిపక్వతను, మూర్ఖత్వపు ధోరణిని స్పష్టం చేస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు, ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నతమైన సుప్రీంకోర్టు తీర్పును సైతం గౌరవించకుండా, తీర్పు వెలువడిన కొద్ది గంటల్లోనే దానికి వ్యతిరేకంగా కొత్త ఉత్తర్వులపై సంతకం చేయడం ఆయన అహంకారానికి నిదర్శనమని విమర్శలు వస్తున్నాయి, ఒక దేశాధ్యక్షుడిగా వ్యవస్థల పట్ల కనీస గౌరవం లేకుండా, కేవలం తన వ్యక్తిగత పంతాల కోసం అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను పణంగా పెట్టడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పుగా పరిణమించింది, దీనివల్ల అమెరికా నమ్మదగ్గ మిత్రదేశం కాదనే భావన ఇతర దేశాల్లో బలపడుతోంది.

ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు తరచుగా తర్కానికి విరుద్ధంగా ఉంటున్నాయని, ఆయన కేవలం తన ఓటు బ్యాంకును సంతృప్తి పరచడం కోసమే ఇలాంటి అనాలోచిత చర్యలకు పాల్పడుతున్నారని విమర్శకులు వాదిస్తున్నారు, గతంలో సుంకాల ద్వారా వసూలు చేసిన 175 బిలియన్ డాలర్ల భారీ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోర్టు ఆదేశించినా, దానిని పట్టించుకోకుండా మరింత అదనపు భారం మోపడం వల్ల అమెరికాలోని సామాన్య వినియోగదారులపైనే ధరల భారం పడుతుందనే కనీస విజ్ఞతను ఆయన కోల్పోయారనిపిస్తోంది, ఆర్థిక క్రమశిక్షణను గాలికి వదిలేసి, ఇతర దేశాలను బెదిరించడం ద్వారా అమెరికాను అగ్రరాజ్యంగా ఉంచాలనుకోవడం ఒక రకమైన రాజకీయ మూర్ఖత్వమని మేధావులు అభివర్ణిస్తున్నారు, ఈ విధమైన ప్రవర్తన వల్ల ప్రపంచ మార్కెట్లు అస్థిరతకు లోనవుతున్నాయి. తనను ఎవరూ ప్రశ్నించకూడదనే ధోరణి, రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయాలను కూడా సమర్థించుకోవడం ట్రంప్ నైజంగా మారింది, పార్లమెంటుకు ఉండాల్సిన అధికారాలను తన గుప్పిట్లోకి తీసుకుని, ఏకపక్షంగా వ్యవహరించడం ద్వారా ఆయన అమెరికా ప్రజాస్వామ్య పునాదులనే బలహీనపరుస్తున్నారు, ముఖ్యంగా భారత్ వంటి వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలపై కూడా కనికరం లేకుండా సుంకాలు విధించడం, రష్యా వంటి దేశాలతో వాణిజ్యం చేయవద్దని షరతులు పెట్టడం వంటివి ఆయన దౌత్యపరమైన వైఫల్యాలను సూచిస్తున్నాయి, ఈ రకమైన మొండితనం వల్ల అంతర్జాతీయ వేదికలపై అమెరికా ఒంటరి అయ్యే ప్రమాదం ఉంది, ఇది కేవలం ట్రంప్ వ్యక్తిగత వైఖరి మాత్రమే కాకుండా అమెరికా ప్రతిష్టను దెబ్బతీసే చర్యగా మారుతోంది. ట్రంప్ ప్రవర్తన చూస్తుంటే ఆయనకు చట్టం పట్ల గానీ, అంతర్జాతీయ న్యాయ సూత్రాల పట్ల గానీ ఎటువంటి అవగాహన లేదని స్పష్టమవుతోంది, నిపుణుల సలహాలను పక్కన పెట్టి, కేవలం తన ఆలోచనలే సరైనవని భావించడం వల్ల దలాల్ స్ట్రీట్ వంటి ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి నెలకొంది, ఒకవైపు సుప్రీంకోర్టు తీర్పు వల్ల మార్కెట్లు కోలుకుంటాయని ఆశిస్తుంటే, మరోవైపు ట్రంప్ తన అనాలోచిత నిర్ణయాలతో మళ్లీ గందరగోళం సృష్టిస్తున్నారు, ఇటువంటి ధోరణి ఒక అగ్రరాజ్య నాయకుడికి తగదని, ఇది కేవలం అధికార దాహం, మూర్ఖత్వపు కలయిక అని ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది, ఈ పరిణామాలు భారత్ వంటి దేశాలకు వాణిజ్య పరంగా ఎంతో ఇబ్బందికరంగా మారాయి. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట వేసినట్లు కనిపించినా, ఆయన వెంటనే స్పందించిన తీరు ఒక ప్రజాస్వామ్య దేశాధినేత కంటే నియంతృత్వ ధోరణి కలిగిన వ్యక్తిని తలపిస్తోంది, న్యాయస్థానాల ఆదేశాలను బేఖాతరు చేస్తూ మళ్ళీ కొత్త సుంకాలు విధించడం వల్ల ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చితి మరింత ముదిరింది, ఇది కేవలం దౌత్యపరమైన వైఫల్యమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లపై, ముఖ్యంగా దలాల్ స్ట్రీట్ మరియు పసిడి ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది, భారత్ వంటి దేశాలు ఈ పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తూ తమ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాల్సిన అవసరం ఉంది, ట్రంప్ అనుసరిస్తున్న ఈ మొండి వైఖరి అమెరికా ప్రతిష్టను దెబ్బతీయడమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఒక చీకటి సందిగ్ధంలోకి నెట్టే ప్రమాదం కనిపిస్తోంది.

# కార్మికుల జీవితాల్లో కూటమి వెలుగులు



- భవననిర్మాణరంగ కార్మికులకు మంచిరోజులు
- ఇతర రాష్ట్రాల కార్మికులకు ఉపాధి కల్పిస్తూ అక్కున చేర్చుకున్న తీరు
- సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలన్నింటిని రద్దు చేసిన గత సర్కారు
- పనులు కల్పించకపోగా ప్రోత్సాహకాలను నిలుపుదల చేసిన దైన్యం
- నిర్మాణదారుల ఒక శాతం పన్నును సంక్షేమ బోర్డులో జమ - కార్మికులకు వినియోగం



వాసంశెట్టి సుభాష్
కార్మికశాఖమంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకెళ్లదని నమ్మే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్మిక వర్గం జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. కార్మికుల సంక్షేమంపై చంద్రబాబు ముద్ర స్పష్టంగా కనిపిస్తున్నది. రాష్ట్రంలోని భవననిర్మాణరంగ కార్మికులకు కూటమి ప్రభుత్వ పాలనలో మంచిరోజులు రాబోతున్నాయి. నిర్మాణ రంగకార్మికుల ఆదాయం,జీవన ప్రమాణం పెరిగే దిశగా కూటమి సర్కారు అడుగులు వేస్తున్నది. తరతమ భేదం లేకుండా మన కార్మికులకే కాదు.. ఇతర రాష్ట్రాల కార్మికులకు ఉపాధి కల్పిస్తూ వారిని అక్కున చేర్చుకొని కార్మికపక్షపాతి అయ్యారు చంద్రబాబు నాయుడు.

చంద్రబాబులాంటి వ్యక్తి దేశ రాజకీయాల్లో ఉండటం వల్లకార్మికవర్గానికి న్యాయం జరుగుతోందనే ధీమా కార్మిక వర్గంలో స్పష్టంగా కనిపిస్తున్నది.. కనీస వేతనాలు రావాలన్నా. హక్కులు అమలుకావాలన్నా అది ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్య'మని కార్మిక సంఘాల నాయకులు ముక్తకంఠంతో చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ తరహాలో దేశంలోని అన్ని రంగాల్లోని కార్మికులకు కొండంత ధీమా వస్తుందని చెబుతున్నారు. చంద్రబాబుకు అపార అనుభవం, ఆలోచనతో నిర్మాణ రంగ కార్మికులకు అనేక ప్రయోజనాలు చేకూర్చి.. మంచిరోజులు తీసుకువస్తున్నారని కార్మికులు సంబర పడుతున్నారు. భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని వైసీపీ ప్రభుత్వం గత అయిదేళ్ళ గాలికి వదిలేసింది. సంక్షేమ బోర్డు ద్వారా గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నింటిని రద్దు చేసింది. నవ రత్నాలు పథకంలో కలిపేసివీరికి పథకాలు అందకుండా చేసింది. పనులు కల్పించకపోగా ప్రోత్సాహకాలను నిలుపుదల చేయడంతో కార్మికులు ఆకలితో అలమటించాల్సి వచ్చింది. ఐదేళ్ళ వైసీపీ రాక్షస పాలనలో ఇసుక విధానం పేరిట రీచ్ లను మూసి వేసింది. ఇసుక అందుబాటులో లేకపోవడంతో అప్పట్లో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. కార్మికులకు నెలల తరబడి ఉపాధి కరువైంది. కరోనా సమయంలో పనుల్లేక కార్మికులు ఆకలితో అలమటించినా వైసీపి ప్రభుత్వం వారిని ఆదుకోలేదు. భవన,ఇతర ర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను సైతం వారి సంక్షేమానికి ఖర్చు చేయలేదు. 2014 -19 లో తెలుగుదేశంపాలనలో ఎన్ని పథకాలను అమలు చేసినా నిర్మాణ కార్మికులకు బోర్డు ఇచ్చే ప్రయోజనాలు కొనసాగేవి. జగన్ ప్రభుత్వం నవరత్నాల పేరు చెప్పి ప్రత్యేకపథకాలను నిలిపివేసి కార్మికుల పొట్ట కొట్టింది. అయితే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక ఫోకస్ ను పెట్టింది. కార్మికుల జీవితాల్లొ వెలుగులు నింపి పూర్వ వైభవం తీసుకు వచ్చే దిశగా అడుగులు వేస్తున్నది. అందులోభాగంగా భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రత్యేక పథకాల అమలుకు శ్రీకారంచుట్టింది.

**గతంలో 11 పథకాలు ...**

నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం 11 పథకాలను అమలు చేశారు. అయితే గత ప్రభుత్వం కార్మికుల పట్ల పక్షపాత ధోరణితో వ్యవహరించి ఆపథకాల అమలునునిలుపుదల చేసింది. దీంతో కార్మికు లు రోడ్డున పడ్డారు. అంతేకాదు కార్మికుల దరఖాస్తులు కార్మికశాఖలో పెండింగ్ లో ఉండడం వల్ల సంక్షేమ పథకాలకు నోచుకోలేక అనేక అవస్థలు పడ్డారు. అయితే భవన నిర్మాణ రంగ కార్మికుల అవస్థలను కళ్ళారా చూసి చంద్రబాబు చలించిపోయారు. ఎలాగైనా వీరి జీవితాలా చంద్రోదయం కావాలన్న ఆలోచనతో సంక్షేమ పథకాల అమలుకు మళ్ళీ శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో భవన నిర్మాణ రంగ కార్మికులకు మంచిరోజులు రాబోతున్నాయి. శ్రామికుల సంక్షేమానికి భవన,ఇతర నిర్మాణ దారుల నుంచి ప్రత్యేకంగా వసూలు చేసే ఒక శాతం పన్నును సంక్షేమ బోర్డులో జమచేసి సంక్షేమ పథకాలకు వినియోగించాలనే నిర్ణయం చారిత్మాత్మకమైనదనే చెప్పాలి. అంతే కాకుండా మహిళా కార్మికుల, ఇతర నిర్మాణ రంగ కార్మికుల ఇద్దరు ఆడపిల్లలకు ఆర్థిక సాయం అందించడంతో బాటు వివాహానికి రూ 40 వేలు ఇవ్వాలన్న చంద్రబాబు ఆలోచన కార్యరూపం దాల్చబోతోంది. అలాగే ప్రసూతి కింద మహిళా కార్మికరాలతో బాటు కార్మికుడి భార్య, ఇద్దరు పిల్లలకు ఆర్థిక సాయం అందించడమే కాక ప్రసూతి కోసం రూ 20 వేలు ఇవ్వాలన్న నిర్ణయంతో చంద్రబాబు కార్మికుల పక్షపాతి అని మరోసారి రుజువైంది.

కార్మికుల సహజ మరణానికి రూ 60 వేలు అందించడం,అంత్యక్రియలకు మరో రూ20 వేలు ఇవ్వాలన్న కూటమిసర్కారు నిర్ణయంతో కార్మికులకు మరింత భరోసా లభించనుంది.

**కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత!**

రాష్ట్ర 2026-27 వార్షిక బడ్జెట్ లో కార్మిక శాఖకు పెద్దపీట వేశారు. ఈ బడ్జెట్ లో రూ 735 కోట్లను కేటాయించిశ్రామికుల సంక్షేమ బడ్జెట్ అని నిరూపించారు. నూతన కార్మిక కోడ్స్ అమలు,ఇఎస్ ఐ ఆరోగ్య సేవల విస్తరణ, అసంఘటిత రంగ కార్మికుల భద్రత బలోపేతం,వంటి అంశాలకు ఈ నిధులు వినియోగించడం ద్వారా సంక్షేమం నుంచి సాధికారత దిశగా కార్మిక రంగాన్ని మలచాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నిర్మాణాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. గతంతో పోలిస్తే సామాజిక భద్రత వ్యయం,నైపుణ్యా భివృద్ధికి,ఆరోగ్య మౌలిక వసతులు,డిజిటల్ పర్యవేక్షణకు బడ్జెట్ లో కేటాయింపులు గణనీయంగా పెరిగాయి. కార్మికుల పక్షపాతి చంద్రబాబు పాలనలో కార్మికుల జీవితాల్లో చంద్రోదయ వెలుగులు ప్రసరించాలని ఆశిద్దాం.

# ముక్కలవుతున్న మూడు ముళ్ళ బంధం



- జీవనశైలి కారణంగా కుటుంబ బంధాలలో రేగుతున్న చిచ్చు
- పునాదులుగా ఉండాల్సిన పరస్పర గౌరవం, నమ్మకం గాలికి
- స్వార్థం, క్షణికానందాలకే అగ్రతాంబూల మిస్తున్న నేటితరం
- పాశ్చాత్య పోకడలు వంట బట్టించుకుని నైతిక విలువల కు తిలోదకాలు
- సోషల్ మీడియా పరిచయాలతో పెరుగుతున్న అనైతికత సంబంధాలు

తేజస్విని
హైదరాబాద్

నేటి సమాజంలో వివాహ వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, మారుతున్న జీవనశైలి కారణంగా కుటుంబ బంధాలలో ఏర్పడుతున్న విచ్ఛిన్నం ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు పవిత్రమైన బంధంగా, ఏడు జన్మల బంధంగా భావించిన వివాహం ఇప్పుడు కేవలం ఒక ఒప్పందంగా మారిపోవడం విచారకరం. ఆధునికత పేరుతో యువత అనుసరిస్తున్న పాశ్చాత్య పోకడలు, నైతిక విలువల పతనం వెరసి దాంపత్య జీవితాల్లో తీరని అశాంతిని నింపుతున్నాయి. పరస్పర గౌరవం, నమ్మకం పునాదులుగా ఉండాల్సిన చోట స్వార్థం, క్షణికానందం చోటు చేసుకుంటున్నాయి.

కేరళలో వెలుగు చూసిన భార్యల మార్పిడి వంటి దారుణమైన ఘటనలు సమాజం ఏ దిశగా వెళ్తోందో చెప్పకనే చెబుతున్నాయి. చదువుకున్న వారు, ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నవారు సైతం ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం విస్మయం కలిగిస్తోంది. సామాజిక మాధ్యమాలు, ఇంటర్నెట్ విచ్చలవిడితనం వల్ల మనుషుల మధ్య దూరం పెరుగుతోంది, కానీ పరాయి వ్యక్తులతో సంబంధాలు పెంచుకోవడం సులభమైపోతోంది.

**భార్యల మార్పిడి :**

కేరళలో ఇటీవల బయటపడిన భార్యల మార్పిడి ఉదంతం మానవ సంబంధాల పతనానికి పరాకాష్టగా నిలిచింది. కేవలం శారీరక వాంఛల కోసం కట్టుకున్న భార్యను ఇతరులతో పంచుకోవడం వంటి వికృత పోకడలు విద్యావంతులైన వారిలో కూడా కనిపించడం అత్యంత విచారకరం. సోషల్ మీడియా గ్రూపుల ద్వారా పరిచయాలు పెంచుకుని, సామాజిక నైతికతను తుంగలో తొక్కి ఇలాంటి నేరపూరితమైన చర్యలకు పాల్పడుతున్నారు. ఇది కేవలం ఒక నేరం మాత్రమే కాదు, వివాహ వ్యవస్థ ఆత్మను చంపేసే క్రూరమైన చర్య.

ఈ తరహా వికృత క్రీడల వల్ల కేవలం భార్యాభర్తల మధ్య బంధమే కాకుండా, వారి పిల్లల భవిష్యత్తు కూడా అంధకారంలో పడుతోంది. నైతిక విలువలు లేని తల్లిదండ్రుల మధ్య పెరిగే పిల్లలు రేపటి తరం పౌరులుగా ఎలా ఎదుగుతారో ఊహించడమే కష్టంగా ఉంది. సాంప్రదాయక విలువల పట్ల గౌరవం లేకపోవడం, పాశ్చాత్య దేశాల వికృత పోకడలను గుడ్డిగా అనుకరించడం వల్ల ఇటువంటి రాక్షసత్వానికి కొందరు తెరలేపుతున్నారు. ఇది సామాజిక వ్యవస్థకే ఒక మాయని మచ్చగా మారుతోంది.

ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి దారుణాలపై కఠినంగా వ్యవహరించడమే కాకుండా, కౌన్సెలింగ్ ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలి. కేరళలో జరిగిన ఘటన ఒక హెచ్చరిక లాంటిది, దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి వికృత బుద్ధి కలిగిన వారు రహస్యంగా కార్యకలాపాలు సాగిస్తున్నారు. చట్టపరమైన చర్యలు ఎంత కఠినంగా ఉన్నా, మనిషిలో నైతిక మార్పు రానంత వరకు ఈ పవిత్ర బంధాన్ని కాపాడలేం. వివాహం అంటే వినోదం కాదు, అది ఒక బాధ్యత అనే విషయాన్ని నేటి తరం గుర్తించాలి.

**ఐటీ రంగంలో వివాహేతర సంబంధాలు:**

ఐటీ రంగంలో పనిచేసే యువతీ యువకుల మధ్య పని ఒత్తిడి, రాత్రి వేళల్లో విధులు నిర్వహించడం వంటి కారణాల వల్ల వివాహేతర సంబంధాలు పెచ్చుమీరుతున్నాయి. ఆఫీసుల్లో గంటల తరబడి కలిసి ఉండటం, ఇంటి దగ్గర దొరకని మానసిక ప్రశాంతత లేదా తోడు కోసం సహచరుల వైపు మొగ్గు చూపడం వల్ల సంసారాల్లో చిచ్చు రేగుతోంది. ఈ రంగంలో లభించే అధిక జీతాలు, విలాసవంతమైన జీవనశైలి కూడా మనుషులను బాధ్యతల నుంచి పక్కదారి పట్టిస్తున్నాయి. సహోద్యోగులతో ఏర్పడే స్నేహం ఎప్పుడు హద్దులు దాటుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కుటుంబ సభ్యులకు సమయం కేటాయించలేకపోవడం వల్ల దంపతుల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ పెరుగుతోంది. దీనిని ఆసరాగా చేసుకుని మూడో వ్యక్తి ప్రవేశించడం వల్ల ఏళ్ల తరబడి కలిసి ఉన్న దంపతులు కూడా విడాకుల బాట పడుతున్నారు. ఐటీ కంపెనీల్లో జరిగే పార్టీలు, విదేశీ ప్రయాణాలు కూడా అనైతిక సంబంధాలకు వేదికలవుతున్నాయి. ప్రేమకు, ఆకర్షణకు మధ్య తేడా తెలియని స్థితిలో యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వైవాహిక జీవితంలో సంతృప్తి లేకపోవడం కంటే, కొత్తదనం కోసం పాకులాడటం ఈ సమస్యకు ప్రధాన కారణం. ఆకర్షణలకు లొంగిపోయి పవిత్రమైన వివాహ బంధాన్ని తృణీకరించడం వల్ల సమాజంలో కుటుంబ వ్యవస్థ కుప్పకూలుతోంది. ఐటీ నిపుణులు తమ కెరీర్ మీద పెట్టే శ్రద్ధలో సగం తమ భాగస్వామి మీద పెడితే ఇలాంటి విచ్ఛిన్నాలు జరగవు. పక్కదారి పట్టిన సంబంధాల వల్ల సామాజిక గౌరవం తగ్గడమే కాకుండా, మానసిక ఒత్తిడి కూడా పెరుగుతోంది.

**సహజీవన సంస్కృతి :**

నేటి తరం యువత పెళ్లి అంటేనే భయపడే పరిస్థితి వస్తోంది, అందుకే సహజీవనం (లివ్ ఇన్ రిలేషన్‌షిప్) వైపు మొగ్గు చూపుతున్నారు. ఎటువంటి బాధ్యతలు లేకుండా, నచ్చినంత కాలం కలిసి ఉండి, విభేదాలు రాగానే విడిపోయే ఈ పద్ధతి వివాహ వ్యవస్థకు సమాధి కడుతోంది. ఒకరి పట్ల ఒకరికి గౌరవం, అంకితభావం లేని చోట బంధం నిలబడదు. ఈ సంస్కృతి వల్ల వివాహం అనే పవిత్ర కార్యం తన విలువను కోల్పోతోంది.

సహజీవనంలో ఉండే వారి మధ్య ఎప్పుడు విడిపోతామో అన్న ఆందోళన నిరంతరం ఉంటుంది. దీనివల్ల మానసిక ప్రశాంతత దొరకదు సగటు మనిషికి ఉండాల్సిన సామాజిక భద్రత కూడా లోపిస్తుంది. కేవలం శారీరక అవసరాల కోసమో, ఆర్థిక సౌలభ్యం కోసమో కలిసి ఉండటం అనేది మృగప్రవృత్తిని సూచిస్తుంది. భారతీయ సంప్రదాయంలో వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు, రెండు కుటుంబాల అనుబంధం. సహజీవనం ఆ బంధాలను నాశనం చేస్తోంది.

చట్టబద్ధంగా సహజీవనానికి గుర్తింపు ఉన్నప్పటికీ, సామాజికంగా అది అనేక సమస్యలకు దారితీస్తోంది. ముఖ్యంగా ఇలాంటి బంధాల వల్ల పుట్టే పిల్లల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. వారికి తండ్రి పేరు, తల్లి ప్రేమ కంటే అభద్రతా భావమే ఎక్కువగా మిగులుతోంది. కట్టుబాట్లు లేని జీవితం స్వేచ్ఛగా అనిపించవచ్చు కానీ, అది అంతిమంగా ఒంటరితనాన్ని మిగులుస్తుంది. సమాజం ఈ పాశ్చాత్య సంస్కృతిని ప్రోత్సహించడం ఆపాలి.

**డేటింగ్ యాప్‌ల మాయాజాలం:**

టెక్నాలజీ పెరిగిన తర్వాత భాగస్వామిని ఎంచుకోవడం ఒక వ్యాపారంలా మారిపోయింది. డేటింగ్ యాప్‌ల ద్వారా కేవలం బాహ్య రూపాన్ని చూసి బంధాలను ఏర్పరచుకోవడం వల్ల ఆ బంధాలు ఎక్కువ కాలం నిలవడం లేదు. ఇక్కడ కేవలం ఆకర్షణ మాత్రమే ప్రాతిపదికగా ఉంటుంది, మనసులు కలిసే అవకాశం చాలా తక్కువ. దీనివల్ల పెళ్లికి ముందే అనేక మందితో సంబంధాలు పెట్టుకోవడం, తద్వారా పెళ్లి తర్వాత కూడా ఆ అలవాటును వదులుకోలేకపోవడం జరుగుతోంది. ఈ యాప్‌ల వల్ల వివాహం పట్ల ఉండాల్సిన సీరియస్‌నెస్ తగ్గిపోతోంది. ఒకరు నచ్చకపోతే వెంటనే మరొకరిని వెతుక్కోవచ్చు అనే ఆలోచన మనుషులను వస్తువుల్లా చూసేలా చేస్తోంది. నమ్మకం అనే పునాది లేకుండా కేవలం చాటింగ్‌లు, వీడియో కాల్స్‌తో మొదలయ్యే బంధాలు నిజ జీవితంలోకి వచ్చేసరికి కుప్పకూలుతున్నాయి. దీనివల్ల యువతలో నైతిక విలువలు నశించి, క్షణికానందం కోసం వెతికే ప్రవృత్తి పెరుగుతోంది. వివాహ వ్యవస్థలో ఉండాల్సిన ఓర్పు, నేర్పు ఈ తరం యువతలో కనిపించడం లేదు. డేటింగ్ యాప్‌లు మనుషుల మధ్య దూరాన్ని పెంచుతున్నాయి, నిజమైన ప్రేమను వెతకడం కంటే స్వార్థాన్ని వెతుక్కునేలా చేస్తున్నాయి. ఈ యాప్‌ల ద్వారా పరిచయమైన వారి వల్ల మోసపోవడం, నేరాలకు గురికావడం వంటివి నిత్యకృత్యమయ్యాయి. పవిత్రమైన వివాహ బంధాన్ని ఇవి ఒక ఆటగా మార్చేస్తున్నాయి.

**పాశ్చాత్యీకరణ - కుటుంబ విచ్ఛిన్నం:**

పాశ్చాత్య దేశాల సంస్కృతిని గుడ్డిగా అనుకరించడం వల్ల మన దేశంలోని ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఇప్పటికే నాశనమైంది, ఇప్పుడు చిన్న కుటుంబాలు కూడా ముక్కలవుతున్నాయి. విడాకులను ఒక ఘనకార్యంలా భావించే పరిస్థితి వస్తోంది. చిన్న చిన్న విభేదాలను కూడా పరిష్కరించుకోలేక, పంతాలకు పోయి కోర్టుల చుట్టూ తిరగడం సర్వసాధారణమైపోయింది. పశ్చిమ దేశాల్లో ఉండే ఒంటరితనం, కుటుంబ విచ్ఛిన్నం ఇప్పుడు మన ఇళ్లలోకి కూడా ప్రవేశించాయి.

పిల్లలను పెంచడంలో తల్లిదండ్రుల పాత్ర తగ్గుతోంది, టీవీలు, మొబైల్ ఫోన్లే వారి గురువులవుతున్నాయి. దీనివల్ల వారికి చిన్నప్పటి నుంచే వివాహ బంధం పట్ల గౌరవం కలగడం లేదు. భార్యాభర్తల మధ్య ఉండాల్సిన సహనం లోపించి, స్వతంత్రం పేరుతో ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. పాశ్చాత్య సంస్కృతిలో ఉండే విచ్ఛిన్నకర పోకడలు మన జీవనశైలిని అతలాకుతలం చేస్తున్నాయి.

భారతీయ సంస్కృతిలో వివాహం అనేది ఒక యజ్ఞంలా భావించేవారు, కానీ నేడు అది ఒక వినోదంగా మారిపోయింది. పండుగలు, సంప్రదాయాల కంటే పబ్బులు, క్లబ్బులే ముఖ్యం అనుకోవడం వల్ల బంధాల మధ్య ఉన్న తీపి తగ్గిపోతోంది. పడకగది రహస్యాలు బయటకు రావడం, పరాయి పురుషులు లేదా మహిళల పట్ల వ్యామోహం పెంచుకోవడం వంటివి విచ్ఛిన్నానికి దారితీస్తున్నాయి. ఈ పోకడలను అడ్డుకోకపోతే భవిష్యత్తులో వివాహ వ్యవస్థ అనేది చరిత్ర పుస్తకాలకే పరిమితం అవుతుంది.

**సోషల్ మీడియా- వర్చువల్ సంబంధాలు:**

సోషల్ మీడియా అప్లికేషన్లు మన జీవితాలను సులభతరం చేసినప్పటికీ, వివాహ బంధాల విషయంలో ఇవి ఒక శాపంగా పరిణమించాయి. అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయడం, పాత ప్రేమికులతో మళ్లీ టచ్‌లోకి రావడం వంటివి కాపురాల్లో చిచ్చు పెడుతున్నాయి. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల ద్వారా ఇతరుల కృత్రిమమైన అందాలను చూసి, తమ భాగస్వామిని తక్కువగా అంచనా వేయడం మొదలుపెడుతున్నారు. లైకులు, కామెంట్ల కోసం చేసే ఆరాటం నిజ జీవితంలోని బంధాలను బలహీనపరుస్తోంది.

వర్చువల్ ప్రపంచంలో లభించే తాత్కాలిక గుర్తింపు కోసం కుటుంబ గౌరవాన్ని పణంగా పెడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఫోన్‌లలో గంటల తరబడి రహస్యంగా చాటింగ్ చేయడం వల్ల నమ్మకం దెబ్బతింటోంది. అనుమానం పెనుభూతమై చిన్న చిన్న గొడవలు విడాకుల వరకు వెళ్తున్నాయి. స్వేచ్ఛ అంటే బాధ్యత లేని ప్రవర్తన అని పొరబడుతున్న యువత, తమ చేతులతో తామే జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

గోప్యత పేరుతో భాగస్వామికి తెలియకుండా సాగించే కార్యకలాపాలు అంతిమంగా బహిర్గతమై తీరని అవమానాన్ని కలిగిస్తున్నాయి. సోషల్ మీడియాలో చూసేవన్నీ నిజం కావని, అక్కడ కనిపించే సంతోషం వెనుక ఎంతో విషాదం ఉంటుందని గుర్తించాలి. నిజమైన బంధం ఫోన్ తెరల మీద కాదు, కష్టసుఖాలను పంచుకునే భాగస్వామి గుండెల్లో ఉంటుందని తెలుసుకోవాలి. టెక్నాలజీని వాడుకోవాలి కానీ, దానికి బానిసలై జీవితాలను బలివ్వకూడదు.

**ఆధునిక జీవనశైలి -ఒంటరితనం:**

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేయడం వల్ల ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నప్పటికీ, మానసిక అనుబంధం విషయంలో వెనుకబడుతున్నారు. పగలు ఆఫీసు పనులు, రాత్రి అలసటతో ఇంటికి రావడం వల్ల ఒకరితో ఒకరు మాట్లాడుకునే సమయం కూడా లేకుండా పోతోంది. ఈ ఖాళీ సమయాన్ని పూరించుకోవడానికి చాలామంది స్మార్ట్‌ఫోన్లకు బానిసలవుతున్నారు, పక్కపక్కనే ఉన్నా పరాయి లోకాల్లో విహరిస్తున్నారు. ఈ మానసిక దూరం వల్ల కలిగే ఒంటరితనం మనుషులను బయట వ్యక్తుల తోడు వెతుక్కునేలా చేస్తోంది.

ప్రేమ లేని చోట కేవలం ఒప్పందంగా బతుకుతున్న వారు తమ జీవితంలో లోటును భర్తీ చేసుకోవడానికి అనైతిక మార్గాలను ఎంచుకుంటున్నారు. ఇది కేవలం ఒక వ్యక్తి తప్పు కాదు, వ్యవస్థీకృతమైన సామాజిక మార్పు. మనం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నామో, అంతే వేగంగా మన మూలాలను మర్చిపోతున్నాము. ఈ ధోరణి మారకపోతే భవిష్యత్తులో మనశ్శాంతి అనేది మృగ్యమైపోతుంది.

గతంలో ఆర్థిక పరమైన అవసరాల కోసం దంపతులు ఒకరి మీద ఒకరు ఆధారపడేవారు, అది ఒక రకంగా వారిని కలిపి ఉంచేది. కానీ నేడు భార్యాభర్తలిద్దరూ సమానంగా సంపాదిస్తుండటం వల్ల, పరస్పర గౌరవం కంటే అహంకారం (ఈగో) ఎక్కువగా కనిపిస్తోంది. నీవూ సంపాదిస్తున్నావు, నేనూ సంపాదిస్తున్నాను.. నీవు చెప్పింది నేను ఎందుకు వినాలి? అనే ధోరణి వల్ల రాజీ పడే గుణం నశిస్తోంది. దీనివల్ల అతి చిన్న విషయాలకే విడిపోవాలని నిర్ణయించుకుంటున్నారు.

**పరిష్కార మార్గాలు**

కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలంటే వ్యక్తిగత స్థాయిలో మార్పు రావాలి. పెళ్లికి ముందు దంపతులకు కౌన్సెలింగ్ ఇవ్వడం, వివాహం యొక్క బాధ్యతలను వివరించడం అవసరం. ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి సమయం కేటాయించాలి, విభేదాలు వచ్చినప్పుడు మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా మాట్లాడుకోవాలి. నైతిక విలువలను బోధించే ఆధ్యాత్మిక మరియు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల మనస్సు అదుపులో ఉంటుంది.

పెద్దలు కూడా తమ అనుభవంతో పిల్లలకు మార్గనిర్దేశం చేయాలి. చిన్న చిన్న గొడవలకు విడాకులు పరిష్కారం కాదని, సర్దుకుపోవడం లోనే గొప్పతనం ఉందని నేర్పాలి. సమాజం కూడా అనైతిక చర్యలను ప్రోత్సహించకుండా, బాధ్యతాయుతమైన కుటుంబాలను గౌరవించాలి. కేరళ వంటి ఘటనలు విన్నప్పుడు కేవలం విమర్శించి వదిలేయకుండా, మన చుట్టూ ఉన్న సమాజాన్ని ఎలా సంస్కరించాలో ఆలోచించాలి.

నిజమైన సుఖం క్షణికమైన శారీరక వాంఛల్లో గానీ, అదనపు సంబంధాల్లో గానీ ఉండదు. అది కేవలం ఒక పవిత్రమైన, నమ్మకమైన దాంపత్య జీవితంలోనే లభిస్తుంది. మన సంప్రదాయాలను గౌరవిస్తూ, ఆధునికతను అవసరమైన మేరకే వాడుకుంటేనే మన కుటుంబాలు పచ్చగా ఉంటాయి. రేపటి తరం కోసం మనం ఒక సురక్షితమైన, నైతికమైన సమాజాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

## కృత యుగం కాదు రానున్నది... కృత్రిమ మేధో యుగం

దక్షిణార్ధ గోళం లోని ప్రపంచ దేశాల్లోనే తొలిసారి నిర్వహిస్తున్న అంతర్జాతీయ స్థాయి ఏ ఐ సదస్సు ఢిల్లీ లో జరగడం భారత్ కి తలమానికం. 100 దేశాల ప్రతినిధులు,వందలాది మంది పారిశ్రామిక దిగ్గజాలు,దేశాధినేతలు పాల్గొంటున్న ఈ సదస్సు కృత్రిమ మేధ పై కూలంకషంగా చర్చలు జరుపుతుంది. ఐదురోజుల చర్చల అనంతరం ముగింపు రోజు వివిధ దేశాల అంగీకారంతో భవిష్యత్ దారుల్ని స్పష్టపరిచే అధికారిక ప్రకటన వెలువరిస్తుంది.

ప్రపంచ వ్యాప్తంగా,అన్ని రంగాల్ని ప్రభావితం చేసే శక్తి కృత్రిమ మేధ కు ఉంది. అదీ జెట్ స్పీడ్ లో. ఆ ప్రభావానికి తగినట్టు వ్యక్తులూ,సమాజమూ తయారుకావాలి. రానున్న మార్పుల్ని పసిగట్టి అవకాశాల్ని ఒడిసిపట్టాలి. లేదంటే ఇంతవరకూ బలమైనవి గా భావించబడుతున్న దేశాలు బలహీనమౌతాయి. సరిగ్గా వినియోగించుకోగలవి బలం పుంజుకుంటాయి.

ఈ మార్పుల్ని ముందే ఊహిస్తూ అమెరికా,చైనా దేశాలు కృత్రిమ మేధ పరిశోధనలపై అధికంగా ఖర్చు పెడుతున్నాయి. అక్కడి ప్రైవేట్ రంగం కూడా అదే దారిలో ఉంది. ఫలితంగా చాట్ జీపీటీ,డీప్ సీక్ లాంటివి జనంలోకి వచ్చాయి. మన దేశం కూడా ఈ అంశంపై దృష్టి పెట్టినా,బలోపేతం కావడానికి సమయం పడ్తుంది. కారణం సంస్థాగత లోపాలు. ముఖ్యంగా నిధులు,నాణ్యమైన,చవకైన ఉన్నత విద్య అందుబాటులో వెనకంజ. పునాదుల్ని దృఢ పర్చుకోవాల్సి ఉంది. మౌలికంగా అవసరమయ్యే డేటా సెంటర్ లు,బహుళజాతి పెద్ద సంస్థలు భారత్ లో పెట్టుబడి పెట్టడానికి ముందుకు రావడానికి ముఖ్య కారణం వారికి చవకగా సదుపాయాలు,వనరులు కల్పించడం. ఏదైతేనేం. ఆ సంస్థలు వచ్చాక ఫలాలు దేశ ఖజానా నింపే పరిస్థితి,ప్రజల సౌకర్యాలు,ఉపాధి పెరిగే పరిస్థితి వస్తేనే ఫలితం. అందుకు విధానాలు ఏర్పరుచుకోవాలి. దేశం కేవలం ఏ ఐ వినియోగ మార్కెట్ గా మిగిలిపోకుండా సేవలందించే,ప్రయోజనం పొందే శక్తిగా మారాలి.

వ్యవసాయ,వైద్య,రక్షణ,పాలన తదితర రంగాల్లో ముద్ర వేయగల ఈ సాంకేతికత ప్రజాబాహుళ్యానికి,ప్రగతికి అవసరమైన రీతిలో తయారుకావాలి. ఏవో కొన్ని దేశాల గుత్తాధిపత్యానికి వీలు కల్పించని రీతిలో ప్రపంచ ఏ ఐ విధానం రూపకల్పన జరగాలి. శాస్త్ర సాంకేతిక పరిశోధలకు పెద్దపీట వెయ్యడంతో బాటు ఫలాల్ని ప్రజల వరకూ తీసుకురావడం ప్రభుత్వ ప్రాధాన్యం కావాలి. ఆ దిశగా అడుగులు వెయ్యగల శక్తి నవ భారతానికి ఉంది. చిత్తశుద్ధి అందుకు తోడ్పడాలి.

డా. డి వి జి శంకరరావు,మాజీ ఎంపీ.విజయనగరం. 9440836931.

# బిజినెస్

## కోటక్ మహీంద్రా బ్యాంక్: తెలివైన ఆదాయదారుల కొత్త రుణ

కోవిడ్ తర్వాత స్థిరమైన ఆదాయం కలిగి, దీర్ఘకాలిక పొదుపులు మరియు పెట్టుబడులను క్రమశిక్షణతో కొనసాగిస్తున్న వారు అత్యవసర పరిస్థితులకే కాకుండా ఆరోగ్యం, విద్య, గృహ సౌకర్యాలు, జీవిత అనుభవాలు మరియు వ్యక్తిగత లక్ష్యాల కోసం వ్యక్తిగత రుణాలను స్పృహతో వినియోగిస్తున్నారు. దీర్ఘకాలిక పెట్టుబడుల మధ్యలో నిలిపివేయకుండా వాటి వృద్ధిని కొనసాగించాలనే ఆలోచనతో, నెలవారీ స్థిర చెల్లింపుల ద్వారా ప్రస్తుత అవసరాలను తీర్చుకోవడం ఈ ధోరణికి కారణమైంది. స్పష్టమైన నిబంధనలు, వేగవంతమైన మంజూరు విధానం మరియు సులభమైన తిరిగి చెల్లింపు పద్ధతులు ఈ మార్పును మరింత సమర్థవంతం చేస్తున్నాయి. దీంతో రుణం ఖర్చుకు కష్టకాల సాధనం కాకుండా, ఈరోజు అవసరాలు మరియు రేపటి లక్ష్యాల మధ్య సమతుల్యతను కాపాడే ఆర్థిక సాధనంగా మారుతోంది.

## సన్ లైఫ్ గ్లోబల్ సొల్యూషన్స్ ఇరవై ఏళ్ల పరివర్తన యాత్ర




సన్ లైఫ్ యొక్క గ్లోబల్ సామర్థ్య కేంద్రంగా పనిచేస్తున్న సన్ లైఫ్ గ్లోబల్ సొల్యూషన్స్ ఇండియా తన ఇరవై ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుని డెలివరీ కేంద్రం నుంచి సమగ్ర గ్లోబల్ సామర్థ్య హబ్‌గా ఎదిగింది. గురుగ్రామ్ మరియు బెంగళూరులోని కార్యాలయాల ద్వారా కెనడా, ఆసియా, అమెరికా మరియు ఇతర నిర్వహణ విభాగాలకు సేవలు అందిస్తూ డిజిటల్ మార్పు, ప్రక్రియల మెరుగుదల, ఆధునిక సాంకేతికతలు మరియు స్థిరమైన వృద్ధికి దోహదపడుతోంది. ఇరవైకి పైగా జనరేటివ్ కృత్రిమ మేధస్సు ప్రయోగాలు, ఫిన్‌టెక్ మరియు ఇన్సూర్‌టెక్ సంస్థలతో భాగస్వామ్యాలు, వైవిధ్యభరితమైన కార్యక్రమాలు సంస్థను భవిష్యత్ సిద్ధంగా నిలిపాయి. ఉద్యోగుల సంక్షేమం, వైవిధ్యం మరియు సమగ్రతకు కట్టుబడి ఉండటంతో పాటు, ఉత్తమ కార్యాలయ గుర్తింపులు సాధించడం ద్వారా సంస్థ తన ప్రతిభకు సంస్కృతి మరియు ఉన్నత పనితీరును మరింత బలపరిచింది. ఇరవై ఏళ్ల ఈ మైలురాయి తరువాత కూడా సంస్థ సమగ్ర వ్యాపార ప్రభావం మరియు బాధ్యతాయుత వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది.

## సక్ర వర్ల్డ్ హాస్పిటల్ సమగ్ర క్యాన్సర్ సంరక్షణకు కొత్త దిశ



బెంగళూరులోని సాక్రా వరల్డ్ హాస్పిటల్ సమగ్ర క్యాన్సర్ కేర్ అండ్ బ్లడ్ డిసార్డర్స్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. ఈ కేంద్రం వైద్య, శస్త్రచికిత్స మరియు రక్త సంబంధిత నిపుణులను ఒకే వేదికపై సమన్వయం చేసి ఖచ్చితత్వంతో కూడిన, సాంకేతిక ఆధారిత మరియు రోగి-కేంద్రీకృత చికిత్సను అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభోత్సవానికి మాజీ ఇటలీకాల మంత్రి మరియు మాజీ ఎమ్మెల్యే అరవింద్ లింబావలి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆధునిక నిర్ధారణ సదుపాయాలు, బహుళశాఖ నిపుణుల సమీక్ష బోర్డులు, అవయవ-కేంద్రిత ఆంకాలజీ, కనిష్ఠ ఛేదన మరియు రోబోటిక్ శస్త్రచికిత్స, రసాయన చికిత్స, ఉపశమన సేవలు మరియు దీర్ఘకాల అనుసరణ కార్యక్రమాలతో ఈ సంస్థ సమగ్ర సంరక్షణను అందిస్తుంది. ముందస్తు నిర్ధారణ, అనగానగా కార్యక్రమాలు మరియు సమాజ ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ, బెంగళూరులో క్యాన్సర్ చికిత్సను నాణ్యమైన, అందుబాటులో ఉన్న మరియు ఫలితాలపై దృష్టి కేంద్రీకరించిన సేవలను మరింత బలపరచాలని ఆసుపత్రి లక్ష్యంగా పెట్టుకుంది.

## గల్ఫ్ ఆయిల్-మహీంద్రా బహువర్ష ఒప్పందం పునరుద్ధరణ



ముంబైలో గల్ఫ్ ఆయిల్ లూబ్రికెంట్స్ ఇండియా లిమిటెడ్ మరియు మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్ వ్యవసాయ పరికరాల విభాగం (ట్రాక్టర్ డివిజన్) తమ దశాబ్దానికి పైగా కొనసాగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బహువర్ష ఒప్పందంతో మరింత బలోపేతం చేశాయి. ఈ ఒప్పందం సంస్థల మధ్య ఉన్న విశ్వాసం, సాంకేతిక నవీనతపై దృష్టి, సరఫరా వ్యవస్థ సమర్థత మరియు వినియోగదారుల సేవల మెరుగుదలను ప్రతిబింబిస్తుంది. 2011లో ప్రారంభమైన ఈ అనుబంధం 2014లో ట్రాక్టర్ విభాగానికి విస్తరించి, గత 12 ఏళ్లలో ఉత్తత్తి నాణ్యత, డీలర్ వర్గాలు, సమన్వ సరఫరా వ్యవస్థల మరియు సంయుక్త మార్కెటింగ్ కార్యక్రమాల ద్వారా బలమైన తయారీదారుల భాగస్వామ్యంగా ఎదిగింది. తాజా పొడిగింపు ఒప్పందంతో గల్ఫ్ ఆయిల్ భాగస్వామ్య కాలంలో అతిపెద్ద వ్యాపార వాటాను కొనసాగించనుండగా, రెండు సంస్థలు కలిసి సాంకేతిక పురోగతి, సేవా నాణ్యత మరియు మార్కెట్ వృద్ధిని మరింత వేగవంతం చేయాలని లక్ష్యం పెట్టుకున్నాయి.

## ఎడబ్ల్యుఎల్ అగ్రి బిజినెస్ గ్లోబల్ అగ్రస్థానం 2025


భారతదేశంలోని ప్రముఖ ఆహార మరియు వేగవంత వినియోగ వస్తు సంస్థ అయిన ఏడబ్ల్యుఎల్ అగ్రి బిజినెస్ లిమిటెడ్ 2025 సంవత్సరానికి సంబంధించిన ఎస్‌అండ్‌పీ గ్లోబల్ కార్పొరేట్ సస్టెయినబిలిటీ అసెస్మెంట్‌లో 60 ఈఎస్‌జీ స్కోరు సాధించి విశిష్ట స్థానం సంపాదించింది. ఈ ఫలితంతో ఆహార ఉత్పత్తుల రంగంలో ప్రపంచవ్యాప్తంగా పరిశీలించిన సంస్థలలో 90వ శాతంలో నిలిచి, గ్లోబల్ టాప్ ప్రదర్శనకారుల జాబితాలో చోటు దక్కించుకుంది. రంగ సగటు స్కోరు 31 ఉండగా, సంస్థ 25 పాయింట్ల మెరుగుదల సాధించడం పర్యావరణ పద్ధతులు, వనరుల సమర్థ వినియోగం, పరిపాలన పద్ధతుల, సంస్థాపరమైన ప్రమాద నిర్వహణ మరియు సరఫరా శ్రేణి బాధ్యత వంటి విభాగాల్లో స్పష్టమైన పురోగతిని సూచిస్తోంది. సుస్థిరతను వ్యాపార వ్యూహంలో భాగంగా తీసుకుంటూ, దీర్ఘకాలిక విలువ సృష్టి దిశగా సంస్థ తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తోంది.

## యుపిఎల్ లిమిటెడ్: ప్రపంచ రెండవ అతిపెద్ద పంట సంరక్షణ వేదిక




యుపిఎల్ లిమిటెడ్ తన డైరెక్టర్ల మండలి ఆమోదంతో సమగ్రా పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను ప్రకటించింది. ఈ ప్రణాళిక ద్వారా భారతీయ మరియు అంతర్జాతీయ పంట సంరక్షణ వ్యాపారాలను ఏకీకృతం చేసి, ప్రత్యేకంగా పంట సంరక్షణపై కేంద్రీకృతమైన స్వతంత్రంగా లిస్టు చేయబడిన సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ చర్యతో ప్రస్తుత విభిన్న వ్యవసాయ మరియు ప్రత్యేక రసాయన వేదికగా యుపిఎల్ కొనసాగుతుండగా, కొత్తగా ఏర్పడే యుపిఎల్ గ్లోబల్ సమగ్ర పంట సంరక్షణ వేదికగా రూపుదిద్దుకుంటుంది. ఈ పునర్వ్యవస్థీకరణతో షేర్‌హోల్డర్ల విలువ వెలికితీత, సమూహ నిర్మాణ సరళీకరణ, పరిశోధన-తయారీ-మార్కెట్ ప్రాప్తిలో సమన్వయం, మూలధన సమీకరణలో స్వతంత్రత మరియు దీర్ఘకాల వృద్ధికి వ్యూహాత్మక సౌలభ్యం లభించనున్నాయి. అవసరమైన నియంత్రణ సంస్థల మరియు వాటాదారుల అనుమతుల అనంతరం ఈ ప్రక్రియను 12 నుండి 15 నెలల్లో పూర్తి చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

## భారత్ స్టాక్ మార్కెట్ ఈ వారం మిశ్రమ ముద్ర




ఈ వారం భారత స్టాక్ మార్కెట్ సాధారణ ముద్రలో ముగిసింది. ప్రధాన సూచీలు – నిఫ్టీ 50 మరియు బీఎస్ఈ సెన్సెక్స్ – కొంచెం లాభంతో నిలిచాయి, వారానికి సుమారు శాతం పాయింట్ల పేరుకు చేరుకుని గొందుల వాతావరణాన్ని చూపించాయి, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగ షేర్లు శక్తివంతంగా పెరిగాయి. ఆర్థిక సంస్థల బలమైన డబ్బు ఉత్పత్తి మరియు ఆదాయం ఆశలు పెట్టుబడిదార్ల సానుభూతిని పెంచాయి, మార్కెట్‌లో కొంత విశ్రాంతి సూచనగా కనిపించింది. కానీ ఈ లాభం సంక్షిప్తంగా ఉన్నది – కొన్ని రోజులు భారీ అమ్మకాలు కూడా చోటు చేసుకున్నాయి. వీటిలో ఆర్థిక మార్కెట్ భావన, అంతర్జాతీయ అంగాల పరిస్థితులు, ముఖ్యంగా యూఎస్–ఇరాన్ మధ్య వాయిదాల ఉద్రిక్తతలు, సూచీలలో తిరిగి తరగింపులకు దారితీసినట్లు కనిపించింది. ఈ వారం మధ్యలో ఒక రోజు దేశీయ సూచీలు గణనీయంగా దిగిపోయి వచ్చిన లాభాలను కొంచెం వెనుకకు తీసుకువెళ్లాయి. విదేశీ పెట్టుబడిదారులు మార్కెట్‌కి కొంత మద్దతుగా మారుతున్నారు, మొదట ఇది గతంలో వందల కోట్ల రూపాయల రూపంలో బయటకు వచ్చింది. ఈ ఉదయం మాత్రమే వాళ్లు తిరిగి కొంత మొత్తం పెట్టుబడి పెట్టినట్లు సమాచారం, ఇది మార్కెట్‌లో కొంచెం ధైర్యాన్ని ఇచ్చింది. అలాగే కొంత దృష్టి పెట్టుబడిదారులు టెక్నాలజీ రంగం మీద ఉన్న ఆందోళనపైనే కేంద్రీకరించబడింది — ఈ రంగం శక్తి కోల్పోతున్నట్లు, అభివృద్ధికు సంబంధించిన అనిశ్చితి ఉన్నట్లు మార్కెట్‌లో భావించారు. మొత్తం దృష్టిలో, ఈ వారం భారత స్టాక్ మార్కెట్ ఒక మిశ్రమ ముద్రను చూపింది: ఒకవైపు బ్యాంకింగ్ మరియు కొంత సంప్రదాయ రంగాలు లాభాలను సాధించగా, మరోవైపు అంతర్జాతీయ పరిణామాలు, ఆరోపాల మార్పులు మరియు కొన్ని రంగాల్లో అశాంతి భావం కొనసాగింది. పెట్టుబడిదారులు ఆసక్తి, సహనం తో ముందుకు చూస్తున్నారు, కానీ సూచీకే ముందుకు వచ్చే రోజుల్లో ప్రపంచ పరిస్థితులు, కంపెనీల ఆదాయ ప్రకటనలు మరింత ప్రభావం చూపగలవు.

## ప్రయాణంలో నోటి పరిశుభ్రత కాపాడుకోండిలా




ప్రకారం, 40 శాతం కంటే ఎక్కువ మంది ప్రయాణంలో రోజుకు కనీసం ఒకస్సారైనా పళ్లు తోముకోవడం మానేస్తారని మరియు విమానాలలో నిర్జలీకరణం లాలాజల ఉత్పత్తి తగ్గడానికి దారితీస్తుందని, ఇది నోటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని పరిశోధనలో తేలిందని ఫ్లెక్సీ హెల్త్ డెంటిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా అన్నారు. ప్రయాణ సమయంలో ఆహారం, నీరు మరియు ఉష్ణోగ్రత అన్నీ కొత్తవి. ఆయుర్వేద మూలికలు ఈ మార్పులను ఎదుర్కోవడంలో ప్రభావవంతంగా ఉంటాయి. ఉదాహరణకు, పుదీనా సారం శ్వాసను తాజాగా చేస్తుంది, లవంగం నూనె యాంటీ బాక్టీరియల్ రక్షణను అందిస్తుంది మరియు కర్పూరం సున్నితత్వాన్ని నివారిస్తుంది. డాబర్ రెడ్ పేస్ట్ ఈ మూలికలన్నింటినీ కలిగి ఉంటుంది మరియు ఐడిఏ సీల్ ఆఫ్ యాక్సెప్టెన్స్‌తో వస్తుంది. ఈ పేస్ట్ ప్రయాణించేటప్పుడు నోటి సంరక్షణ కోసం సమ్మదగిన ఎంపిక అన్నారు. ప్రయాణించేటప్పుడు నోటి సంరక్షణ కోసం చాలా వస్తువులను ప్యాక్ చేయవలసిన అవసరం లేదు; కొన్ని స్మార్ట్ అలవాట్లను అలవరచుకోండి సాధారణ నోటి కిట్ తీసుకెళ్లండి.టి బ్రష్ చేయడం అందుబాటులో లేనప్పుడు, భోజనం తర్వాత శుభ్రం చేసుకోండి. ఫిజీ డ్రింక్స్ బదులుగా నీరు త్రాగండి. మీరు ఎంత అలసిపోయినా రాత్రిపూట బ్రష్ చేయడం మర్చిపోవద్దు. ఈ సాధారణ దశలు ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత నోటి సంరక్షణను సులభతరం

## ఓపెన్‌ఏఐ 2030 వరకు పెద్ద ఖర్చు లక్ష్యం

భారతీయ మార్కెట్‌తో సంబంధం లేకుండా, ఈ వార్త ప్రపంచంగా ఓపెన్‌ఏఐ సంస్థ ఆర్థిక మరియు లెక్కల ప్రణాళికలపై దృష్టి కేంద్రీకరిస్తుంది. ఓపెన్‌ఏఐ 2030 వరకు మొత్తం సుమారు ₹600 బిలియన్లను కంప్యూటింగ్ వ్యయాల కోసం కేటాయించాలని ప్లాన్ చేస్తోంది. ఈ వ్యయం సంస్థ యొక్క ప్రతిపాదిత ప్రాథమిక సార్వజనిక ఆఫర్ (ఐపిఓ)కు ముందు తన మౌలిక సదుపాయాలను పెంచడంలో, కొత్త మోడల్స్ తయారీ మరియు అభివృద్ధిలో ఉపయోగపడుతుంది. సంస్థ ఈ వ్యయం ద్వారా భవిష్యత్తులో ఒక ట్రిలియన్ డాలర్ల విలువ కలిగిన సంస్థగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2025 సంవత్సరానికి సంబంధించి, ఓపెన్‌ఏఐ యొక్క మొత్తం ఆదాయం ₹13 బిలియన్లుగా నమోదై, ప్రాజెక్ట్ చేసిన ₹10 బిలియన్ల కంటే ఎక్కువగా వచ్చింది. అలాగే, సంస్థ ఆ సంవత్సరంలో ఖర్చు ₹8 బిలియన్లుగా ఉండగా, ఇది లక్ష్యంగా పెట్టుకున్న ₹9 బిలియన్ల కంటే తక్కువగా ఉంది. ఈ విధంగా, ఓపెన్‌ఏఐ తన ఖర్చులు పై నియంత్రణ సాధిస్తూ, వ్యాపార ఆదాయాన్ని ఆశించిన స్థాయికి పెంచింది. ఈ విజయవంతమైన సంవత్సరపు గణాంకాలు పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచాయి మరియు సంస్థకు పెద్ద మొత్తంలో పెట్టుబడి సాధించడానికి దోహదపడాయి. ఎన్విడియా మరియు మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద సంస్థల పెట్టుబడులు, ఓపెన్‌ఏఐకు మరింత స్థిరత్వాన్ని ఇస్తున్నాయి. ఎన్విడియా ₹30 బిలియన్ల పెట్టుబడిని ఈ సంస్థలో పెట్టడానికి సన్నాహాలు చేస్తోంది. మొత్తం పెట్టుబడుల ధోరణి ద్వారా, ఓపెన్‌ఏఐ యొక్క ప్రైవేట్ మూలధన వృద్ధి రికార్డ్ స్థాయికి చేరే అవకాశముంది. సామ్ ఆల్ట్మన్ నేతృత్వంలోని సంస్థ ప్రస్తుతం ₹830 బిలియన్ల విలువ కలిగిన సంస్థగా అంచనా వేస్తోంది. ఈ పెట్టుబడులు కంపెనీ యొక్క విస్తృతమైన ఆర్థిక ప్రణాళికలను మరింత ముందుకు తీసుకెళ్తాయి. కంప్యూటింగ్ ఖర్చులు, మోడల్ నిర్వహణ, మరియు డేటా కేంద్రాల నిర్వహణపై ఎక్కువ ఖర్చులు వస్తున్నాయి. 2025లో మోడల్ నడుపుటలో ఖర్చులు నాలుగింతలు పెరిగాయి, దాంతో గరిష్ఠ లాభం సగటు 40% నుండి 33%కి తగ్గింది. కానీ ఈ ఖర్చులు సంస్థ యొక్క పెద్ద ప్రాజెక్టులు మరియు భవిష్యత్తు ఏఐ మోడల్ అభివృద్ధి కోసం అవసరమైనవి. 2030 వరకు మొత్తం ఆదాయం సుమారు ₹280 బిలియన్లకు చేరనుందని అంచనా, ఈ ఆదాయం కస్టమర్ మరియు ఎంటర్ప్రైజ్ విభాగాల్లో సుమారుగా సమానంగా విభజించబడుతుంది. ఈ ప్రణాళికల ద్వారా, ఓపెన్‌ఏఐ భవిష్యత్తులో ప్రపంచ ఏఐ పరిశ్రమలో శక్తివంతమైన స్థానం పొందాలని ఆశిస్తుంది.

## మైక్రోసాఫ్ట్ గేమింగ్ కొత్త సీఈఓగా ఆశా శర్మ




భారతీయ సంతతి టెక్ ఆశా శర్మ మైక్రోసాఫ్ట్ గేమింగ్ విభాగంలో సీఈఓగా నియమితురాలు అయ్యారు. ఫిల్ స్పెన్సర్ పదవీవిరమణ అనంతరం ఈ బాధ్యతలు ఆమెకు వచ్చాయి. గేమింగ్ విభాగంలో ఆదాయ వృద్ధి మందగించడం, కంటెంట్ పోటీ తీవ్రత వంటి సవాళ్లను ఆశా శర్మ ఎదుర్కోవాల్సి ఉంది. మైక్రోసాఫ్ట్‌లో చేరే ముందు, ఆశా శర్మ పలు అంతర్జాతీయ టెక్ కంపెనీలలో ఉన్నత స్థాయి పదవుల్లో పని చేశారు. గేమింగ్ సీఈఓగా బాధ్యతలు చేపట్టే ముందు, కృత్రిమ మేధ విభాగంలో సీనియర్ అధికారిగా విధులు నిర్వర్తించారు. మరోవైపు, సీనియర్ అధికారులలో మార్పులు కూడా చోటు చేసాయి, ముఖ్యంగా చీఫ్ కంటెంట్ ఆఫీసర్‌గా మాట్ బూటీక్ పదోన్నతి పొందింది. ఆశా శర్మ మిన్నెసోటా విశ్వవిద్యాలయం కార్ల్‌సన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి బిజినెస్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ పొందారు. ఆమె కెరీర్ ప్రారంభంలో మైక్రోసాఫ్ట్‌లో మార్కెటింగ్ విభాగంలో పనిచేశారు, 2013లో సంస్థను విడిచారు. తరువాత పలు అంతర్జాతీయ టెక్ సంస్థల్లో ఉన్నత స్థానాల్లో పనిచేశారు. రెండేళ్ల క్రితం మైక్రోసాఫ్ట్ కోర్ ఏఐ విభాగంలో ఉ స్తూత్రీకరిగా తిరిగి చేరారు. ఇప్పుడు గేమింగ్ విభాగం నేతృత్వం చేపట్టిన ఆశా శర్మ మైక్రోసాఫ్ట్ ఎక్స్‌బాక్స్, గేమ్ స్టూడియోలు, సేవలు, మరియు మార్కెట్ పోటీని సమర్థవంతంగా నిర్వహించాలి.మైక్రోసాఫ్ట్ గేమింగ్‌లో ఆశా శర్మ కొత్త సీఈఓగా చేరడం, భారతీయ టెక్ ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గేమింగ్ రంగంలో కంపెనీ ముందున్న సవాళ్లను అధిగమించేందుకు ఆమె వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇలోగా, ప్రపంచ మార్కెట్‌లో గేమింగ్ కంటెంట్ కోసం పోటీ అత్యంత తీక్షణంగా ఉండగా, వినియోగదారుల అభిరుచులు వేగంగా మారుతున్నాయని పరిశీలకులు చెప్తున్నారు.ఆశా శర్మ నాయకత్వంలో మైక్రోసాఫ్ట్ గేమింగ్ కొత్త శీర్షికలు, ప్రాంచైజీలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను విస్తరించడంలో దృష్టి పెట్టే అవకాశం ఉంది. ఆమె కృత్రిమ మేధ విభాగంలో పని చేసిన అనుభవం, గేమింగ్‌లో ఆధునిక సాంకేతికతలను వినియోగించడంలో కంపెనీకి మద్దతు ఇవ్వనుంది. అంతేకాక, ఆమె సీనియర్ టీమ్‌లో మార్పులు చేయడం, గేమ్ స్టూడియోలు, అభివృద్ధి ప్రాజెక్టుల పర్యవేక్షణలో సమర్థతను పెంచే అవకాశాన్ని కలిగిస్తుంది. మార్కెట్‌లో నూతన ట్రెండ్స్, వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకోవడం ద్వారా, మైక్రోసాఫ్ట్ గేమింగ్ వృద్ధి దిశలో కొనసాగగలదు. భారతీయ సాంకేతిక నైపుణ్యం, అంతర్జాతీయ అనుభవం కలిగిన ఆశా శర్మ నాయకత్వం, గేమింగ్ పరిశ్రమలో సంస్థ స్థిరత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించగలదు. ఈ నిర్ణయం, భారతీయ టెక్ నిపుణుల సామర్థ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తించినందని పరిశీలకులు భావిస్తున్నారు.

## జాతీయ రహదారుల టోల్ చెల్లింపులు పూర్తిగా డిజిటల్



జాతీయ రహదారుల వద్ద టోల్ ఫీజుల వసూలు పూర్తి డిజిటల్ రూపంలో మాత్రమే జరిగే విధంగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 1 నుంచి నగదు చెల్లింపులను పూర్తిగా నిలిపివేసి, ఫాస్ట్‌ట్యాగ్ లేదా యూపీఐ ద్వారా మాత్రమే టోల్ వసూలు చేయాలని భావిస్తోంది. ఈ చర్యతో టోల్ ఎకోసిస్టమ్ పూర్తిగా సాంకేతిక ఆధారితంగా మార్చే లక్ష్యాన్ని ఎన్‌హెచ్‌ఏఐ పెట్టుకుంది.ప్రస్తుతం టోల్ చెల్లింపుల్లో ఎక్కువగా ఫాస్ట్‌ట్యాగ్ ద్వారా జరుగుతున్నాయి. గణాంకాల ప్రకారం, దాదాపు 98 శాతం పేమెంట్లు ఫాస్ట్‌ట్యాగ్ ద్వారా జరుగుతున్నాయి. కానీ కొన్ని వాహనదారులు ఫాస్ట్‌ట్యాగ్ లేకపోవడం లేదా పనిచేయకపోవడం వంటి కారణాలతో టోల్ చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయి. ఈ కారణంగా, నగదు వసూలు సమయంలో ఇబ్బందులు, ద్వంద్వ ఫీజుల సమస్యలు ఎదురవుతున్నాయి. యూపీఐ ఆప్షన్ ద్వారా చెల్లింపులు చేసే వాహనదారులకు 1.25 రెట్లు ఫీజు వసూలు చేస్తారు. ఈ విధానం, నగదు లావాదేవీలను పూర్తిగా నిలిపివేయడానికి, వాహనదారులను డిజిటల్ చెల్లింపుల వైపు ప్రేరేపించడానికి ఉపయోగపడుతుంది. ఎన్‌హెచ్‌ఏఐ ఈ మార్పుతో రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రయాణ సమయాన్ని ఆదా చేయడం, వసూలు ప్రక్రియలో పారదర్శకత పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలో జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై మొత్తం 1150 టోల్ ప్లాజాలు ఉన్నాయి. అన్ని ప్లాజాలలో డిజిటల్ చెల్లింపులను అమలు చేయడం, వాహనదారుల కోసం సౌకర్యాన్ని పెంచుతుంది. తద్వారా, రోడ్లపై వాహనాల ప్రవాహం సులభతరం అవుతుంది, మరియు దేశంలోని రహదారుల నిర్వహణ సాంకేతిక ఆధారిత దిశగా మరింత సమర్థవంతంగా మారుతుంది.

## 86 దేశాలు సంతకాలు చేసిన భారత్ ఏఐ తీర్మానం



ఢిల్లీలో నిర్వహించిన 'ఇండియా–ఏఐ ఇంపాక్ట్ సదస్సు' విజయవంతంగా ముగియిందని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ సదస్సులో రూపొందిన తీర్మానంపై 86 దేశాలు మరియు రెండు అంతర్జాతీయ సంస్థలు సంతకం చేసినట్లు ఆయన చెప్పారు. అమెరికా, బ్రిటన్, కెనడా, చైనా, డెన్మార్క్, జర్మనీ వంటి ప్రధాన దేశాలు ఈ తీర్మానానికి మద్దతు అందించినట్లు వెల్లడించారు. సదస్సు ద్వారా ప్రధానమంత్రి మోదీ ప్రతిపాదించిన ఏఐ దార్శనికత ప్రపంచం ఆమోదించిందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. "అందరికీ సంక్షేమం.. అందరికీ ఆనందం" అనే సూత్రాలను ఈ దార్శనికత సమర్థిస్తుందని చెప్పారు. ఏఐ సౌకర్యాలు, సేవలు, సాంకేతికత ప్రతి ఒక్కరికి చేరేలా కృత్రిమ మేధ వనరులను అందుబాటులో ఉంచడానికి ప్రపంచ దేశాలు అంగీకరించాయి. ఈ సదస్సులో ఆర్థిక వృద్ధి, సమాజ హితాన్ని సమతుల్యంగా కాపాడే విధానం కూడా ప్రధానంగా చర్చించబడింది. మౌలిక సదుపాయాల రంగంలో 250 బిలియన్ డాలర్లు, డీప్‌టెక్ రంగంలో 20 బిలియన్ డాలర్ల పైగా పెట్టుబడులకు హామీలు ఇచ్చినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ పెట్టుబడులు, భారతీయ సాంకేతిక రంగానికి మరియు అంతర్జాతీయ స్థాయిలో సానుకూల ప్రభావాన్ని కలిగిస్తాయి. సదస్సుకు 5 లక్షల మందికిపైగా సందర్శకులు పాల్గొని, భారత్ ఏఐ రంగంలో పోషిస్తున్న కీలక పాత్రను ప్రపంచానికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా భారత దేశం డిజిటల్ సాంకేతికత మరియు కృత్రిమ మేధ అభివృద్ధిలో ముందుచూపుండే దేశంగా నిలిచే అవకాశం పెరిగిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సదస్సులో భారతదేశం ఏఐ వ్యూహాలపై చేసిన ప్రగతిని ప్రపంచానికి చర్చించే వేదికగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విధానాలు, పెట్టుబడుల ప్రోత్సాహకాలు, నూతన సాంకేతికతల అభివృద్ధి ప్రపంచ దేశాల పరిశీలకుల మద్దతును పొందాయి. ఈ విధంగా, భారత్ ఏఐ పరిశ్రమలో గ్లోబల్ నాయకత్వానికి దిశానిర్దేశం పొందినట్లు చెప్పవచ్చు. సదస్సులో చర్చించిన ప్రధాన అంశాల్లో ఒకటి ఏఐ సాంకేతికతలో సామాజిక, ఆర్థిక సమానత్వం ఉంది. ఏఐ ద్వారా ప్రతి వ్యక్తికి విద్య, ఆరోగ్యం, ఆర్థిక సేవలు అందించగలిగే మార్గాలు ఉంటాయని, ఈ సిద్ధాంతం అన్ని దేశాలు అంగీకరించాయని మంత్రి తెలిపారు. దీని ద్వారా కృత్రిమ మేధ సాధనాలు సామాజిక సంక్షేమానికి కట్టుబడే విధంగా రూపకల్పన చేయబడతాయి.

## ఎంబ్రేర్ సి-390 మిలీనియం లోకలైజేషన్ ఎంఆర్ఓ



భారతదేశంలో ఎంబ్రేర్ మరియు మహీంద్రా గ్రూప్ సి-390 మిలీనియం యుటిలిటీ మల్టీ-మిషన్ రక్షణ విమానానికి స్థానిక మరమ్మత్తు, నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించనున్నట్లు ప్రకటించాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా భారత వాయుసేనకు మధ్యస్థ రవాణా విమాన అవసరాలను తీర్చే విధంగా విమానాల పూర్తి స్థాయి మద్దతు, నిర్వహణ, శిక్షణ మరియు స్థానిక ఉత్పత్తి సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తుంది. మొదటగా, ఈ కేంద్రం భారతీయ కంపెనీలను ఎంబ్రేర్ అంతర్జాతీయ సరఫరా శ్రేణిలోకి చేర్చే అవకాశం కల్పిస్తుంది మరియు అత్యధిక నైపుణ్య ఉద్యోగాలను సృష్టించనుంది, 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలను ముందుకు నెట్టుతుంది.

## మెడికాబజార్ బిలియన్ డాలర్ లక్ష్యం



మెడికాబజార్ తన వ్యూహాత్మక తిరిగి ప్రారంభం తర్వాత భారతదేశంలో ఆరోగ్య పరిశ్రమలో బిలియన్ డాలర్ కంపెనీగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్రూప్ సీఈఓ దినేష్ లోధా నేతృత్వంలో, కంపెనీ డిజిటల్ ప్లాట్‌ఫామ్, సరఫరా నెట్వర్క్ మరియు ప్రత్యేక తయారీదారు భాగస్వామ్యాల ద్వారా నిరంతర వృద్ధి సాధిస్తు, ఆర్థిక స్థిరత్వాన్ని పునరుద్ధరించింది. ప్రస్తుతానికి ₹50 మిలియన్ల కొత్త పెట్టుబడిని సేకరించడానికి ప్రయత్నిస్తూ, కంపెనీ భారతీయ ఆరోగ్య సరఫరా వ్యవస్థలో విస్తృత వినియోగం, ఆత్యాధునిక సాంకేతికత, మరియు విభాగ నేతృత్వం కోసం దృష్టి సారిస్తోంది.

## భారత్ ఫోర్జ్ & వివిడిఎన్: సాంకేతిక భాగస్వామ్యం



భారత్ ఫోర్జ్ మరియు వివిడిఎన్ టెక్నాలజీస్ ఆటోమోటివ్, రక్షణ మరియు డేటా కేంద్ర రంగాలలో రాబోయే తరం సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి మౌలిక ఒప్పందం పై సంతకం చేశాయి. ఈ భాగస్వామ్యం ఇంజనీరింగ్, ఖచ్చితత్వ తయారీ, సాఫ్ట్‌వేర్ మరియు సిస్టమ్ ఇంటిగ్రేషన్ శక్తులను మిళితం చేసి, వృద్ధి చెందుతున్న పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఆధునాతన, పెద్ద ప్రభావం కలిగిన పరిష్కారాలను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. భాగస్వామ్య ద్వారా రెండు కంపెనీలు కొత్త సాంకేతికతను వేగంగా అభివృద్ధి చేసుకుని, దీర్ఘకాలిక విలువ సృష్టి, విస్తృత మార్కెట్ ప్రవేశం మరియు నాణ్యతపై దృష్టి సారించాయి.

## ఎల్ అండ్ టి -ఎన్విడియా భారత ఏఐ పరిశ్రమ



లార్సెన్ & టూబ్రో మరియు ఎన్విడియా భారతదేశంలో గిగావాట్ స్థాయి ఏఐ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి భాగస్వామ్యం చేశాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా దేశీయ అవసరాలు, గ్లోబల్ క్లౌడ్ సర్వీసులు మరియు సంస్థల కోసం సార్వభౌమాత్మక ఏఐ మౌలికసదుపాయాలను అభివృద్ధి చేస్తూ, భవిష్యత్తు తరం ఏఐ వర్క్‌లోడ్ల సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యాన్ని సృష్టిస్తుంది. ఎల్ అండ్ టీ యొక్క ఇంజనీరింగ్, మౌలిక నిర్మాణ నైపుణ్యాలు ఎన్విడియా యొక్క ఏఐ వేదికలతో సమన్వయం అవ్వడం ద్వారా, పరిశ్రమ, ఆరోగ్య, ఆర్థిక సేవలు మరియు ఇతర రంగాల్లో ఏఐ సేవలను విస్తరించడానికి మరియు భారతదేశాన్ని గ్లోబల్ ఏఐ కేంద్రంగా స్థాపించడానికి దోహదపడుతుంది.


## స్వదేశీ కృత్రిమ మేధస్సుతో భారత చెల్లింపులు

భారతదేశం యొక్క జాతీయ చెల్లింపు సంస్థ కృత్రిమ మేధస్సు రంగంలో ముందడుగు వేసింది. ఈ భాగస్వామ్యం ద్వారా, దేశీయ చెల్లింపు వ్యవస్థలకు ప్రత్యేకమైన స్వదేశీ కృత్రిమ మేధస్సు మోడళ్లను రూపొందించడానికి, వ్యాప్త సమయ చెల్లింపులు, డేటా భద్రత మరియు వినియోగదారుల సమస్య పరిష్కారాన్ని మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటుంది. ఇందులో, ఉపయోగకరమైన అనువర్తనాలు, భాషలలో విస్తరణ మరియు ఆపరేషన్ సామర్థ్యాన్ని పెంచే విధానాలు ఉంటాయి. దీని ద్వారా బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలు మరియు ఇతర వ్యవస్థ భాగస్వాములు సురక్షితంగా, న్యాయపూరితం మరియు బాధ్యతగా కొత్త సాంకేతికతను వినియోగించగలుగుతారు.

## గోల్డ్ రుణ సేవల విస్తరణ భారత్‌లో ఇండస్‌ఇండ్ బ్యాంక్

ఇండస్‌ఇండ్ బ్యాంక్ తన గోల్డ్ రుణ సేవలను 245 కొత్త శాఖలతో విస్తరించి, భారతలో మొత్తం 500 శాఖలలో అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ విస్తరణ ద్వారా బంగారం హామీపై క్లిష్టంగా కేటాయించే వేగవంతమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతా ప్రమాణాలతో కూడిన రుణాలను పెద్ద నగరాలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారులు పొందగలుగుతారు. ప్రతి శాఖలో ప్రత్యేక గోల్డ్ రుణ డెస్క్ ఏర్పాటు చేయడం ద్వారా వ్యక్తిగత సేవను మెరుగుపరిచి, మరియు బంగారం భద్రతను కాపాడి కంప్యూటర్ నిర్వహించడం ద్వారా సురక్షిత రుణ అనుభవాన్ని నిర్ధారించబడుతుంది. ఈ వ్యూహం చిన్న వ్యాపారాలు, వ్యవసాయ-సంబంధిత వినియోగదారులు మరియు కుటుంబాలకు ఆర్థికంగా స్వయంపోషణ ఎదగడానికి మరియు నమ్మకమైన రుణ పరిష్కారాలను పొందడానికి సాయపడుతుంది.

## అమెరికా సుప్రీంకోర్టు తీర్పు భారత్ సుంకాల్లో మార్పు



అమెరికా అధ్యక్షుడు విధించిన పూర్వ టారిఫ్‌లను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ తీర్పు నేపథ్యంలో, భారత్ సహా అనేక దేశాలతో ఉన్న వాణిజ్య ఒప్పందాల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వైట్‌హౌస్ ప్రకారం, అన్ని దేశాలపై ఇప్పుడు 10 శాతం సుంకాల అమల్లో ఉంటాయి.గతంలో భారత్ పై 50 శాతం సుంకాలు విధించబడ్డాయి. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత, రష్యా చమురు కొనుగోళ్ల కారణంగా అదనంగా సుంకాలు పెరగడంతో మొత్తం 50 శాతం చేరింది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు జరిగి మధ్యంతర ఒప్పందానికి దారితీశాయి.

సుప్రీంకోర్టు తీర్పుతో 18 శాతం సుంకాలు రద్దు అవుతూ, తాజా నిర్ణయం ప్రకారం 10 శాతం సుంకాలు అమల్లో ఉంటాయి. ఈ సుంకాలు 150 రోజుల పాటు కొనసాగుతాయి, తరువాత చట్టపరమైన మార్గాల్లో సుంకాల రేట్లను మార్చే అవకాశం ఉంది.

ఇతర దేశాల విషయంలో కూడా మార్పులు జరుగుతాయి. స్విట్జర్లాండ్, దక్షిణ కొరియా, ఐరోపా సమాఖ్య, జపాన్, లిచెన్‌స్టైన్ 15 శాతం సుంకాల నుండి 10 శాతానికి తగ్గుతాయి. వియత్నాం 20 శాతం నుండి 10 శాతం సుంకాల వరకు తగ్గింపు ఉంటుంది, దీనితో అంతర్జాతీయ వాణిజ్య పరిమాణాలు ప్రభావితం అవుతాయి.తాజా నిర్ణయం భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాలపై కొత్త ప్రభావం చూపనుంది. 10 శాతం సుంకాల విధించబడటం వల్ల కొన్ని ఉత్పత్తుల దిగుమతి ఖర్చులు తగ్గుతాయి. ఇది భారత వ్యాపార సంస్థలకు తాత్కాలిక ఊరటగా ఉంటుంది, అయితే దీని ద్వారా ఆర్థిక వ్యూహాలు, సరఫరా గొలుసుల ప్రణాళికలు మళ్లీ సమీక్ష అవసరం అవుతుంది.

ట్రంప్ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తద్వారా, టారిఫ్‌లను మరింత పెంచే లేదా కొనసాగించే చట్టపరమైన మార్గాలను పరిశీలించాలని ఆలోచనలో ఉంది. ఇది భవిష్యత్తులో భారత-అమెరికా వాణిజ్య ఒప్పందాలపై అనిశ్చితి సృష్టించవచ్చు.

ఈ మార్పులు ఇతర దేశాలపై కూడా ఆర్థిక ప్రభావాలను చూపుతాయి. అమెరికా, స్విట్జర్లాండ్, దక్షిణ కొరియా, ఐరోపా, జపాన్, వియత్నాం వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాల పునర్వ్యవస్థీకరణ ద్వారా, అంతర్జాతీయ సరఫరా గొలుసులలో మార్పులు వస్తాయి. కొన్ని కంపెనీలు వాణిజ్య వ్యూహాలను కొత్త పరిస్థితులకు అనుగుణంగా సవరించుకోవాల్సి ఉంటుంది.సాధారణ ప్రజల దృష్టికోణంలో, అమెరికా నుండి దిగుమతి వస్తువుల ధరలు తగ్గితే వినియోగదారుల లాభం. అయితే దీని ప్రభావం కొంతకాలం మాత్రమే ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. వ్యాపారాలు, దిగుమతి సంస్థలు దీన్ని పరిశీలించి, భవిష్యత్తులో ఎటువంటి మార్పులు రావచ్చో ముందస్తు ప్రణాళికలు రూపొందించాలి.

భారత ప్రభుత్వం కూడా ఈ పరిస్థితిని పరిగణలోకి తీసుకుంటోంది. అమెరికా-భారత్ వాణిజ్య పరిమాణాలను పెంచడం, టారిఫ్ ప్రభావాన్ని తగ్గించడం కోసం వ్యూహాత్మక చర్చలు కొనసాగుతున్నాయి. దీని ద్వారా దేశీయ పరిశ్రమలకు మద్దతు మరియు వ్యాపార వాతావరణం మెరుగుపడనుంది. భవిష్యత్తులో, ఈ నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్య చర్చలు, దేశాల మధ్య ఒప్పందాలపై కీలక ప్రభావం చూపవచ్చు. దీని వల్ల భారత వ్యాపారాలు, దిగుమతి-ఎగుమతి సంస్థలు, అలాగే వస్తువుల మార్పులకు తక్షణ అనుకూలించాల్సి వస్తుంది.




# భారత్-బ్రెజిల్ కలిస్తే గ్లోబల్ సౌత్ మరింత బలోపేతం

### భారత్ పర్యటనలో బ్రెజిల్ అధ్యక్షుడు లులా ద సిల్వా- రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం
### - గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో పాల్గొన్న లులాకు మోదీ కృతజ్ఞతలు



న్యూఢిల్లీ : అంతర్జాతీయ వేదికపై భారత్, బ్రెజిల్ దేశాలు కలిసి పనిచేస్తే 'గ్లోబల్ సౌత్' స్వరం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్, బ్రెజిల్ దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రానున్న రోజుల్లో భారీగా పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఈ వాణిజ్యాన్ని ఏకంగా 20 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భారత పర్యటనలో ఉన్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వాతో ప్రధాని మోదీ శనివారం ఢిల్లీ సమావేశమయ్యారు. ఇరువురి నేతల మధ్య కీలక ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భవిష్యత్ కోసం డిజిటల్ పార్ట్‌నర్‌షిప్, రేర్‌ఎర్త్ అండ్ క్రిటికల్ మినరల్స్, స్టీల్ సరఫరా గొలుసులో మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారానికి సంబంధించి మూడు ఒప్పందాలపై వారిద్దరు సంతకాలు చేశారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

లులా ద సిల్వా రాక పట్ల ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. "అధ్యక్షుడు లులాకు, ఆయనతో వచ్చిన ప్రతినిధుల బృందానికి స్వాగతం పలకడం చాలా ఆనందంగా ఉంది" అని మోదీ అన్నారు. లులా దార్శనికత, నాయకత్వంలో ఇరు దేశాల సంబంధాలు ఎంతో బలపడ్డాయని కొనియాడారు. గత కొన్నేళ్లలో లులాను తాను పలుమార్లు కలిశానని మోదీ గుర్తు చేసుకున్నారు. ప్రతి కలయికలోనూ భారత్‌పై ఆయనకు ఉన్న నమ్మకం, గొప్ప స్నేహభావం తనకు కనిపించాయన్నారు. ప్రస్తుతం భారత్‌లో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో లులా పాల్గొన్నారు. దీనిపై ప్రధాని మోదీ ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. లులా పర్యటన ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త శక్తిని ఇచ్చిందని మోదీ వ్యాఖ్యానించారు.

**టెక్నాలజీ అనుసంధానం**

లాటిన్ అమెరికా దేశాల్లో భారత్‌కు బ్రెజిల్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ఈ విషయాన్ని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాబోయే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 20 బిలియన్ డాలర్లకు పెంచాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. ఈ వాణిజ్యం కేవలం ఒక అంకె మాత్రమే కాదని ఆయన అన్నారు. ఇది రెండు దేశాల మధ్య ఉన్న నమ్మకానికి, మైత్రికి ప్రతీక అని అభివర్ణించారు. బ్రెజిల్‌లో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ఏర్పాటు చేయనున్నారు.

దీనిపై భారత్ ఎంతో ఉత్సాహంగా, చురుగ్గా పనిచేస్తోందని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. దీనితో పాటు మరికొన్ని కీలక ఆధునిక రంగాలపై ఇరు దేశాలు దృష్టి పెట్టాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సూపర్ కంప్యూటర్లు, సెమీకండక్టర్లు, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీల్లో సహకారాన్ని మరింతగా పెంచుకోనున్నారు. సాంకేతికత అందరికీ అందుబాటులో ఉండాలని ఇరు దేశాలు బలంగా నమ్ముతున్నాయి. ఆ సాంకేతికత ఉమ్మడి ప్రగతికి వారధిలా మారాలని నేతలు ఆకాంక్షించారు.

**అత్యున్నత శక్తుల కలయిక**

సంయుక్త ప్రెస్‌మీట్‌లో బ్రెజిల్ అధ్యక్షుడు లులా ద సిల్వా మాట్లాడుతూ, "నా ప్రియ మిత్రుడు మోదీని మళ్లీ కలవడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ గొప్ప దేశానికి రావడం నాకు ఇది ఆరోసారి. ఇక్కడ నాకు దక్కిన గౌరవానికి అమితంగా సంతోషిస్తున్నాను. భారత్, బ్రెజిల్ దేశాల భేటీ సాధారణమైనది కాదు. ఇదొక అత్యున్నత శక్తుల కలయిక. మనం గ్లోబల్ సౌత్‌లో కేవలం రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు మాత్రమే కాదు. ఒకటి 'డిజిటల్ సూపర్ పవర్' (భారత్), ఇంకోటి 'పునరుత్పాదక ఇంధన సూపర్ పవర్' (బ్రెజిల్). మన రెండు దేశాలు అపారమైన జీవ, సాంస్కృతిక వైవిధ్యానికి కేంద్రాలు. ప్రపంచ శాంతిని, బహుపాక్షిక విధానాలను రెండు దేశాలు బలంగా విశ్వసిస్తాయి" అని లులా పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న సమన్వయం, పరస్పర విశ్వాసానికి ఈ పర్యటనలు అద్దం పడుతున్నాయని ఆయన అన్నారు. మారుతున్న భౌగోళిక రాజకీయాల నేపథ్యంలో భారత్, బ్రెజిల్ పాత్ర చాలా కీలకమని లులా స్పష్టం చేశారు. "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అస్థిరమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి సమయంలో రెండు దేశాలు వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకోవాలి. ఐక్యరాజ్యసమితి, డబ్ల్యూటీవో, జీ20 వంటి అంతర్జాతీయ వేదికలపై భారత్, బ్రెజిల్ గొంతుకలు ఎంతో కీలకం. అంతర్జాతీయ చట్టాలకు లోబడి, మరింత న్యాయబద్ధమైన, శాంతియుతమైన బహుపాక్షిక ప్రపంచాన్ని నిర్మించడంలో మనమే ప్రధాన భాగస్వాములం" అని ఆయన ఉద్ఘాటించారు.



# నేడు యుపిలో ప్రధాని పర్యటన

### దేశంలోనే తొలి హై స్పీడ్ మెట్రో ట్రైన్ ప్రారంభం- రూ. 12,930 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆరంభం
### ఢిల్లీ-మీరట్ నమో భారత్ ఆర్ ఆర్ టీఎస్ కారిడార్‌కు శ్రీకారం

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 12:30 గంటలకు, శతాబ్ది నగర్ నమో భారత్ స్టేషన్‌లో మెట్రో సేవలను ఆయన ప్రారంభించనున్నారు. అక్కడి నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు ఆయన మెట్రోలో ప్రయాణం చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు, మీరట్‌లో దాదాపు రూ.12,930 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించి, జాతికి అంకితం చేయనున్నారు.

**82 కిలోమీటర్ల ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్**

మీరట్ మెట్రో దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా ఉండనుంది. దీని గరిష్ట వేగం గంటకు 120 కిలోమీటర్లు. ఈ మెట్రో మొత్తం ప్రాంతాన్ని కేవలం 30 నిమిషాల్లో పూర్తి చేస్తుంది. 82 కిలోమీటర్ల ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్‌ను ప్రధాని మోదీ ఆదివారం జాతికి అంకితం చేయనున్నారు. భారత తొలి నమో భారత్ ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్‌ఆర్‌టీఎస్)లోని మిగిలిన సెక్షన్లనూ మోదీ ప్రారంభిస్తారు. ఇందులో ఢిల్లీలోని సరాయ్ కాలే ఖాన్, న్యూ అశోక్ నగర్ మధ్య 5 కిలోమీటర్ల సెక్షన్, ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ సౌత్, మోదీపురం మధ్య 21 కిలోమీటర్ల సెక్షన్లు ఉన్నాయి.

గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా భారత తొలి నమో భారత్ ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థను రూపొందించారు. ఇది సాహిబాబాద్, ఘజియాబాద్, మోదీనగర్, మీరట్ వంటి ప్రధాన కేంద్రాలను వేగవంతమైన వ్యవస్థ ద్వారా ఢిల్లీతో అనుసంధానిస్తుంది. ఈ కారిడార్ ప్రారంభ స్టేషన్ సరాయ్ కాలే ఖాన్‌గా ఉంది. నాలుగు నమో భారత్ స్టేషన్లలో ఇది ఒకటి. ఇది వ్యూహాత్మకంగా ఒక ప్రధాన మల్టీ-మోడల్ హబ్‌గా ఉంది. హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్, ఢిల్లీ మెట్రో పింక్ లైన్, వీర్ హకీకత్ రాయ్ ఐఎస్‌బీటీ, రింగ్ రోడ్లను ఇది అనుసంధానిస్తుంది.

మీరట్ సౌత్-మోదీపురం మధ్య మీరట్ మెట్రో రైలు సేవలనూ మోదీ ప్రారంభిస్తారు. నమో భారత్, మీరట్ మెట్రోలను ఒకే మౌలిక సదుపాయాలతో అనుసంధానించడం వల్ల హై-స్పీడ్ ఇంటర్‌సిటీ ప్రయాణం, వేగవంతమైన ఇంట్రా-సిటీ రవాణా ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. దేశంలో పట్టణ, ప్రాంతీయ సమీకృత రవాణాలో సరికొత్త ప్రమాణాలను ఇది నిర్దేశిస్తుంది.

ఈ మెట్రో అందుబాటులోకి రావడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ రద్దీని తగ్గుతుంది తద్వారా వాహనాల నుంచి వెలువడే కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయి. ఇది పౌరుల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరిచే, పట్టణ రవాణా వ్యవస్థను మలుపుతిప్పే ప్రాజెక్టుగా మారనుంది. సజావైన, సమర్థమైన, ఆధునిక, సుస్థిర ప్రజా రవాణా వ్యవస్థలను ఏర్పాటు చేయాలనే ప్రధానమంత్రి దార్శనికతకు ఈ ప్రాజెక్టులు మరింత ఊతం ఇవ్వనున్నాయి.

# మోదీ చేసిన ద్రోహం బయటపడింది

### అగ్రరాజ్యానికి పూర్తిగా సరెండర్ అయిపోయారు-మోదీ సర్కార్ది 'క్లూలెస్ విదేశాంగ విధానం'
### కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే - రాహుల్ గాంధీల విమర్శ



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గ్లోబల్ టారిఫ్లను యూఎస్ సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోదీపై విరుచుకుపడ్డారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో, మోదీ దేశానికి చేసిన ద్రోహం బయపడిందని వ్యాఖ్యానించారు. భారత్-యూఎస్ డీల్ విషయంలో మోదీ పూర్తిగా రాజీపడ్డారని ఆరోపించారు. మరోవైపు, ప్రధాని మోదీ తన ఇమేజ్ను కాపాడుకునే ఆరాటంలో మన దేశాన్ని అమెరికాకు అప్పగించారని కాంగ్రెస్ విమర్శించింది.

"ప్రధాని మోదీ రాజీ పడ్డారు. ఆయన చేసిన ద్రోహం ఇప్పుడు బయటపడింది. ఆయన తిరిగి చర్చలు జరపలేరు. ఒకవేళ చేసినా ఆయన మళ్లీ లొంగిపోతారు." అని - రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత ఎక్స్ పోస్ట్ చేసారు.

**ఏకపక్షంగా లొంగిపోయారు!**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ సర్కార్పై శనివారం విమర్శలు గుప్పించారు. భారత్-యూఎస్ ట్రేడ్ డీల్ అనేది మోదీ ప్రభుత్వం 'దిక్కుతోచని విదేశాంగ విధానమా?', లేదా అమెరికా ముందు 'ఏకపక్షంగా లొంగిపోవడమా?' అని ప్రశ్నించారు.

అమెరికా సుప్రీంకోర్టు తీర్పు వెలువడే వరకు వేచి చూడకుండా, మోదీ ప్రభుత్వం ఎందుకు అంత హడావుడిగా ఈ 'ట్రాప్ డీల్'లోకి దూకిందని, ఎక్స్ వేదికగా ఖర్గే ప్రశ్నించారు. ఈ ట్రేడ్ డీల్ వల్ల భారత్ భారీగా రాయితీలు కోల్పోయిందని ఆయన ఆరోపించారు.

"ఈ వాణిజ్య ఒప్పందం ద్వారా అమెరికన్ ఉత్పత్తులపై సున్నా సుంకాలు విధించారు. తద్వారా భారత వ్యవసాయ మార్కెట్ను అమెరికా వస్తువుల కోసం తెరిచారు. అంతేకాదు, వచ్చే ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్ల విలువైన యూఎస్ వస్తువులను దిగుమతి చేసుకునే ప్రణాళిక మన దేశ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగిస్తాయి. ఇక రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేయాలనే నిబంధన వల్ల భారత ఇంధన భద్రతను దెబ్బతీస్తుంది" అని మల్లికార్జున ఖర్గే విమర్శించారు. డిజిటల్ రంగంలో అమెరికాకు అనేక పన్ను రాయితీలు కల్పించడాన్ని ఆయన తప్పుపట్టారు.

**మోదీకి సూటి ప్రశ్న**

"భారత జాతీయ ప్రయోజనాలను, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని పణంగా పెట్టమని మీపై ఎవరు ఒత్తిడి తెచ్చారు? అది ఎప్స్టీన్ ఫైల్స్ ప్రభావమా?" అని మల్లికార్జున ఖర్గే నిలదీశారు. 140 కోట్ల భారతీయుల ఆత్మగౌరవాన్ని, రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారుల ప్రయోజనాలకు కాపాడే విధంగా న్యాయపరమైన వాణిజ్య ఒప్పందాన్ని ప్రభుత్వం కుదుర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

**కాస్త వేచి ఉండాల్సింది!**

"మోదీ తన బలహీనమైన ప్రతిష్ఠను కాపాడుకోవడానికి తొందరపడకుండా, మరో 18 రోజులు వేచి ఉండాల్సింది. అప్పుడు భారత రైతులు ఈ బాధల నుంచి తప్పించుకునేవారు" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. అంతేకాదు ఆయన పలు ప్రశ్నలు కూడా సంధించారు.

"(i)అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తరువాత కూడా, ట్రంప్ తనకు మోదీ గొప్ప స్నేహితుడని, (ii) వాణిజ్య ఒప్పందం కొనసాగుతుందని ప్రకటించారు. (iii) 2025 మే 10న జరిగిన ఆపరేషన్ సిందూర్ను తాను టారిఫ్లు విధిస్తానని బెదిరించి ఆపినట్లు ట్రంప్ స్వయంగా చెప్పారు." లోక్సభలో వీటిపై చర్చ జరుగుతుందనే భయంతో, ఆ చర్చను దారి మళ్లించడానికి ఫిబ్రవరి 2 రాత్రి మోదీ హడావుడిగా ట్రంప్తో ఈ ట్రేడ్ డీల్ ప్రకటన చేయించారు" అని జైరాం రమేశ్ అన్నారు.

**మళ్లీ 10 శాతం సుంకాలేంటి?**

అమెరికా సుప్రీంకోర్టు ప్రెసిడెన్షియల్ అధికారాలను (ఐఈఈపీఏ) కొట్టివేసినా, ట్రంప్ మళ్లీ 10 శాతం అదనపు సుంకాలు విధించడంపై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రణదీప్ సుర్జేవాలా మండిపడ్డారు. "ఈ ఏకపక్ష ఒప్పందం నుంచి బయటపడే ధైర్యం మోదీ ప్రభుత్వానికి ఉందా? దేశ ఇంధన భద్రత కోసం రష్యా, ఇరాన్ నుంచి చౌకగా ముడి చమురు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుందా? వచ్చే ఐదేళ్లలో రూ.45 లక్షల కోట్లు (500 బిలియన్ డాలర్లు) విలువైన అమెరికన్ వస్తువులను దిగుమతి చేసుకునే నిబంధనను రద్దు చేసి, దేశీయ పరిశ్రమను కాపాడుతుందా?" అని ప్రశ్నించారు.

**యూఎస్ సుప్రీం కోర్టు తీర్పు**

ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్ కింద సుంకాలను విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి లేదని, అది కేవలం అమెరికా కాంగ్రెస్కు మాత్రమే ఉంటుందని 6-3 మెజారిటీతో యూఎస్ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. దీని వల్ల ట్రంప్ సర్కార్ గతంలో వసూలు చేసిన సుమారు రూ.12 లక్షల కోట్లు తిరిగి రీఫండ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**మళ్లీ 10శాతం టారిఫ్!**

అయితే కోర్టు తీర్పును ట్రంప్ భయంకరమైన నిర్ణయంగా అభివర్ణించారు. కానీ వెంటనే ట్రేడ్ యాక్ట్ 1974లోని సెక్షన్ 122 కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్స్ విధిస్తూ కొత్త కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ఇది 150 రోజుల పాటు తాత్కాలికంగా అమలులో ఉంటుంది.

కాగా, కోర్టు తీర్పు వచ్చినప్పటికీ భారత్-యూఎస్ ట్రేడ్ డీల్లో ఎలాంటి మార్పు ఉండదని ట్రంప్ స్పష్టం చేశారు.

"భారత్తో మా సంబంధాలు అద్భుతంగా ఉన్నాయి. మోదీ ఒక గొప్ప వ్యక్తి. గతంలో భారత్ మమ్మల్ని దోచుకునేది. కానీ ఇప్పుడు మేము ఒక న్యాయమైన ఒప్పందాన్ని చేసుకున్నాం. ఇకపై భారత్ సుంకాలు చెల్లిస్తుంది. మేము చెల్లించం" అని ట్రంప్ తేల్చిచెప్పారు.



# ట్రంప్ దూకుడుకు ఇండియన్ లాయర్ బ్రేకులు

వాషింగ్టన్ : మిత్రదేశాలు, శత్రు దేశాలు అనే తేడా లేకుండా సుంకాలతో ప్రపంచ దేశాలను వణికించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుకు అగ్రరాజ్య సుప్రీంకోర్టు బ్రేక్ వేయడంలో ఓ భారతీయ లాయర్ కీలక పాత్ర పోషించారు. ఐఈఈపీఏ చట్టాన్ని ఉపయోగించుకుని ట్రంప్ ఇష్టారీతిన సుంకాలు విధించడాన్ని తప్పుపడుతూ ఆయన వాదనలను వినిపించారు. మరోవైపు పిల్లల ఆట బొమ్మలను అమ్మే చిన్న కంపెనీ కూడా ట్రంప్‌నకు చుక్కలు చూపించింది. సుంకాల పిడుగుతో మనుగడే కోల్పోయే దశ నుంచి అది మళ్లీ ఊపిరి పోసుకుంది.

**ఎవరీ నీల్ కత్యాల్?**

ఇంతకు ముందు, అధికారాన్ని ఇష్టంవచ్చినట్లు వాడుకుంటూ ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలు చెల్లవంటూ ఆ దేశ సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఇలా ట్రంప్ దూకుడు సుప్రీం కళ్లెం వేయడంలో భారత సంతతి న్యాయవాది నీల్ కత్యాల్ కీలక పాత్ర పోషించారు. చిన్న వ్యాపారులు, డెమోక్రాట్ పాలిత రాష్ట్రాల కూటమి తరఫున ఆయన సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు.

ఈ టారిఫ్‌ల కోసం ట్రంప్ 1977 నాటి అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టాన్ని ఐఈఈపీఏ ఉపయోగించడానికి వ్యతిరేకంగా నీల్ కత్యాల్ సుప్రీంకోర్టులో వాదించారు.

ప్రతీ వాణిజ్య భాగస్వామిపై సుంకాల వడ్డన అన్యాయమని, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. తీర్పు తర్వాత స్పందించిన నీల్ ఈరోజు కోర్టు చట్టపరమైన పాలన, ప్రజల భద్రత కోసం నిలబడిందన్నారు. అధ్యక్షుడు శక్తిమంతుడే కానీ రాజ్యాంగం మరింత శక్తిమంతమైందని నిరూపితమైందన్నారు.

షికాగోలో జన్మించిన నీల్ కత్యాల్.. తల్లిదండ్రులు భారత్ నుంచి వెళ్లిన వలసదారులు. తల్లి ప్రతిభ డాక్టర్. తండ్రి సురేందర్ ఇంజినీర్. 2010లో అమెరికా అధ్యక్షుడు ఒబామా హయాంలో యూఎస్ సొలిసిటర్ జనరల్‌గా నీల్ వ్యవహరించారు. గతంలో ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నీల్ కోర్టుల్లో వాదించారు. అమెరికా న్యాయవిభాగం నుంచి అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు.

**ట్రంప్నకు బొమ్మల కంపెనీ షాక్**

ట్రంప్‌నకు చుక్కలు చూపించడంలో ఓ చిన్నపాటి బొమ్మల కంపెనీ పోరాటం ఉంది. లెర్నింగ్ రిసోర్సెస్ లిమిటెడ్ అనే సంస్థ చైనా నుంచి తక్కువ ధరకు ఎడ్యుకేషన్ టాయ్స్ దిగుమతి చేసుకునేది.

ట్రంప్ సుంకాలతో అది తీవ్రంగా నష్టపోయింది. దీంతో అధ్యక్షుడి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మరికొందరు పిటిషనర్లతో కలిసి లెర్నింగ్ రిసోర్సెస్ యజమాని రిక్ వోల్డెన్‌బర్గ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

విజయం సాధించేవరకు వెనక్కి తగ్గకుండా న్యాయపోరాటం చేసి ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపే తీర్పులో భాగమయ్యారు. ప్రభుత్వానికి కట్టిన పన్నులను లెర్నింగ్ రిసోర్సెస్ రికార్డుల్లో రాసుకుంది. పన్నుల రూపంలో చెల్లించాల్సిన దానికంటే అమెరికన్లు అదనంగా కట్టారని తమ డబ్బులు తిరిగి ఇచ్చేయాలని కంపెనీ డిమాండ్ చేస్తోంది.

యూఎస్ దిగుమతిదారుల్లో 97 శాతం మంది చిన్న వ్యాపారులే. ఏటా సుమారు 868 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను అమెరికాకు తీసుకెళుతున్నారు. ఓఎస్ సెలెక్షన్ అనే ఒక చిన్న వైన్, ఆల్కహాల్ కంపెనీ సైతం ట్రంప్‌నకు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడింది.

1987 నుంచి పనిచేస్తున్న ఈ సంస్థ ఫ్రాన్స్, ఇటలీ వంటి దేశాల నుంచి వైన్లు, స్పిరిట్స్ తీసుకొచ్చి అమెరికాలో రెస్టారెంట్లు, రిటైలర్లకు అందిస్తుంది. ప్లాస్టిక్ పైపులు, ఎలక్ట్రానిక్ కిట్లు, ఫిషింగ్ సామాగ్రి, సైకిల్ భాగాలను అమ్మే అనేక చిన్న కంపెనీలు ట్రంప్ ప్రభుత్వంపై పోరాటం చేశాయి. 12 డెమోక్రటిక్ పాలిత రాష్ట్రాలు ఈ కేసులో దావా వేశాయి.

వీటి అటార్నీ జనరల్స్ ట్రంప్ విధానాలను రాజ్యాంగ విరుద్ధమని వాదించారు. టారిఫ్‌ల వల్ల ఆర్థికంగా నష్టపోయామని, వినియోగదారులపై భారం పెరిగిందని ఈ రాష్ట్రాలు వాదించాయి.

# యూత్ కాంగ్రెస్ నిరసనపై భగ్గుమన్న బీజేపీ

### దేశవ్యాప్తంగా నిరసనలకు దిగిన కమల దళాలు- అశ్లీలతను సమర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు
### దేశాన్ని కించపరచడానికి యువతను స్ ఉపయోగించుకుంటున్నారు-కేంద్ర మంత్రి రిజిజు తీవ్ర వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : సమ్మిట్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చేపట్టిన నిరసనలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. దేశ వ్యాప్తంగా ఆందోళన చేపట్టింది. పలు చోట దిష్టిబొమ్మలు తగలబెట్టింది. మరోవైపు, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కూడా కాంగ్రెస్పై తీవ్రంగా విరుచుకపడ్డారు. ఎంతో మంది ప్రముఖులు వచ్చిన ఏఐ సమ్మిట్లో చొక్కాలు విప్పి నిరసన తెలపడం సిగ్గుచేటన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన ఆందోళనకు దేశం మొత్తం ఖండిస్తున్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం వారు చేసిన తప్పును సమర్థించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. దేశాన్ని కించపరచడానికి యువతను కాంగ్రెస్ ఉపయోగించుకుంటోందని, ఇంతకంటే సిగ్గుచేటు మరొకటి లేదని కిరణ్ రిజిజు మండిపడ్డారు. అదేవిధంగా, ఏఐ సదస్సులో కాంగ్రెస్ యువజన కార్యకర్తలు చేసిన నిరసన పొరపాటు కాదని ఆయన పేర్కొన్నారు.

"యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చేసింది పొరపాటు కాదు. దేశానికి వ్యతిరేకంగా చేసిన పెద్ద నేరం. కాంగ్రెస్కు దేశం పట్ల ప్రేమ ఉంటే ఆత్మపరిశీలన చేసుకుని తెల్లవారేసరికి క్షమాపణలు చెబుతుందని భావించాం. కానీ, వారు అలా చేయకపోగా చేసిన తప్పును సమర్థించుకుంటున్నారు. అదేవిధంగా, చాలామంది కాంగ్రెస్ నాయకులు ఈ నిరసనను యువత కోపంగా అభివర్ణించారు. ప్రపంచం ముందు దేశాన్ని కించపరచడానికి కోపాన్ని ఒక సాధనంగా ఉపయోగిస్తే, అంతకంటే సిగ్గుచేటు మరొకటి ఉండదు. భారత్ అభివృద్ధి చెందే కొద్దీ కాంగ్రెస్ ఇలాంటి వ్యతిరేక చర్యలు చేస్తూనే ఉంది. దేశాన్ని అప్రతిష్ఠ పాలు చేయడానికి కాంగ్రెస్ నాయకులు, వారి కార్యకర్తలు 24 గంటలు కుట్ర పన్నుతూనే ఉన్నారు. దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడటం ఎప్పుడు ఆపుతారని ఈ సందర్భంగా నేను కాంగ్రెస్ను ప్రశ్నిస్తున్నాను" అని మంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు.

ఇదిలా ఉండగా, దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం ఆందోళనకు దిగారు. భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఈ నేపథ్యంలో హాల్ నంబర్ 5లోకి ప్రవేశించిన సుమారు 10 మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చిత్రాలతో కూడిన టీ-షర్టులతో ఆందోళన చేపట్టారు. ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ను విమర్శించారు. ప్రధాని మోదీ ట్రంప్తో రాజీపడ్డారని ఆరోపించారు.

# ఏఐ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ ఆందోళన కేసు

### నలుగురికి ఐదు రోజుల కస్టడీ విధించిన కోర్టు



న్యూఢిల్లీ : ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు చేపట్టిన ఆందోళనపై ఢిల్లీలోని పటియాలా హౌస్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో అరెస్టయిన నలుగురు నిందితులకు ఐదు రోజుల పోలీసు కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

దేశ రాజధానిలో జరిగిన గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్ సందర్భంగా నిరసన వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. భద్రతా నిబంధనలను ఉల్లంఘించి ఆందోళనకు దిగారన్న ఆరోపణలతో అరెస్టయిన నలుగురు నిందితులను పోలీసులు శనివారం పటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. నిందితుల నుంచి మరిన్ని వివరాలు సేకరించాల్సి ఉందని, ఈ కుట్ర వెనుక ఎవరెవరు ఉన్నారో తెలుసుకోవడానికి ఏడు రోజుల కస్టడీ కావాలని పోలీసులు కోరారు. అయితే.. వాదనలు విన్న న్యాయమూర్తి ఐదు రోజుల పోలీసు కస్టడీకి అనుమతించారు.

సమ్మిట్ వంటి అంతర్జాతీయ స్థాయిలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ప్రాంతంలోకి నిందితులు చొరబడటం తీవ్రమైన భద్రతా లోపమని పోలీసులు కోర్టుకు నివేదించారు. నిషేధిత ప్రాంతంలోకి చొరబడటం, ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినట్లు నిందితులపై కేసులు నమోదయ్యాయి. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరుద్యోగం, పెరుగుతున్న ధరలు, ఇతర రాజకీయ అంశాలపై నిరసన తెలుపుతూ ఏఐ సమ్మిట్ జరుగుతున్న వేదిక వైపు దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. నిరసనకారులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. భద్రతా సిబ్బంది వారిని అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. అనంతరం పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో తదుపరి విచారణ కస్టడీ ముగిసిన తర్వాత మళ్లీ కొనసాగనుంది. పరారీలో ఉన్న మరో ఏడుగురి కోసం పోలీసులు వెతుకుతున్నారు.

# చొరబాటుదారులను తరిమేస్తాం

### త్వరలోనే నక్సలిజం నుంచి దేశానికి విముక్తి-అదే తరహా చొరబాట్లపైనా వ్యవహరిస్తాం
### అక్రమవలసదారులకు ఓటర్ల జాబితాలోనే కాదు దేశంలోనూ చోటుండదు
### కేంద్ర హోంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ : నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా.. దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. చొరబాటుదారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు."చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు. వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు" అని అమిత్ షా ఆరోపించారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటే.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు.రానున్న ఐదేళ్లలో ఈశాన్య భారతంలో అస్సాం పారిశ్రామిక కేంద్రంగా మారుతుందని అమిత్ షా చెప్పారు. అనంతరం గువాహటిలో నిర్వహించిన సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో పాల్గొన్నారు. శౌర్యపరాక్రమాలు, దేశభక్తిలో అందరికీ ఆదర్శంగా సీఆర్పీఎఫ్ నిలుస్తోందని పేర్కొన్నారు.

# ప్రపంచ దేశాలపై మరో 10శాతం సుంకం

### కోర్టు తీర్పు తదుపరి దస్త్రాలపైఅమెరికా అధినేత సంతకం -భారత్ కూడా 10 శాతం సుంకం చెల్లించాలని వైట్ హౌస్ వెల్లడి

వాషింగ్టన్ : ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది.

అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించేందుకు ఓవల్ ఆఫీస్ నుంచి సంతకం చేయడం తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు.

**ట్రేడ్ డీల్‌కు కట్టుబడి ఉండాలి : వైట్ హౌస్**

చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్ హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్‌లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా? అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్‌లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్‌హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్ అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

**నా అభ్యర్థనపై భారత్ వెనక్కి తగ్గింది : ట్రంప్**

మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్‌తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్‌హౌస్‌లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్ తో ట్రేడ్ డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు.

**'సుంకాలతోనే భారత్- పాక్ యుద్ధాన్ని పరిష్కరించా'**

ఇదిలా ఉండగా, సుంకాలతో భారత్- పాక్ యుద్ధాన్ని పరిష్కరించినట్లు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'నేను పరిష్కరించిన 8 యుద్ధాల్లో 5 యుద్ధాలను టారిఫ్‌ల ద్వారా ముగించాను. మీకు నచ్చినా, నచ్చకపోయినా నేను 8 యుద్ధాలను ముగించాను. అందులో భారత్-పాకిస్థాన్ వంటి అణు యుద్ధానికి దారితీసే పెద్ద వివాదాలు కూడా ఉన్నాయి. గురువారం జరిగిన పీస్ బోర్డ్ సమావేశంలో పాకిస్థాన్ ప్రధానమంత్రి మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రంప్ జోక్యం వల్ల 3.5 కోట్ల ప్రాణాలు కాపాడారని అన్నారు. వారు చాలా ప్రమాదకర చర్యలకు సిద్ధమవుతున్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.



**'200 శాతం టారిఫ్ హెచ్చరికలతోనే శాంతి'**

భారత్-పాక్ ఘర్షణ సమయంలో 10 యుద్ధవిమానాలు కూల్చివేసినట్లు ట్రంప్ తెలిపారు. గురువారం 11 విమానాలు కూల్చివేశారని చెప్పిన ఆయన, ఇప్పుడు సంఖ్యను 10కి తగ్గించారు.




# దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల ఘటనకు 13 ఏళ్లు

● ఘటనలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు

● నేటికీ చాలా మంది శరీర భాగాలను కోల్పోయి ఇప్పటికీ అంగవైకల్యంతో బాధపడుతున్న వైనం



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల ఘటనకు నేటితో 13 ఏళ్ళు పూర్తి అయ్యాయి. 2013 ఫిబ్రవరి 21న సాయంత్రం 6:50 గంటలకు దిల్‌సుఖ్‌నగర్‌లోని కోణార్క్ థియేటర్ వద్ద రెండు బాంబులు వరుసగా పేలాయి. ఈ ఘటనలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. బాంబు పేలుళ్లతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. చాలా మంది శరీర భాగాలను కోల్పోయి ఇప్పటికీ అంగవైకల్యంతో బాధపడుతున్నారు. ఇండియన్ ముజాహిద్దీన్ అనే సంస్థ ఈ పేలుళ్లకు పాల్పడింది. బాబ్రీ మసీద్ కూల్చివేతకు ప్రతీకారంగా ఇండియన్ ముజాహిద్దీన్ ఈ బాంబు పేలుళ్లకు తెగబడింది. ఈ పేలుళ్లలో ప్రధాన నిందితుడు ఇండియన్ ముజాహిద్దీన్ కీలకనేత యాసిన్ భత్కల్. మరో ఐదు మందితో కలిసి యాసిన్ భత్కల్ ఈ పేలుళ్లకు పాల్పడ్డాడు. అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ఓ ఇంట్లో ఉండి బాంబు పేలుళ్లకు కుట్రపన్నారు. రెండు పాతసైకిళ్లు, రెండు కుక్కర్లను కొనుగోలు చేసిన ఉగ్రవాదులు.. రెండు అత్యంత శక్తివంతమైన ఐఈడీ బాంబులను మార్చారు. అత్యంత రద్దీగా ఉన్న ప్రాంతాల్లో పేలుళ్లకు భయత్ ప్లాన్ చేశారు. అందుకు అనుగుణంగానే ఫిబ్రవరి 21, 2013న దిల్‌సుఖ్‌నగర్‌లో రెండు సైకిళ్లను పార్క్ చేయడంతో కొద్దిసేపటికే రెండు బాంబులు పేలాయి. ఈ దుర్ఘటనలో 18 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది శరీర భాగాలు కోల్పోయి అంగవైకల్యాన్ని అనుభవిస్తున్నారు. పేలుళ్లపై ఎన్ఐఏ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి.. ఇండియన్ ముజాహిద్దీన్ పేలుళ్లకు పాల్పడినట్లు గుర్తించింది. ఈ క్రమంలో ప్రధాన నిందితుడు యాసిన్ భత్కల్‌తో పాటు మరో ఐదుగురిని అరెస్ట్ చేసింది. ఎన్ఐఏ కోర్టులో ప్రత్యేక విచారణ జరుగగా.. 2016లో ఈ ఉగ్రవాదులందరికీ ఉరిశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. దీంతో నిందితులంతా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు కూడా ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ.. నిందితులకు ఉరిశిక్ష విధించింది. అయితే నేటితో బాంబు పేలుళ్లకు 13 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా హైదరాబాద్‌లో పోలీసులు అలర్ట్ అయ్యారు. బాంబు పేలుడు జరిగిన కోణార్క్ థియేటర్ వద్ద పోలీసులు భద్రతను పెంచారు. దిల్‌సుఖ్‌నగర్‌తో పాటు మరికొన్ని రద్దీ ప్రాంతాల్లోనూ అలర్ట్ కొనసాగుతోంది.

భక్తుల ఇంటికే భద్రాద్రి

## శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలు

● రూ.151 చెల్లిస్తే విశిష్టమైన రాములోరి తలంబ్రాలు పొందే సదావకాశం

● ఈ నెల 23 నుంచి బుకింగ్స్ ప్రారంభం

● గోడ పత్రికను ఆవిష్కరించిన వీసీ, ఎండీ నాగిరెడ్డి



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవ తలంబ్రాలను భక్తులకు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం నిర్ణయించింది. గత ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములవారి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్ల వద్దకు చేరవేసే పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టింది. ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాల ప్యాకెట్లు పొందాలనుకునే భక్తులు వెబ్ సైట్లో లాగిన్ అయి ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు. అలాగే టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఆ తలంబ్రాలను భక్తులకు టీజీఎస్ఆర్టీసీ హోం డెలివరీ చేస్తుంది.హైదరాబాద్ లోని బస్ భవన్ లో శనివారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్లను టీజీఎస్ఆర్టీసీ వీసీ, ఎండీ వై.నాగిరెడ్డి, ఐపీఎస్ ఆవిష్కరించారు. "నియమ నిష్టలతో ధాన్యాన్ని గోటితో ఒలిచి తీసిన కోటి బియ్యం గింజలను తలంబ్రాలుగా రాములోరి కల్యాణంలో ఉపయోగిస్తున్నారు.విశిష్టమైన ఆ తలంబ్రాలను భక్తుల ఇంటికి చేర్చాలని మూడేళ్ల క్రితమే టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఈ ప్రయత్నానికి భక్తుల నుంచి మంచి స్పందన వచ్చింది. సంస్థపై ఉన్న విశ్వాసంతో భక్తులు భారీ సంఖ్యలో తలంబ్రాలను బుక్ చేసుకుంటున్నారు. 2022లో దాదాపు 89 వేల మంది భక్తులకు తలంబ్రాలను బుక్ చేసుకోగా.. గత మూడేళ్లలో లక్షలాది మంది భక్తులకు తలంబ్రాలను సంస్థ అందజేసింది" అని వై.నాగిరెడ్డి అన్నారు. భద్రాద్రిలో మార్చి 27న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందన్నారు. రాష్ట్రంలోని అన్ని టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లలో తలంబ్రాలు బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని నాగిరెడ్డి తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీఎస్ ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లు 040-23450033, 040-69440069లలో సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ సీటీఎం(మార్కెటింగ్, కమర్షియల్) శ్రీధర్, లాజిస్టిక్ ఏటిఏం రాజన్, భాను తదితరులు పాల్గొన్నారు.

కొణిదెలకు మహర్దశ...

# ఓవర్ హెడ్ ట్యాంక్‌తో తీరిన దాహార్తి

● డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వరాల జల్లు ● రూ.50 లక్షల విరాళంతో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చొరవతో కొణిదెల గ్రామానికి మహర్దశ పట్టింది. ఆ గ్రామస్థుల దాహార్తిని తీర్చేందుకు పవన్ కళ్యాణ్ రూ.50 లక్షల విరాళంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం పూర్తి చేశారు. ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణంతో కొణిదెల గ్రామస్థుల దాహం తీరనుంది. ఇప్పటి వరకు రూ.6 కోట్లతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొణిదెల గ్రామానికి నిధులు ఇచ్చారు.డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చొరవతో నంద్యాల జిల్లా నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదెల గ్రామానికి మహర్దశ పట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టితో ఆ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు. రూ.50 లక్షల విరాళం అందించి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. దీంతోపాటు పల్లెపండగ 1.0, పల్లెపండగ 2.0, సాస్కీ, గ్రామీణ రహదారి అభివృద్ధి సబ్ ప్లాన్ తదితర పథకాల ద్వారా వచ్చిన నిధులతో రోడ్లు, డ్రెయిన్లు, కాలువల అభివృద్ధి... గోకులాలు, ఇళ్ల నిర్మాణం తదితర కార్యక్రమాలు చేపడుతున్నారు. కేవలం ప్రభుత్వ పథకాల నుంచే ఇప్పటి వరకు సుమారు రూ. 6 కోట్లకు పైగా నిధులు కొణిదెల గ్రామాభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెచ్చించారు.

**రూ.50 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం**

2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో ఉండగా తమ గ్రామాన్ని దత్తత తీసుకోవాలని కొణిదెల గ్రామానికి చెందిన కొందరు పవన్ కళ్యాణ్‌ని కోరారు. తన ఇంటి పేరుతో ఉన్న కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని ఆ సందర్భంలో ఆయన హామీ ఇచ్చారు. గత ఏడాది నందికొట్కూరు నియోజకవర్గంలో ఫారం పాండ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్లిన సందర్భంలో ఇచ్చిన మాట ప్రకారం ఆ గ్రామాభివృద్ధికి రూ.50 లక్షల విరాళం అందజేశారు. ఈ నిధులతో గ్రామానికి అవసరం ఉన్న అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు గ్రామంలో తాగునీటి సమస్యను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా యంత్రాంగం సూచన మేరకు తాగునీటి రూ.50లక్షలతో కొణిదెల గ్రామంలో 90,000 లీటర్ల రక్షిత తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. ఈ ట్యాంక్ కొణిదెల గ్రామం పరిధిలో 2 వేల మంది దాహార్తి తీర్చనుంది. ఈ నెలలోనే ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం పూర్తి కావడం పట్ల ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు. సకాలంలో నిర్మాణం పూర్తి చేసేందుకు సహకరించిన జిల్లా అధికార యంత్రాంగానికి, గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) అధికారులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

**సుమారు రూ. 6 కోట్ల నిధులతో సర్వతోముఖాభివృద్ధి :** కొణిదెల గ్రామానికి పల్లెపండగ 1.0లో సుమారు రూ. 20 లక్షలకు పైగా నిధులు వెచ్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మూడు అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తయ్యింది. పల్లెపండగ 2.0లో రూ. 45 లక్షల అంచనా వ్యయంతో ఏడు సీసీ రోడ్లు మంజూరు చేశారు.

# గ్రావెల్ 'గోల్డ్‌రష్'

● పెరుగుతున్న డిమాండ్ ● ఎమ్మెల్యేలపై తీవ్ర ఆరోపణలు

● ప్రభుత్వ ఖజానాకు చేరని ఆదాయం



ఎం.గణేశ్, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా విస్తరిస్తుండటంతో గ్రావెల్‌కు భారీ డిమాండ్ ఏర్పడింది. గ్రామీణ రహదారులు, గృహ నిర్మాణ పథకాలు, సాగునీటి కాల్వలు, ప్రభుత్వ భవనాలు, ప్రైవేట్ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ప్రభుత్వ భారీ ప్రాజెక్టుల సంఖ్య పెరుగుతుండటంతో గ్రావెల్ అవసరాలు విపరీతంగా పెరుగుతున్నాయని మైనింగ్ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ వనరులు సమృద్ధిగా ఉన్న నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులకే అధిక లాభాలు చేకూరుతున్నాయన్న ఆరోపణలు ఇప్పుడు రాజకీయంగా వినపడుతున్నాయి. ఆయా నియోజకవర్గాల శాసన సభ్యులు తమ పరిధిలోని గ్రావెల్ భూములను తమ పరిధిలోకి పూర్తిగా తెచ్చుకున్నారని చెబుతున్నారు. తమ అనుచరులు, కార్యకర్తలకు కొంత విస్తీర్ణాన్ని కేటాయించి, మిగిలిన గ్రావెల్ భూములను వారు తవ్వకుంటూ అమ్మకాలు సాగిస్తున్నట్టు ఆరోపణలు వినపడుతున్నాయి. ఇతరులు ఎవరైనా తమ నియోజకవర్గాల్లో గ్రావెల్ తవ్వకాలు చేసుకునేందుకు వచ్చినా, గ్రావెల్ ఉన్న భూములను రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు ప్రయత్నించినా, గ్రావెల్ అమ్మకాలు సాగించే ప్రయత్నాలు చేస్తున్నా, వారికి మైనింగ్, రెవిన్యూ శాఖల నుంచి అనుమతులు రానీయకుండా అడ్డుపడుతున్నారు. తమకు తెలియకుండా అనుమతులు ఇవ్వవద్దని అధికారులను శాసన సభ్యులు హెచ్చరిస్తున్నారు. దీనితో ఎవరైనా గ్రావెల్ తవ్వకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ముందుకు వచ్చినా, ముందు శాసన సభ్యుని కార్యాలయం నుంచి ఫోన్ రావాలని, లేదా వారి సొంత మనుషులు, పీఏలు చెబితేనే దరఖాస్తులు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. మరో మార్గం లేక వ్యాపారులు శాసన సభ్యులతో ఎంఓయులు కుదుర్చుకుంటున్నారని వినపడుతోంద. దీనితో గ్రావెల్ పై శాసన సభ్యులకు పూర్తి గుత్తాధిపత్యం వచ్చినట్టుగా తెలుస్తుంది. విజయనగరం, విశాఖ పట్నం, కాకినాడల్లో ప్రభుత్వం భారీ ప్రాజెక్టులకు ఇటీవల అనుమతులు ఇచ్చింది. ఎయిర్ పోర్టులు, ఇతర ఫార్మశీ కంపెనీలకు వందలాది ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఈ భూములను మెరక చేయడానికి, జాతీయ రహదారుల నిర్మాణాలకు గ్రావెల్ వాడకం తప్పనిసరి. దీనితో ఆయా జిల్లాల్లో గ్రావెల్ ఉన్న ఎకరం పొలం ధర రూ.30 లక్షల వరకు ధర పలుకుతుంది. అదే పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన డీకే పట్టా భూముల ధరలు రూ. 15 నుంచి రూ.20 లక్షల వరకు ధర పలుకుతుంది. రైతుల నుంచి కొందరు వ్యాపారులు ఈ భూములను కొనుగోలు చేసి గ్రావెల్ తవ్వకాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందేందుకు దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే వీరు కూడా అక్కడి శాసన సభ్యుల నుంచి ముందుగా అనుమతులు పొందిన తరువాతనే మైనింగ్, రెవిన్యూ శాఖలకు ధరఖాస్తు చేసుకుంటున్నారు. కాకినాడలో ఇటీవల ప్రభుత్వం గ్రీన్ కో కంపెనీకి వందలాది ఎకరాల భూములను కేటాయించింది. ఈ భూమిని మెరక చేయించడానికి గ్రావెల్ అవసరం ఉండటంతో శాసన సభ్యులు ఆ కంపెనీకి గ్రావెల్ సరఫరా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. నెల్లూరు జిల్లాలోని శ్రీ సిటీలో కూడా వందలాది ఎకరాల భూమిలో మెరక చేయాల్సి ఉంది. అందుకే అక్కడ కూడా గ్రావెల్ కు అధిక డిమాండ్ ఉంది. అమరావతిలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రైతులకు ఇచ్చిన భూములకు ప్రభుత్వం త్వరలో స్థలాలను కేటాయించనున్నది. వాటిని మెరక చేయడానికి, అంతర్గత రహదారుల నిర్మాణాలకు గ్రావెల్ అవసరాలు అధికంగా ఉన్నాయి. దీనితో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని గ్రావెల్ భూములకు డిమాండ్ పెరిగింది. ఈ జిల్లాల నియోజకవర్గాల్లో గ్రావెల్ ఉన్న ఎకర భూమి రూ. 20 లక్షలకుపైగానే పలుకుతుంది. గ్రావెల్ "మైనర్ మినరల్" కేటగిరీలోకి వస్తుంది. జిల్లా మైన్స్ అండ్ జియాలజీ శాఖల ద్వారా క్వారీ లీజులు మంజూరు అవుతాయి. ఇటీవల విధానంలో మార్పులు చేసి ఆన్లైన్ దరఖాస్తులు, ఫస్ట్ కమ్--ఫస్ట్ సర్వ్ విధానం అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. లీజుల సంఖ్య కూడా క్రమంగా పెరుగుతున్నాయి. జిల్లాల వారీ పరిస్థితి ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం జిల్లాల్లో గ్రావెల్ లభ్యత ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. తీరప్రాంతాల్లో రియల్ ఎస్టేట్, రోడ్ల నిర్మాణం పెరగడంతో డిమాండ్ అధికమైంది. రాయలసీమ ప్రాంతంలో రహదారి పనులకు మోర్రమ్, గ్రావెల్ వినియోగం విస్తృతంగా జరుగుతోంది.

**ఇసుక, లిక్కర్ కంటే గ్రావెల్ వ్యాపారానికి పెరిగిన డిమాండ్ :** గతంలో ఇసుక రీచ్‌లు, మద్యం దుకాణాల కేటాయింపులు స్థానిక రాజకీయ వర్గాలకు ప్రధాన ఆదాయ వనరులుగా ఉన్నాయన్న విమర్శలు వినిపించేవి. ఇప్పుడు వాటికంటే అధిక ఆదాయం గ్రావెల్ తవ్వకాల ద్వారా వస్తోందన్న చర్చ జోరుగా సాగుతోంది. నిర్మాణ రంగం విస్తరణతో డిమాండ్ పెరగడం, లీజుల కోసం పోటీ అధికమవడం దీనికి కారణమని అంటున్నారు.

**ఎమ్మెల్యేలపై ఆరోపణలు :** గ్రావెల్ వనరులు ఉన్న నియోజకవర్గాల్లో కొందరు ఎమ్మెల్యేలు నేరుగా లేదా తమ అనుబంధ వ్యక్తుల ద్వారా తవ్వకాలను ప్రభావితం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారిక లీజులు లేకుండా లేదా అనుమతులకు మించి తవ్వకాలు జరిపి లారీల ద్వారా తరలిస్తున్న ఘటనలు బయటపడినట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి. కొన్ని చోట్ల ప్రభుత్వ భూములు, చెరువుల పరిసర ప్రాంతాల్లో అనధికార తవ్వకాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. భూములను ప్రైవేటు వ్యక్తులకు 'లీజు' పేరుతో అప్పగించి భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. అధికారిక రికార్డుల్లో లేని తవ్వకాల వల్ల ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయం ప్రైవేటు చేతుల్లోకి వెళ్తోందన్న విమర్శలు ఉన్నాయి. గ్రావెల్ తవ్వకాలపై ప్రభుత్వం సీనిరేజ్, ఇతర సెస్సులు వసూలు చేయాలి. అయితే అనుమతులకు మించి తవ్వకాలు జరిగితే లేదా లీజు లేకుండా తవ్వితే ఈ చెల్లింపులు ప్రభుత్వానికి అందడం లేదన్న ఆరోపణలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ఖజానాకు గణనీయమైన ఆదాయ నష్టం జరుగుతోందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**పర్యావరణ, సామాజిక ప్రభావం ::** అనధికార తవ్వకాల వల్ల భూగర్భ జలాల మట్టం పడిపోవడం, వ్యవసాయ భూములు దెబ్బతినడం, గ్రామీణ రహదారులు పాడవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో భారీ యంత్రాలతో తవ్వకాలు జరగడం, లారీ రవాణా వల్ల దుమ్ము, శబ్ద కాలుష్యం పెరుగుతోందని ఆరోపిస్తున్నారు. పర్యావరణ అనుమతులు, నియంత్రణలు కచ్చితంగా అమలు కావడం లేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో గ్రావెల్ డిమాండ్ పెరగడం అభివృద్ధి సూచికగా భావించినప్పటికీ, అక్రమ తవ్వకాల ఆరోపణలు, ప్రజాప్రతినిధులపై వస్తున్న విమర్శలు వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. అధికారిక లీజులు, సీనిరేజ్ చెల్లింపులు, పర్యావరణ అనుమతులు కచ్చితంగా అమలు చేస్తూ పూర్తి పారదర్శకత పాటిస్తేనే ప్రభుత్వానికి ఆదాయం, ప్రజలకు న్యాయం సాధ్యమవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

1100 ఫైల్స్ దగ్ధం

## ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ అగ్ని ప్రమాదంలో కీలక మలుపు

1100 కేసుల డాటా రికవరీ కోసం నాగాపూర్ ప్రత్యేక బృందం యత్నం




తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో కీలక మలుపు చోటుచేసుకుంది. అగ్ని ప్రమాదంలో పదకొండు వందల కేసు ఫైల్స్ దగ్ధం అయినట్టు నాగాపూర్ ప్రత్యేక బృందం గుర్తించింది. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ లో ఉన్న సగం ఫైల్స్ దగ్ధం అయినట్టు గుర్తించారు. 1100 కేసుల డాటా రికవరీ కోసం నాగాపూర్ ప్రత్యేక బృందం యత్నం చేసింది. కానీ, కేసుల డేటా రికవరీ కావడం కష్టం అని తేల్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. హైదరాబాద్ మహా నగరంలోని నాంపల్లిలో గల ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ల్యాబ్ బిల్డింగ్ మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో భవనం మొత్తం దట్టమైన పొగలు అలుముకోవడంతో సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం కలిగింది. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ల్యాబ్ లోనే పలు కీలక కేసుల్లో ఆధారాలు ఉన్నాయి. ఎఫ్ఎస్ఎల్ కంప్యూటర్లోనే కీలక కేసులు ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ లో ఉన్న సగం ఫైల్స్ దగ్ధం అయినట్టు అధికారులు తెలిపారు.

# మావోయిస్టు పార్టీకి మరో షాక్

కేంద్ర కమిటీ కార్యదర్శి మల్ల రాజిరెడ్డి సహా 25 మంది లొంగుబాటు



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః మావోయిస్టులకు కేంద్రం ఇచ్చిన డెడ్‌లైన్ దగ్గరపడుతోంది. ఈ ఏడాది మార్చి 31 కల్లా మావోయిస్టులు లొంగిపోవాలని కేంద్రం ప్రకటించింది. లేదంటే కఠిన వైఖరిని అవలంబిస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో తాజాగా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ మీసాల సత్తన్నతో పాటు మరో 25 మంది తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఎదుట లొంగుబాటు దిశగా ఉన్నారనే వార్తలు వెలువడుతున్నాయి. అయితే వీరు స్వచ్ఛందంగా లొంగిపోతున్నారా లేదా పోలీసులు అరెస్ట్ చేశారా అన్న విషయంపై ఇంకా స్పష్టత లేదు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, వీరిని కర్రీగుట్ట అటవీ ప్రాంతంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ చర్యలో భాగంగా వారి వద్ద నుంచి భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అయితే అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇక ప్రజాసంఘాలు మాత్రం ఈ ఘటనపై సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. అరెస్ట్ చేసిన వారిని లొంగుబాటు చేసినట్లుగా చూపించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తున్నాయి. నిజానిజాలు బయటకు రావాలంటే ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ పరిణామాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. అధికారిక వివరాలు వెలువడాల్సి ఉంది.

## బీజేవైఎం నేతలపై పోలీసుల లాఠీ-చార్జ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయం నుండి బయలుదేరిన బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండే ఇతర నేతలను అరెస్టు చేసి తరలించారు. రాష్ట్ర ప్రభుత్వ మెప్పు పొందాలనే దురుద్దేశం కారణంగా బిజెపి యువమోర్చా నాయకులను అసభ్య పదజాలంతో దూషిస్తున్న పోలీసులను వెంటనే విచారణ రేపటి చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు డిమాండ్ చేశారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా జాతీయ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ బిజెపి అని గుర్తించుకోవాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం బాధ్యతగా భావిస్తున్నాం. ఏఐ గ్లోబల్ సమ్మిట్ లో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు దేశమంతా అవమానభారంతో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని చిదరించుకుంటున్నారు. దీనిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే పోలీసులు దుర్భాషలాడారు దాడులు చేశారు. అది పోలీస్ వ్యాన్ లో చేయడం దుర్మార్గం.అరెస్టు చేసిన వ్యాన్లో థర్డ్ డిగ్రీ ప్రయోగించడం నేరం. పోలీసులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలి. రాహుల్ గాంధీ మెప్పు పొందడానికి చేస్తున్న ఈ కార్యక్రమాన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. దుర్భాషలాడిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో


శంభో స్వయంభు కార్యక్రమం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో శంభో స్వయంభు కార్యక్రమం నమోదయింది. మహాశివరాత్రి సందర్భంగా విశ్వశాంతి ఉపాసకులు ప్రపంచ మానవాళి ప్రపంచ శాంతి వస్తుంది నిరంతరం పనిచేస్తున్న శ్రీ శ్రీ చాముండేశ్వరి అమ్మవారి పీఠాధిపతి శ్రీ కృష్ణ చాముండేశ్వరి మహర్షుల వారి దివ్య కరముల చేత పంచభూత శాంతికై అభిషేకాల్లో కోట్లాది జపం కు తర్పణలు క్షీరాభిషేకాలు పంచాక్షరి మంత్ర జపాలు నిర్వహించినందుకు లండన్ కేంద్రంగా ఉన్నటువంటి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ సంస్థవారు శ్రీ కృష్ణ చాముండేశ్వర మహర్షులు వారికి అవార్డును వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ భారతదేశం ప్రతినిధులు బింగి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంల పార్లమెంటు సభ్యులు శాసనమండలి సభ్యులు దాసోజు శ్రవణ్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జెడి లక్ష్మీ నారాయణ ప్రముఖుల సమక్షంలో శంభో స్వయంభో వేదికపై అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణ చాముండేశ్వర మహర్షి ఇటువంటి అద్భుతమైనటువంటి కార్యక్రమాన్ని ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా అని మేము గుర్తించడం జరిగింది దేశం సంక్షేమం కోసం ప్రపంచ మానవాళి సంక్షేమం కోసం అందర్నీ సంక్షోభాల నుంచి సంక్షేమం వైపు నడిపించాలని దేవదేవుడు ఆదిదేవుడు ఆ శివ భగవానున్ని నామస్మరిస్తూ అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణం నిర్వహించి లోక కళ్యాణం కోసం శంభో స్వయంభు అంటూ 50 వేల పైచిలుకు భక్తజన వాహినితో ఎన్టీఆర్ స్టేడియం శివనామ స్మరణతో ఊగిపోయింది భక్తులు తన్మయం చెందారు వేలాది సాలగ్రామ హిమాలయాల పర్వతాలను తీసుకొచ్చిన పవిత్ర గండకీ నది జలాలతో అభిషేకించి ఆ జలాలను వచ్చిన భక్తజన కోటి మీద డ్రోన్ల సహాయంతో ప్రతి ఒక్కరి మీద చల్లడం ప్రపంచంలోనే అరుదైన కార్యక్రమంగా ప్రతి ఒక్కరు శ్రీ శ్రీ జగద్గురువులు శ్రీ కృష్ణ చాముండేశ్వరి మహర్షి గారిని అభినందించారు ఇటువంటి కార్యక్రమాలు ప్రతి దేశంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రతి జిల్లా కేంద్రంలో నిరంతరం ఏర్పాటు చేసి సమస్త మానవాళి సమస్త జీవజాతి సంక్షేమానికి గురువు మార్గదర్శకత్వం చేయాలని గురువుగారు చేస్తున్న కార్యక్రమానికి ప్రభుత్వాలు రాజకీయ పార్టీ నాయకులు స్వచ్ఛంద సంస్థలు సమస్త జనులు సంపూర్ణ సహాయ సహకారాలు అందించి మనమందరం ఆ సర్వేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని మహర్షి స్వాముల వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డులు శ్రీ చాముండేశ్వరి అమ్మవారి పీఠం ఎక్కడ మూలంగా ఇది భారతదేశానికి ప్రపంచ మానవాళికి సుధీనంగా భక్తులు పేర్కొన్నారు ప్రతి ఒక్కరు ఆనందంతో పరవశించిపోయారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చూసినందుకు ఈ జన్మ ధన్యమైందని మహర్షుల వారికి పాదాభివందనాలు చేస్తూ దివ్య ఆశీస్సులు స్వీకరించి తీర్థప్రసాదాలు స్వీకరించి శంభో స్వయంభు అంటే నినదిస్తున్నారు.కార్యక్రమంలో పీఠం ప్రతినిధులు తారక్ దీపక్ ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర ప్రముఖ సోషల్ వర్కర్లు చిన్న శ్రీశైలం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సొంత స్థలంలో గోడకట్టి ఆపై తిరుగుబాటు

● వైసీపీ నేత అండతో స్థలం ఆక్రమణకు యత్నం ● భూమి కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వడానికి ససేమిరా పరిష్కారానికి కృషి చేసిన నేతలు ● ఏపీ సీవోబీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయ సెక్రటరీ పరుచూరి అశోక్ బాబు






ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నంద్యాల జిల్లా పాణ్యం మండలం కొండజూటూరు గ్రామానికి చెందిన వడ్ల ఫెజిన్ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. "తన సొంత స్థలంలో పాలగిరి జయలక్ష్మీ అనే ఆమె గోడను నిర్మించి... ఆపై అన్యాయంగా తనపై తిరగబడుతున్నారని వివరించారు. ఈ విషయంపై తాను పోలీసు స్టేషన్ కు వెళ్లిన న్యాయం జరగడం లేదన్నారు. స్థానిక వైసీపీ నాయకుడైన సజ్జల సూర్య నారాయణ రెడ్డి తనకు న్యాయం జరగకుండా అడ్డుపడుతున్నాడని వాపోయారు. కావున తమ యందు దయ వంచి తమ సమస్యను పరిష్కరించాలని నేతలు ఏపీ సీవోబీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయ సెక్రటరీ పరుచూరి అశోక్ బాబులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.అన్నమయ్య జిల్లా, కురబలకోట మండలం, అంగళ్ళు గ్రామానికి చెందిన వుండు రేపన చిన్నప్ప గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. "తుమ్మ చెట్లపల్లి గ్రామంలో సర్వే నెం. 226లో ఎం - 24 సెంట్లు ఖాతా నెంబరు 673 మరియు ఖాతా నెంబరు 506 (1బి) నమూన (ఆర్.ఓ.ఆర్) ప్రకారం భూమి స్టోరు మోహన కొన్నారు. అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం, పి అండ్ టి కాలనీ, డోరు నెం. 2-282-ఎ-10/2 ఉండే లేట్ చిలక సయ్యద్ పీర్ కుమారుడు చిలక సాహెబ్ పీర్ రూ.15,00,000/- మాట్లాడి సెటిల్మెంటు రూ.4,00,000/- లు అడ్వాన్సు ఇచ్చి రూ.11,00,000/- మూడు నెలలు తరువాత ఇస్తామని.. అగ్రిమెంటు రాశారు. మిగతా డబ్బులు ఇవ్వడానికి చాలా ఇబ్బంది పెడుతున్నారు. దీనిపై పోలీసు స్టేషన్ కు కూడా వెళ్లాం. దీనిపై సత్వర న్యాయం కావాలని కోరుతున్నాం".కృష్ణా జిల్లా ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామానికి చెందిన మునిపల్లి బుజ్జి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ప్రభుత్వ భూమిని తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించారని పేర్కొన్నారు. "ఘంటసాల మండలం శ్రీకాకుళం రెవిన్యూ పాప వినాశనం గ్రామపంచాయతీ పరిధిలో 2008 సంవత్సరంలో పేదవారికి నివాస స్థలాల నిమిత్తం గూడవల్లి బసవయ్యకు చెందిన 47సెంట్ల భూమి మరియు వసంతాడ సాంబశివరావు చెందిన 72 సెంట్లు భూమిని మొత్తం ఒక ఎకరం 19 సెంట్లు భూమిని ప్రభుత్వం సేకరించింది. తదుపరి గ్రామానికి చెందిన 42 మంది వివిధ వర్గాల వారికి రెండు సంఖ్యలు పట్టాలను ప్రభుత్వాలు ఇచ్చి ఉన్నారు కానీ ఇప్పటివరకు సదరు ఇళ్ల స్థలములను పట్టాల ప్రకారం ఫిజికల్ గా సర్వే చేసి సరిహద్దులను నిర్ణయించబడి ఉండలేదు. ఇది ఇలా ఉండగా 2019 సంవత్సరం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత గంటసాల మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కుంపటి నాగేంద్రబాబు మద్దతు మరియు సలహాతో వారి అనుచరులైన గూడవల్లి బసవయ్య వారి కుమారులు ఏడుకొండలు నాగరాజులు గ్రామానికి చెందిన గొరిపర్తి రామచంద్రరావు చావలి కృష్ణ కిషోర్ గార్ల సహాయంతో ఒక పార్టిషన్ డీడ్ తయారుచేసి రిజిస్టర్ చేయించారు". ఇలా ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా చూపించి అన్యాక్రాంతం చేశారు. దీనికి ఆనాటి వైసీపీ ఎమ్మెల్యే, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కుంపటి నాగేంద్ర బాబు అతని అనుచరులు సహకరించనట్లు పేర్కొన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# హైదరాబాద్‌లో ఉగ్రకుట్ర

● చంచల్ గూడ జైలు ములకత్ నుంచి ఉగ్రకుట్రకు ప్లాన్

● మూసారాంబాగ్, సైదాబాద్, మలక్‌పేట్ ప్రాంతాలపై పోలీసులు నిఘా



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః హైదరాబాద్‌లో ఉగ్రకుట్రకు ప్లాన్ జరుగుతున్నట్లు నిఘా వర్గాలు అనుమానం వ్యక్తం చేశాయి. చంచల్ గూడ జైలు మూలకత్ నుంచి ఉగ్రకుట్రకు ప్లాన్ చేస్తున్నట్లు అనుమానిస్తున్నారు. నగరంలో విధ్వంసానికి పథకం రచించినట్లు నిఘా వర్గాలు అనుమానం. జైలు నుంచే ప్రణాళికలు సాగినట్లు అనుమానిస్తున్నారు. వరుస పేలుళ్లకు కుట్ర చేస్తారన్న కేసులో ముగ్గురు నిందితులను ఇప్పటికే అరెస్టు చేశారు. నగరంలోని మూసారాంబాగ్, సైదాబాద్, మలక్‌పేట్ ప్రాంతాల పై పోలీసులు నిఘా పెట్టారు. లష్కరే-ఈ-తోయిబాకు చెందిన ఉగ్రవాది జైలు నుంచి కుట్ర చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. మూలకత్ కు వచ్చిన వ్యక్తులతో ఉగ్ర దాడులపై సంభాషణలు జరిపినట్లు సమాచారం. ఉగ్రవాది మూలకత్ కు వచ్చిన భార్య ద్వారా సమాచారం చేరవేసినట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉగ్ర కుట్ర నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. నగర వ్యాప్తంగా పటిష్ఠ భద్రత చేపట్టినట్లు తెలిపారు.ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుళ్లకు కుట్ర జరుగుతోందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఢిల్లీ ఎర్రకోట పరిసరాల్లో బాంబు పేలుళ్ల అలర్ట్ జారీ చేశారు. ఎర్రకోట ముందున్న చాందిని చౌక్ వద్దగల టెంపుల్ టార్గెట్ చేసినట్లుగా రిపోర్ట్ ఇచ్చింది ఇంటెలిజెన్స్. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా ఐ ఈ డి బ్లాస్ట్ లకు ప్రయత్నం చేసిందంటూ కేంద్రాన్ని, ఢిల్లీ పోలీసులను హెచ్చరించింది.



# తెలంగాణలో ఐసీసీఏ గ్లోబల్ సమ్మిట్ 2027

హైదరాబాద్ భాగ్యనగరం మరో అంతర్జాతీయ వేదికకు సిద్ధమవుతోంది. దేశంలోనే తొలి సారిగా హైదరాబాద్ నగరం లో 2027 జనవరిలో ఇంటర్నేషనల్ కార్రేటెడ్ కేస్ అసోసియేషన్ (ఐసిసిఏ ) నిర్వహించే ద్వైవార్షిక గ్లోబల్ సమ్మిట్ కు ఆతిథ్యం ఇవ్వనుంది. 64 ఏళ్ల ఐసీసీఐ చరిత్రలోనే ఈ ప్రతిష్ఠాత్మక సమ్మిట్ భారతదేశంలో నిర్వహించబడటం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇదే సమయంలో భారత్ ఐసిసిఐ సంస్థ బాధ్యతలు స్వీకరించడం ఈ ఘట్టాన్ని మరింత విశిష్టంగా నిలబెడుతోంది. ఇది తెలంగాణకు, అలాగే దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కొరగేటెడ్ ప్యాకేజింగ్ పరిశ్రమకు ఒక చారిత్రాత్మక మైలురాయి.

**2027 జనవరి 11, 12, 13 తేదీల్లో ప్రతిష్టాత్మక సమ్మిట్ హైటెక్స్‌లో నూతన ఆవిష్కరణలను ప్రదర్శించనున్న ఐసిసిఏ**

ICCA



ప్రపంచవ్యాప్తంగా కొరగేటెడ్ ప్యాకేజింగ్ పరిశ్రమకు ప్రాతినిధ్యం వహించే అగ్రగామి సంస్థ. ఐసిసిఏ పర్యావరణహిత, రీసైకిల్ చేయగల మరియు నూతన ఆవిష్కరణలతో కూడిన ప్యాకేజింగ్ పరిష్కారాలను ప్రోత్సహించడం దీని ప్రధాన లక్ష్యం. 2027 జనవరిలో హైదరాబాద్లో మూడు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. ఇవి నగరాన్ని గ్లోబల్ ఎకో-ఫ్రెండ్లీ ప్యాకేజింగ్ కేంద్రంగా నిలబెడతాయి. తెలంగాణకు గర్వకారణంగా, హైదరాబాద్కు చెందిన ఇద్దరు పరిశ్రమ నాయకులు ప్రస్తుతం ఐసిసిఏ గ్లోబల్ నాయకత్వంలో కీలక పదవులు నిర్వహిస్తున్నారు. వీరిలో ఎంఎల్ అగర్వాల్, సెంట్రల్ ఇండియా ప్యాకేజింగ్ చైర్మన్, ఐసిసిఏ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ చైర్మన్గా ఎన్నికై, 64 ఏళ్ల చరిత్రలో ఈ పదవిని చేపట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. ఇక రెండోది అంకిత్ అగర్వాల ఇతను సెంట్రల్ ఇండియా ప్యాకేజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఉంటూ ఐసిసిఏ ఇండియా డైరెక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. అంతే కాకుండా ఆయన ఎఫ్సిబీఎం అధ్యక్ష-ఎలెక్టా కూడా ఉన్నారు. ఈ ఇద్దరి కృషితోనే హైదరాబాద్ఐసిసిఏ గ్లోబల్ సమ్మిట్ 2027కు ఆతిథ్య నగరంగా ఎంపికైంది.ఎలేని డెస్పోటూ ఐసిసిఏ ప్రెసిడెంట్ సీఈఓ మరియు ఎఫ్ఈఎఫ్సిఓ డైరెక్టర్ జనరల్ గా విశేష అనుభవం కలిగిన నాయకురాలు. ఆమె యూరోపియన్ కమిషన్ మరియు ఐక్యరాజ్యసమితి వంటి సంస్థల్లో కూడా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆమె హాజరు ఈ సమ్మిట్ అంతర్జాతీయ ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తోంది.

### దేశంలో కొరగేటెడ్ ప్యాకేజింగ్ పరిశ్రమ విలువ రూ, 90 వేల కోట్లు

ఇదిలా ఉంటే ప్రస్తుతం భారతదేశంలో కొరగేటెడ్ ప్యాకేజింగ్ పరిశ్రమ విలువ సుమారు రూ 90 వేల కోట్లు గా ఉంది. అయితే ఇందులో భారత కొరగేటెడ్ ప్యాకేజింగ్ పరిశ్రమ విలువ సుమారు రూ. 55,000 కోట్లుగా ఉండి ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఒకటిగా నిలిచింది. ప్రపంచ మార్కెట్ విలువ 2024లో 170.96 బిలియన్ అమెరికన్ డాలర్లు కాగా, 2030 వరకు 5.1 శాతం వార్షిక వృద్ధిరేటుతో పెరుగనుంది. భారతీయ మార్కెట్ ప్రస్తుతం 7.8 బిలియన్ డాలర్లుగా ఉండి, 2033 నాటికి 18.6 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఈ వృద్ధికి ఈ-కామర్స్, ఎఫ్ఎంసీజీ , ఆహార, ఔషధ, ఎలక్ట్రానిక్స్ మరియు ఆర్గనైజ్డ్ రిటైల్ రంగాలు ప్రధానంగా ఆకర్షణగా ఉంటున్నాయి. ఈ పరిణామాలు తెలంగాణ మరియు హైదరాబాద్ ను గ్లోబల్ ఇండస్ట్రియల్ మ్యాప్ పై నిలబెడుతున్నాయి. ఐసీసీఏ గ్లోబల్ సమ్మిట్ 2027 ఆతిథ్యం ద్వారా భారత్ సస్టైనబుల్ ప్యాకేజింగ్ రంగంలో అంతర్జాతీయ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ చారిత్రాత్మక కార్యక్రమం పరిశ్రమకు కొత్త అవకాశాలు, ఆవిష్కరణలు మరియు అంతర్జాతీయ సహకారానికి దారితీస్తుంది. ఈ నేపథ్యంలోనే ఎంతో చరిత్ర కలిగిన అంతర్జాతీయ కొరగేటెడ్ ప్యాకేజింగ్ సంస్థ (ఐసిసిఏ ) తన ప్రతిష్టాత్మక 'గ్లోబల్ సమ్మిట్ 2027'ను హైదరాబాద్లో నిర్వహించబోతోంది. ఇటీవల హైటెక్స్లో జరిగిన ఈ సమ్మిట్ 'కర్టెన్ రైజర్' కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా హాజరైన సంజయ్ కుమార్ మాట్లాడుతూ కొరగేటెడ్ ప్యాకేజింగ్ కేవలం వస్తువుల రవాణాకే కాకుండా, ఆసుపత్రి పడకలు, కళాఖండాల తయారీలోనూ ఉపయోగపడటం ఆశ్చర్యకరమని సంజయ్ కుమార్ పేర్కొన్నారు. టోక్యో ఒలింపిక్స్లో వాడిన కార్డ్బోర్డ్ పడకలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పర్యావరణ హితం గా కొరగేటెడ్ ప్యాకేజింగ్ మెటీరియల్ సుమారు 95 శాతం పునర్వినియోగం (రీ సైకేబుల్ ) చేయదగినదని, ఇది పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని ఐసీసీఏ సీఈఓ ఎలేని డెస్పోటూ తెలిపారు. ఈ-కామర్స్,ఔషధ రంగాల విస్తరణ వల్ల 2033 నాటికి భారతీయ మార్కెట్ 18.6 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా.

### ఈ గ్లోబల్ సమ్మిట్ లో అట్ట పెట్టెలతో కళాఖండాల ప్రదర్శన !!

భవిష్యత్తు సస్టైనబిలిటీ ఆవిష్కరణలను నిర్మించేది ఉక్కు, ప్లాస్టిక్, కాంక్రీటు కాదు.. అది కాగితం అయితేనో ? ఒకప్పుడు ఏదైనా వస్తువును ప్యాకేజ్ చేయాలన్నా.. విగ్రహాలను నిర్మించాలన్నా ప్లాస్టిక్ తప్పని సరి అయ్యేది. ప్రస్తుత ప్రపంచం అంతా ఇప్పుడు అట్టపెట్టేల మయం అవుతోంది. ముఖ్యంగా కర్రుగేటెడ్ ప్యాకేజింగ్ (అట్టపెట్టెలు) ఇప్పుడు పరిశ్రమలు, డిజైన్, ఆవిష్కరణల రంగాలను కొత్తగా నిర్వచిస్తోంది. ఇది పర్యావరణహిం కూడా కావడం విశేషం. గ్రామీణ మార్కెట్లలో తాజా కూరగాయలను రక్షించడం నుంచి ఆన్లైన్లో ఆర్డర్ చేసిన స్మార్ట్ఫోన్ల వంటి వస్తువులను సురక్షితంగా దాచడం, లేదా పంపిణీ చేయడం వరకు అట్టపెట్టెలు ఉపయోగపడుతున్నాయి. తద్వారా ఈ గ్లోబల్ సమ్మిట్ కు వాటి శ్రేణి వెన్నెముకగా నిలుస్తోంది. ఖర్చు తక్కువ మరియు పర్యావరణ అనుకూలంగా వీటిని నిర్మించనున్నారు. ఈ అట్టపెట్టలకు సంబంధించిన సమగ్ర వివరాలు ఒక సారి తెలుసుకుందామా మరి !!

తెలుగు రాష్ట్రాల్లో లాజిస్టిక్స్ రంగం ఎంతో అభివృద్ధి చెందింది. ఇది రవాణా మరియు పంపిణీ వ్యవస్థ తోనే ముగియదు. టోక్యో ఒలింపిక్స్ గేమ్స్ లో 2020లో జరిగిన ఒలింపిక్స్ గేమ్స్ సందర్భంగా క్రీడాకారులు కర్రుగేటెడ్ కార్డ్బోర్డ్తో తయారు చేసిన పడకలపై విశ్రాంతి తీసుకున్న విషయం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. తేలికగా ఉండే, బలమైన, పూర్తిగా రీసైకిల్ చేయగలిగే ఈ పడకలు పెద్ద స్థాయి సంస్థల్లో కూడా ఇంజినీర్డ్ పేపర్ ప్రత్యామ్నాయంగా నిలవగలదని చూపించాయి. ప్రపంచవ్యాప్తంగా విపత్తు సహాయ శిబిరాలు, తాత్కాలిక ఆసుపత్రులు, మాడ్యులర్ ఫర్నిచర్, పోర్టబుల్ టాయిలెట్లు, ఎగ్జిబిషన్ స్టాళ్లు, కార్డ్బోర్డ్ కాఫిన్లు వరకు ఈ పదార్థం వినియోగంలోకి వచ్చింది.



### కార్డు బోర్డులతోనూ అద్భుతాల ప్రపంచం

కార్డ్ బోర్డ్ " అనే థీమ్ కేఫే ఇక్కడ ఏర్పాటు కానుంది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్లో ఒకప్పుడు " కార్డ్ బోర్డ్ " అనే థీమ్ కేఫే ఏర్పాటులో ప్రాచుర్యం పొందింది. కుర్చీలు, టేబుళ్లు, లైటింగ్ ఫిక్చర్లు, గోడ ప్యానెల్స్, సైన్బోర్డులు, మెనూ కార్డులు అన్నీ కర్రుగేటెడ్ పదార్థంతో రూపొందించినవే. ఇంకా చెప్పాలంటే ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ మహమ్మారి సమయంలో హోటళ్లు , వాణిజ్య సంస్థలు మూతపడే వరకు ఈ ఎకో-ఫ్రెండ్లీ కేఫే దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఈ వినూత్న అన్వయాలను ఇటీవల హైదరాబాద్ హైటెక్స్ లో నిర్వహించిన ఐసిసిఏ గ్లోబల్ సమ్మిట్ 2027 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఈ అట్టపెట్టల నిర్మాణ వస్తువులను ప్రదర్శించారు.

ఐసిసిఏ 64 సంవత్సరాల చరిత్రలో ఈ ప్రతిష్టాత్మక పదవిని చేపట్టిన మొదటి భారతీయుడు – సెంట్రల్ ఇండియా ప్యాకేజింగ్ చైర్మన్ మరియు ఐసిసిఏ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ చైర్మన్ ఎంఎల్ అగర్వాల్ మాట్లాడుతూ, కోరుగేటెడ్ ప్యాకేజింగ్ ఆవిష్కరణ, స్థిరత్వం మరియు వృద్ధికి అంతులేని అవకాశాలను అందిస్తుందని అన్నారు. హైదరాబాద్ ఈ సమ్మిట్‌ను నిర్వహించడం పరిశ్రమ నాయకత్వం యొక్క సమిష్టి కృషి ఫలితమని ఆయన పేర్కొన్నారు.2027 జనవరి 11 నుండి 13 వరకు జరగనున్న ఐసిసిఏ గ్లోబల్ సమ్మిట్ 2027 కోసం హైదరాబాద్‌ను ఆతిథ్య నగరంగా పొందడంలో వారి సమన్వయ ప్రయత్నాలు కీలక పాత్ర పోషించాయని సెంట్రల్ ఇండియా ప్యాకేజింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐసిసిఏ బోర్డులో ఇండియా డైరెక్టర్ మరియు ఎఫ్‌సిబిఎం అధ్యక్షుడిగా ఎన్నికైన అంకిత్ అగర్వాల్ అన్నారు.

ఇంటర్నేషనల్ కోరుగేటెడ్ కేస్ అసోసియేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎలెని డెస్పోటౌ మాట్లాడుతూ, స్థిరత్వం గురించి చర్చించినప్పుడల్లా, కోరుగేటెడ్ ప్యాకేజింగ్ మొదట గుర్తుకు వస్తుందని అన్నారు. కోరుగేటెడ్ ప్యాకేజింగ్ దాదాపు 95% పునర్వినియోగపరచదగినదని మరియు ప్రపంచవ్యాప్తంగా అత్యంత పునర్వినియోగపరచదగిన ప్యాకేజింగ్ మెటీరియల్‌లలో ఒకటి అని ఆమె అన్నారు. తన భారతదేశ పర్యటనను భారతదేశానికి రెండవది మరియు హైదరాబాద్‌కు మొదటిది అని అభివర్ణిస్తూ, దేశంలో ఉండటం తనకు ఆనందంగా ఉందని మరియు దాని పరిశ్రమ వృద్ధిని చూసి ముగ్ధురాలయ్యానని ఆమె అన్నారు.

జనవరి 2027లో హైదరాబాద్ మూడు ప్రధాన మురిగే ప్యాకేజింగ్ పరిశ్రమ కార్యక్రమాలను నిర్వహిస్తుందని వక్తలు ప్రకటించారు: ఐసిసిఏ గ్లోబల్ సమ్మిట్ 2027, యుఎస్ డాలర్లు 8.9 బిలియన్లకు పైగా పరిశ్రమ అమ్మకాలు కలిగిన 3,000 కంటే ఎక్కువ మంది తయారీదారులకు ప్రాతినిధ్యం వహించే ఎఫ్‌సిఎంబి కొర్రుప్యాక్ సమ్మిట్ 2027 మరియు 250 కంటే ఎక్కువ మంది ఎగ్జిబిటర్లు, 1,500 మంది ప్రతినిధులు మరియు 300 మంది అంతర్జాతీయ పరిశ్రమ నాయకులు పాల్గొనే ప్రపంచ ప్రదర్శన అయిన కొర్రుప్యాక్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పో 2027. ఈ కార్యక్రమాలు హైదరాబాద్‌ను పర్యావరణ అనుకూల ప్యాకేజింగ్ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఉంచుతాయి.

### ప్రపంచంలోనే అత్యంత వేగంగా





ప్రస్తుతం సుమారు 90,000 కోట్ల విలువైన భారతదేశపు మురిగే ప్యాకేజింగ్ పరిశ్రమ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వాటిలో ఒకటి. 2024లో యుఎస్ డాలర్లు 170.96 బిలియన్ల విలువైన ప్రపంచ కోరుగ్టెడ్ ప్యాకేజింగ్ మార్కెట్, 2025లో యుఎస్ డాలర్లు 179.5 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా వేయబడింది, ఇది 2030 నాటికి 5.1% సిఏజిఆర్ తో పెరుగుతుందని అంచనా వేయబడింది. భారతదేశం కీలకమైన వృద్ధి చోదక శక్తిగా ఉంటుందని అంచనా వేయబడింది, దేశీయ మార్కెట్ 2033 నాటికి 9.6% సిఏజిఆర్ తో యుఎస్ డాలర్లు 7.8 బిలియన్ల నుండి యుఎస్ డాలర్లు 18.6 బిలియన్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది, దీనికి కామర్స్, ఎఫ్ఎంఎస్‌సి ఆహారం, ఫార్మాస్యూటికల్, ఎలక్ట్రానిక్స్ మరియు వ్యవస్థీకృత రిటైల్ రంగాలు దోహదపడతాయి.

కర్టెన్ రైజర్ కార్యక్రమానికి 250 మందికి పైగా పరిశ్రమ అనుభవజ్ఞులు హాజరయ్యారు. నిర్వాహకులు కోరుగ్టెడ్ ప్యాకేజింగ్ మెటీరియల్‌తో తయారు చేసిన కళాఖండాలను ప్రదర్శించారు, వీటిలో ఫంక్షన్ కోసం ఉపయోగించిన పోడియం మరియు ముఖ్య అతిథికి ప్రత్యేకంగా రూపొందించిన ఫోటో ఫ్రేమ్ ఉన్నాయి, ఇది కోరుగ్టెడ్ బోర్డు అప్లికేషన్ల సృజనాత్మకత మరియు బలాన్ని ప్రదర్శిస్తుంది.

"ముడతలు పెట్టిన ప్యాకేజింగ్ కేవలం ఒక పెట్టె కాదు – ఇది ఆధునిక సరఫరా గొలుసులకు వెన్నెముక. వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఔషధాల నుండి ఇ-కామర్స్ మరియు ఎలక్ట్రానిక్స్ వరకు, ముడతలు పెట్టిన ప్యాకేజింగ్ ఉత్పత్తులు వినియోగదారులకు సురక్షితంగా, సమర్థవంతంగా మరియు స్థిరంగా చేరేలా చేస్తుంది. దాని బలం-బరువు నిష్పత్తి, పునర్వినియోగపరచదగినది మరియు ఖర్చు-సమర్థత నేటి వేగంగా కదిలే ఆర్థిక వ్యవస్థలో దీనిని అనివార్యమైనదిగా చేస్తాయి, " స్థిరత్వాన్ని నొక్కి చెబుతూ, ముడతలు పెట్టిన ప్యాకేజింగ్ బయోడిగ్రేడబుల్ అని, ఎక్కువగా పునరుత్పాదక వనరుల నుండి తయారు చేయబడిందని మరియు అధిక పునర్వినియోగపరచదగినది. "ఉపయోగించిన ప్రతి కార్టన్‌ను తిరిగి కాగితంగా మార్చవచ్చు మరియు విలువ గొలుసులోకి తిరిగి ప్రవేశపెట్టవచ్చు. అది చర్యలో నిజమైన పర్యావరణ బాధ్యత" డిజైనర్లు, ఆర్కిటెక్టులు కర్రుగేటెడ్ బోర్డును సృజనాత్మక మాధ్యమంగా స్వీకరించడం, కేఫేలు, రిటైల్ ఇంటీరియర్లు, ట్రేడ్ షో బూత్లు, శిల్ప కళాఖండాలు, ఇన్స్టాలేషన్లు ఇలా జీవ పరిమాణ విగ్రహాల వరకు ఇంజినీర్డ్ పేపర్తో రూపొందించినవే కావడం విశేషం. బయోడిగ్రేడబిలిటీ, శబ్ద నియంత్రణ, ఇన్సులేషన్, అనుకూలీకరణ సౌలభ్యం దీన్ని గ్రీన్ బిల్డింగ్ మెటీరియల్గా నిలబెడుతున్నాయి. ఈ రంగంలో ముంబైకి చెందిన జయ్నా ప్యాకేజింగ్ సంస్థ అధినేత హరేష్ మెహతా ప్రముఖ ఆవిష్కర్త గా కృషి చేస్తు వస్తున్నారు. అతను వయస్సు పరంగా 74 ఏళ్ల వయసులో ఉన్నా కూడా 65కి పైగా వస్తు డిజైన్లు, పేటెంట్లు సాధించిన ఆయన "క్రేడిల్ టు కాఫిన్" (తొట్లె నుండి శవ పేటిక) పరిష్కారాల వరకు కార్డ్బోర్డ్తో రూపొందిస్తున్నారు. పడవెళ్లిపోతుందిరా.. ఓ మానవుడా అని పాట పాడుతూ 8825 అడుగుల పరిమాణంలో పడవను కూడా తయారు చేశాడు. ఫర్నిచర్ తయారీ, ఎగుమతులు, వుడ్-ఫ్రీ కాన్వాస్, పోర్టబుల్ టాయిలెట్లు, చిన్నపాటి నివాస గృహాలు.. అన్నీ ఆయన ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. క్యాన్సర్ వ్యాధిని జయించిన మెహతా అనారోగ్య సమయంలో కూడా ఒక్కరోజు కూడా తన క్రియేటివిటీ పనిని మానలేదని చెబుతారు. " పని అనేది వృత్తిపరంగా దేవుడిని మొక్కడమే " అని ఆయన అంటారు.

**కే నరేష్ గౌడ్ తెలంగాణ బ్యూరో ప్రతినిధి**
**9603462268**



### చర్చించే అంశాలు ఇవే



1. ఐసిసిఏ గ్లోబల్ సమ్మిట్ 2027 సమ్మిట్లో అంతర్జాతీయ పరిశ్రమ నాయకులు, విధాన నిర్ణేతలు, సాంకేతిక నిపుణులు పాల్గొని సస్టైనబిలిటీ, ఆటోమేషన్, ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలపై చర్చించనున్నారు.
2. ఎఫ్సిబీఎం కొర్రుప్యాక్ ఈ సమ్మిట్ లో ప్రధాన ఆకర్షణ. దేశవ్యాప్తంగా 3,000కు పైగా తయారీదారులను ప్రతినిధ్యం వహిస్తున్న ఎఫ్సిబిఎం సంస్థ వార్షిక ప్రధాన సదస్సు ఇది. పరిశ్రమ విక్రయాలు 8.9 బిలియన్ అమెరికన్ డాలర్లకు మించిన స్థాయిలో ఉన్నాయి. ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ వేదిక పరిశ్రమ విధాన చర్చలు మరియు సహకారానికి ముఖ్య వేదికగా ఎదిగింది.
3. కొర్రుప్యాక్ ఇంటర్నేషనల్ ఎక్స్పో 2027. అత్యాధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం, సస్టైనబుల్ మెటీరియల్స్ మరియు నూతన తరం ప్యాకేజింగ్ పరిష్కారాలను ప్రదర్శించే ప్రపంచ స్థాయి ప్రదర్శన ఇది. 250కు పైగా గ్లోబల్ ఎగ్జిబిటర్లు, 1,500కు పైగా ప్రతినిధులు, 300కు పైగా అంతర్జాతీయ పరిశ్రమ నాయకులు పాల్గొననున్నారు. ఇది సాంకేతిక మార్పిడి మరియు పెట్టుబడులకు వేదికగా నిలుస్తుంది.

### ఆర్థిక రంగం బలోపేతంకు యత్నం



అట్ట పెట్టెల ప్యాకేజింగ్ ఆర్థికంగా కూడా బలమైన రంగంగా అభివృద్ధి చెందేలా ప్రయత్నాలు చేస్తున్నారు. వేలాది ఎంఎస్ఎంఈలకు ఉపాధి, తయారీ, లాజిస్టిక్స్, రీసైక్లింగ్ రంగం ఎన్నో ఉద్యోగావకాశాలు కల్పిస్తోంది. ఈ-కామర్స్, ఫార్మా, ఎఫ్ఎంసీజీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ డెలివరీ రంగాల వృద్ధితో డిమాండ్ మరింత పెరుగుతోంది. తేమ నిరోధకత, అధిక బలం, బ్రాండింగ్ సామర్థ్యం, స్మార్ట్ ట్రాకింగ్ వంటి నూతన లక్షణాలతో కార్గేటెడ్ బోర్డులు అభివృద్ధి చెందుతున్నాయి.

హైదరాబాద్ వేదికగా ఈ గ్లోబల్ సమ్మిట్ ఆతిథ్యం ఇస్తు కార్డ్బోర్డ్ వినియోగంలో మరిన్ని అద్భుతాలను చూపబోతోంది. సస్టైనబిలిటీ ఇక ఎంపిక కాదు.. అవసరం కూడా అని, కర్రుగేటెడ్ ప్యాకేజింగ్ ఆవిష్కరణ, స్థిరత్వం, అభివృద్ధికి అంతులేని అవకాశాలను అందిస్తోందని తెలుపబోతోంది. అది కూడా ఎన్నో విప్లవాత్మక పరిష్కారాలు సాధారణ అట్టపెట్టెల రూపంలోనే మన ముందు ఆవిష్కృతం కానుండడం విశేషం.

## "నా స్టైలే ఇంత.. మైండ్‌సెట్ మార్చుకోను!"

### హ్యాట్రిక్ డకౌట్లపై అభిషేక్ శర్మ షాకింగ్ రియాక్షన్..



అభిషేక్ శర్మ అంటేనే ప్రత్యర్థి జట్టుకు చుక్కలు చూయిస్తాడని నమ్మకం. ఓపెనర్‌గా రంగంలోకి దిగి బౌలర్లకు చుక్కలు చూయిస్తాడు. అయితే.. తాజాగా జరుగుతున్న టీ20 వరల్డ్ కప్‌లో మాత్రం సీన్ రివర్స్ అయ్యింది. మూడు మ్యాచుల్లో అభిషేక్ డకౌట్ అయ్యాడు. దీంతో అనేక విమర్శలను ఎదుర్కొన్నాడు అభిషేక్.. ఆదివారం దక్షిణాఫ్రికాతో జరగనున్న భారత్ తొలి సూపర్ ఎయిట్ మ్యాచ్‌కు ముందు తన ఆటతీరుపై అభిషేక్ స్పందించాడు. గత మూడు ఇన్నింగ్స్‌లలో తాను ఎలాంటి పరుగులు చేయకపోయినా సరే, తన ఆడే విధానాన్ని (ఇంటెంట్), తన ప్రిపరేషన్ ప్రాసెస్‌ను ఏమాత్రం మార్చుకోబోనని స్పష్టం చేశాడు. స్టార్ స్పోర్ట్స్ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేసిన ఓ వీడియోలో అభిషేక్ మాట్లాడుతూ.. "నేను నా బ్యాటింగ్‌ను ఎప్పుడూ ఆస్వాదిస్తాను. రెండేళ్ల క్రితమే నేను ఒత్తిడి తీసుకోవడం మానేశాను. ఎందుకంటే కేవలం ప్రాసెస్ మాత్రమే నా చేతుల్లో ఉంటుందని నేను బలంగా నమ్ముతాను. అది ప్రాక్టీస్ అయినా, ట్రైనింగ్ అయినా సరే దాన్ని నేను కచ్చితంగా చేస్తాను, భవిష్యత్తులో కూడా చేస్తూనే ఉంటాను. నా ప్రాసెస్‌ను, మైండ్‌సెట్‌ను నేనెప్పటికీ మార్చుకోను" అని తేల్చి చెప్పాడు.

ఒక బ్యాటర్ కెరీర్‌లో ఎత్తుపల్లాలు సహజమని అభిషేక్ ఈ వీడియోలో వెల్లడించాడు. ఫామ్ గురించి అనవసరమైన ఒత్తిడికి గురికావడం మానేశానని స్పష్టం చేశాడు. ఇటీవల తన ప్రదర్శన గురించి ఆందోళన చెందకుండా కేవలం తన ప్రాసెస్ పైనే దృష్టి పెడతానని తెలిపాడు. "ఎలాంటి ఒత్తిడి తీసుకోకపోవడాన్ని నేను ఎంజాయ్ చేస్తున్నాను. బ్యాటర్‌గా ఎప్పుడూ ఎత్తుపల్లాలు ఎదురవుతూనే ఉంటాయి. కొన్నిసార్లు బాగా పరుగులు చేస్తాం, కొన్నిసార్లు అస్సలు చేయలేం. కానీ, నేను కచ్చితంగా ఇలాగే, ఇదే ఉద్దేశంతో (ఇంటెంట్) ఆడాలని వ్యక్తిగతంగా ఒక దశలో నిర్ణయించుకున్నాను. ఇది అన్ని సందర్భాల్లోనూ నాకు సానుకూల ఫలితాలను ఇవ్వకపోవచ్చు, కానీ నా ఇంటెంట్ లేదా ప్రాసెస్‌ను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చుకోబోను" అని వివరించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసిన అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు అభిషేక్ వ్యాఖ్యలను సమర్థిస్తుంటే.. మరి కొందరు మత్రం ఇక ముందు మ్యాచుల్లో అభిషేక్‌ను పక్కన పెట్టడమే మంచిదని సలహా ఇస్తున్నారు.

## టీమిండియాకు ఎదురుదెబ్బ..

### స్టార్ ప్లేయర్‌కు గాయం!



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో కీలకమైన సూపర్-8 దశ ముందు టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ నెట్స్‌లో గాయపడ్డాడు. సూపర్-8 దశలో సౌతాఫ్రికాతో మ్యాచ్ నేపథ్యంలో శుక్రవారం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్న సిరాజ్.. బౌలింగ్ చేస్తుండగా గాయపడ్డాడు. అతను వేసిన బంతిని హార్దిక్ పాండ్యా బలంగా కొట్టాడు. అది కాస్త సిరాజ్ ఎడమ మోకాలికి బలంగా తగిలింది. దాంతో అతను నొప్పితో విలవిల్లాడిపోయాడు.

ఫిజియో అతనికి సపర్యలు చేశాడు. కాసేపటికి నెట్స్ నుంచి సిరాజ్ వెళ్లిపోయాడు. దాంతో సిరాజ్ గాయంపై ఆందోళన నెలకొంది. ఈ మెగా టోర్నీలో మహమ్మద్ సిరాజ్ ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన సంగతి తెలిసిందే. మెగా టోర్నీ ప్రారంభానికి ముందు సౌతాఫ్రికాతో వార్మప్ మ్యాచ్‌లో హర్షిత్ రాణా గాయపడటంతో అనూహ్యంగా సిరాజ్ జట్టులోకి వచ్చాడు. అమెరికాతో మ్యాచ్‌కు జస్‌ప్రీత్ బుమ్రా అనారోగ్యంతో దూరమవడంతో తుది జట్టులోకి వచ్చాడు. ఈ మ్యాచ్‌లో సిరాజ్ మూడు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత బుమ్రా రీఎంట్రీ ఇవ్వడంతో సిరాజ్ బెంచ్‌కే పరిమితమయ్యాడు.

మాజీలపై షాదాబ్ ఖాన్ 'సర్జికల్ స్ట్రైక్': వార్ మామూలుగా లేదుగా!మాజీలపై షాదాబ్ ఖాన్ 'సర్జికల్ స్ట్రైక్': వార్ మామూలుగా లేదుగా!

సూపర్-8 దశకు ముందు అతను గాయపడటంతో భారత అభిమానుల్లో ఆందోళన నెలకొంది. బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌కు బ్యాకప్‌గా కొనసాగుతున్న సిరాజ్ జట్టుకు దూరమైతే ఎవర్ని ఎంపిక చేస్తారనే చర్చ జరుగుతుంది. మరోవైపు సిరాజ్ గాయంపై బీసీసీఐ ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. అతని గాయం చిన్నదేనని జట్టుకు దూరమయ్యే పెద్దది కాదని ప్రచారం జరుగుతోంది. ఈ మెగా టోర్నీలో వరుసగా నాలుగు విజయాలతో టీమిండియా జోరుమీద ఉంది. అమెరికాతో మినహా మిగతా మూడు మ్యాచ్‌ల్లో ఏ పక్ష విజయాలు నమోదు చేసింది. అజేయంగా సూపర్-8 చేరిన భారత్.. అదే జోరును కొనసాగించి ఫైనల్ చేరాలనుకుంటుంది. సోమవారం అహ్మదాబాద్ వేదికగా రాత్రి 7 గంటలకు జరిగే సూపర్-8 పోరులో సౌతాఫ్రికాతో అమీతుమీ తేల్చుకోనుంది. డిసెంబర్ 26న జింబాబ్వేతో, మార్చి 1న వెస్టిండీస్‌తో తమ తదుపరి సూపర్-8 మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మూడు మ్యాచ్‌ల్లో కనీసం రెండు విజయాలు సాధిస్తేనే టీమిండియా సెమీఫైనల్ చేరనుంది.

## "భారతీయుడిని కోచ్‌గా నియమించుకోండి"

### పాకిస్థాన్ కోచ్‌పై కైఫ్ సెన్సేషనల్ కామెంట్స్!



టీ20 ప్రపంచకప్‌లో భారత్ చేతిలో పాకిస్థాన్ ఘోర పరాజయం పాలవ్వడంపై ఇప్పటికీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పాక్ కోచ్ మైక్ హెస్సన్ అనుసరించిన వ్యూహాలపై టీమిండియా మాజీ క్రికెటర్ మొహమ్మద్ కైఫ్ నిప్పులు చెరిగారు. కొలంబో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 61 పరుగుల తేడాతో పాక్‌ను చిత్తుచిత్తుగా ఓడించిన సంగతి తెలిసిందే. ఐపీఎల్‌లో కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉన్న ప్రస్తుత పాక్ హెడ్ కోచ్ మైక్ హెస్సన్, భారత్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారని కైఫ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మొహమ్మద్ కైఫ్ మాట్లాడుతూ.. "స్లో పిచ్‌పై టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోవడం ఏంటి? హెస్సన్ ఫ్రీగా డబ్బులు తీసుకుంటున్నారా?" అంటూ కైఫ్ ఘాటుగా ప్రశ్నించారు. పాక్ జట్టు కొత్త కెప్టెన్ సల్మాన్ అఘాకు అనుభవం లేకపోయినా, అనుభవజ్ఞుడైన కోచ్ సరైన సలహాలు ఇవ్వడంలో విఫలమయ్యారని విమర్శించారు. సాధారణంగా లెగ్ స్పిన్నర్లను పవర్‌ప్లే తర్వాత (6 ఓవర్ల తర్వాత) బౌలింగ్‌కు దించుతారు. కానీ, పాకిస్థాన్ అబ్రార్ అహ్మద్‌ను 4వ ఓవర్‌లోనే రంగంలోకి దించి తప్పు చేసిందని కైఫ్ అభిప్రాయపడ్డారు. కొత్త బంతితో లెగ్ స్పిన్ వేయడం కష్టమని, దానివల్ల రన్లు ఎక్కువగా వచ్చాయని, ఆ తర్వాత ఆ బౌలర్‌ను జట్టు నుంచి తొలగించడం దారుణమని అన్నారు.

## ఆసీస్ గడ్డపై దుమ్మురేపిన

# మన అమ్మాయిలు



ఆస్ట్రేలియా పర్యటనలో భారత మహిళా జట్టు అద్భుతం చేసింది. ఆసీస్ గడ్డపై టీమ్ఇండియా తొలిసారి టీ20 సిరీస్‌ను గెలుచుకుంది. మూడు టీ20ల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. అడిలైడ్ వేదికగా జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. స్మృతి మంధాన (82), జెమీమా రోడ్రిగ్స్ (59) హాఫ్ సెంచరీలు చేశారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ఆసీస్ 159/9 స్కోరుకే పరిమితమైంది. ఆష్లే గార్డెనర్ (57) అర్ధశతకం సాధించినా ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. భారత బౌలర్లలో శ్రేయాంకపాటిల్ 3, శ్రీ చరణి 3, అరుంధతి రెడ్డి 2, రేణుకా సింగ్ ఠాకూర్ ఒక వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా స్మృతి మంధాన నిలిచింది. తొలి మ్యాచ్‌లో భారత్ విజయం సాధించగా.. రెండో టీ20లో ఆసీస్ గెలిచింది.



**స్మృతి - జెమీమా కీలక భాగస్వామ్యం..**

సిరీస్ విజేతను తేల్చే మ్యాచ్ కావడంతో టాస్ నెగ్గిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది.

దూకుడుగా ఆడే ఓపెనర్ షఫాలీ వర్మ (7) త్వరగానే పెవిలియన్‌కు చేరింది. అయితే, ఆ తర్వాత వచ్చిన జెమీమా రోడ్రిగ్స్‌తో కలిసి స్మృతి మంధాన ఇన్నింగ్స్‌ను నిర్మించింది. వీరిద్దరూ రెండో వికెట్‌కు సెంచరీ (121 పరుగులు) భాగస్వామ్యం నిర్మించారు.

ఆఖర్లో రిచా ఘోష్ (18: 7 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్) వేగంగా ఆడింది. స్వల్ప వ్యవధిలో రెండు రనౌట్లు కావడంతో టీమ్ఇండియా అనుకొన్నంత స్కోరును రాబట్టలేకపోయింది. కెప్టెన్ హర్మన్ (4 బంతుల్లో 2 పరుగులు) అజేయంగా నిలిచినా దూకుడుగా పరుగులు చేయలేకపోయింది. ఆసీస్ బౌలర్లలో అన్నాబెల్ సదర్లాండ్ 2.. కిమ్ గార్త్, సోఫీ చెరో వికెట్ తీశారు.

# దక్షిణాఫ్రికాతో ఆడే భారత్ ఫైనల్ టీమ్ ఇదే!

- నేడు తలపడనున్న భారత్, దక్షిణాఫ్రికా
- సంజూ శాంసన్ రిటర్న్, బౌలింగ్‌లో కీలక మార్పులు

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఈరోజు నుంచి సూపర్-8 మ్యాచ్‌లు ఆరంభం కానున్నాయి. నేడు కొలంబోలో పాకిస్తాన్, న్యూజీలాండ్ టీమ్స్ తలపడనున్నాయి. ఇక భారత్, దక్షిణాఫ్రికా జట్లు ఆదివారం (ఫిబ్రవరి 22) తలపడనున్నాయి. ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో రాత్రి 7 గంటలకు ఆరంభం కానుంది. టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో ఈ రెండు తలపడగా.. భారత్ గెలిచి టైటిల్ ఎగరేసుకుపోయింది. మరోసారి దక్షిణాఫ్రికాపై గెలిచి సూపర్-8లో ముందడుగు వేయాలని టీమిండియా చూస్తోంది. భారత్‌పై గెలిచి ఫైనల్ ప్రతీకారం తీర్చుకోవాలని సఫారీలు చుస్తున్నారు. ఈ నేపథ్యంలో మ్యాచ్ రసవత్తరంగా సాగే అవకాశాలు ఉన్నాయి.

దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌కు ముందు టీమిండియా నెట్ ప్రాక్టీస్‌లో ఆసక్తికర పరిణామాలు కనిపించాయి. ముఖ్యంగా కేరళ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ అహ్మదాబాద్‌లో సుదీర్ఘ సమయం నెట్స్‌లో చెమటోడ్చాడు. సంజూ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న తీరు చూస్తుంటే.. దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో ప్లేయింగ్ 11లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. యువ ఆటగాడు తిలక్ వర్మ స్థానంలో అతడు ఆడే అవకాశాలు ఉన్నాయి. గత కొన్ని మ్యాచ్‌లుగా ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడంతో.. తెలుగు ఆటగాడు తిలక్‌ను పక్కన పెట్టి సంజూకు అవకాశం ఇవ్వాలని టీమ్ మేనేజ్‌మెంట్ చూస్తున్నట్లు తెలుస్తోంది. మిడిల్ ఆర్డర్‌ను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

వరుసగా మూడు డకౌట్స్ అయిన ఓపెనర్ అభిషేక్ శర్మపై టీమ్ మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచనుంది. సూపర్-8 లాంటి కీలక దశలో అతడు లయ అందుకుంటే టీమిండియాకు మంచి ఆరంభం దక్కుతుంది. ఇషాన్ కిషన్ ఇప్పటికే మెరుపులు మెరిపిస్తున్నాడు. కిషన్ నుంచి మరో కీలక ఇన్నింగ్స్ జట్టు కోరుకుంటోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య పరుగులు చేస్తుండడం కలిసొచ్చే అంశం. ఇక హిట్టర్ శివమ్ దూబే మంచి దూకుడు మీదున్నాడు. అతడు బాదే సిక్సులు చూస్తే మతిపోతోంది. రింకూ సింగ్ తనకు వచ్చిన అవకాశాల్లో రఫ్ఫాడిస్తున్నాడు.

బౌలింగ్ లైనప్‌లో కూడా కొన్ని అనూహ్య మార్పులు జరిగనున్నట్లు తెలుస్తోంది.



వాషింగ్టన్ సుందర్ స్థానంలో స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. బ్యాటింగ్ డెప్త్‌తో పాటు పొదుపైన బౌలింగ్ కోసం అక్షర్ వైపు మేనేజ్‌మెంట్ మొగ్గు చూపుతోందట. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ స్థానంలో లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ జట్టులోకి వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. పిచ్ కండిషన్స్, డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ అవసరం దృష్ట్యా అర్ష్‌దీప్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంబీర్ భావిస్తున్నారట. బుమ్రా, చక్రవర్తి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దక్షిణాఫ్రికా వంటి బలమైన జట్టును ఢీకొట్టడానికి ఈ మార్పులు అవసరం అని ఫాన్స్, నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జట్టు మార్పులలో ఎంత నిజముందో తెలియాలంటే.. మరికొన్ని గంటలు వెయిట్ చేయాల్సిందే.

**భారత్ ఫైనల్ టీమ్స్:**

అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్.

# ఒత్తిడిలో ఉన్న భారత్‌ను ఓడిస్తాం



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా.. అసలు సిసలు పోరుకు సిద్ధమైంది. సూపర్-8లో భాగంగా ఆదివారం సౌతాఫ్రికాతో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్ నేపథ్యంలో తమ కంటే భారత్‌పైనే ఒత్తిడి ఎక్కువగా ఉందని సౌతాఫ్రికా హెడ్ కోచ్ షుక్రి కాన్రాడ్ అన్నాడు.

ఈ మ్యాచ్ నేపథ్యంలో శనివారం మీడియాతో మాట్లాడిన షుక్రి కాన్రాడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న భారత్ మీదే ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని చెప్పాడు. ఒత్తిడిలో ఏ జట్టు అయినా బలహీనపడుతుందని, దాన్ని క్యాష్ చేసుకొని విజయం సాధిస్తామని పేర్కొన్నాడు. 'భారత్ మీదే ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. సెమీఫైనల్స్ చేరుకునే విషయంలో టీమిండియాపైనే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. వారు ఫైనల్‌కు కూడా చేరుకుంటారు. అయితే ఒత్తిడిలో వారు బలహీనపడుతారు. దాన్ని క్యాష్ చేసుకుంటాం. నిజానికి మా ఇరు జట్ల మీదా ఒత్తిడి ఉంటుంది.

మేమంతా అత్యుత్తమ జట్టుతో మ్యాచ్ ఆడితే ఉండే ఒత్తిడి గురించి మాట్లాడుతున్నాం. నిజానికి వారు ఏ ఒత్తిడిలో ఉన్నారో తెలియదు. అభిషేక్ శర్మ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో వరుసగా డకౌట్ అయిన వ్యక్తి, జట్టులో తన స్థానం గురించి పడే ఒత్తిడి గురించి నేను మాట్లాడటం లేదు.'అని షుక్రి కాన్రాడ్ పేర్కొన్నాడు.

మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ అయినా అభిషేక్ శర్మకు టీమిండియా మేనేజ్‌మెంట్ అండగా నిలుస్తోంది. అతను వరల్డ్ నెంబర్ వన్ బ్యాటర్ అని, కీలక సమయంలో తప్పకుండా ఫామ్ అందుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. గతేడాది చివర్లో సౌతాఫ్రికా జట్టు భారత్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా 3-1తో గెలిచింది.

ఈ సిరీస్‌లో ఒక మ్యాచ్ వర్షం కారణంగా తుడిచి పెట్టుకుపోయింది. అయితే ద్వైపాక్షిక సిరీస్ ఫలితాలు ప్రపంచకప్ పోరుకు ఏ మాత్రం ప్రామాణికం కావని షుక్రి అన్నాడు. ఈ క్రమంలోనే భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగే సూపర్-8 పోరు హోరా హోరీగా ఉంటుందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేశవ్ మహారాజ్, జార్జ్ లిండేతో సౌతాఫ్రికా స్పిన్ విభాగం, క్వింటన్ డికాక్, ర్యాన్ రికెల్టన్, ఐడెన్ మార్క్రమ్, ట్రిస్టన్ స్టబ్స్ బ్యాటింగ్ దళం బలంగానే కనిపిస్తోంది.

# ఖాతా తెరవని జట్లకూ జాక్‌పాట్

టీ20 ప్రపంచకప్ 2026 రసవత్తరంగా సాగుతోంది. 20 జట్లతో మొదలైన ఈ మెగా టోర్నీలో ఇప్పటికే 12 జట్లు ఇంటిబాట పట్టాయి. అయితే, ఈ టోర్నీలో కనీసం ఒక్క మ్యాచ్‌లో కూడా విజయం సాధించలేకపోయిన జట్లపై ఇప్పుడు అందరి దృష్టి పడింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఒక్క మ్యాచ్ గెలవకపోయినా ఆ జట్లు ఖాళీ చేతులతో కాకుండా, కోట్ల రూపాయల ప్రైజ్ మనీతో తిరిగి వెళు తున్నాయి. అది ఎలాగో చదివేయండి..

**ఖాత్యా తెరవని ఆ మూడు జట్లు ఇవే..**

ఈ ప్రపంచకప్‌లో మొత్తం మూడు జట్లు, ఆడిన నాలుగు లీగ్ మ్యాచ్‌ల్లోనూ ఓటమి మూటగట్టుకున్నాయి. ఆ జట్లు ఏవంటే నమీబియా.. గ్రూప్-ఎలో ఉన్న నమీబియా.. భారత్, పాకిస్థాన్, నెదర్లాండ్స్, అమెరికా చేతిలో పరాజయం పాలైంది. నెక్ట్స్ కెనడా.. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్థాన్, యూఏఈ జట్లతో జరిగిన పోరులో కెనడా ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. తర్వాత ఒమన్. ఈ జట్టు జింబాబ్వే, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఐర్లాండ్ జట్ల చేతిలో ఓడిపోయి గ్రూప్ దశలోనే వెనుదిరిగింది. మిగిలిన 17 జట్లు టోర్నీలో కనీసం ఒక్క విజయాన్నైనా నమోదు చేయడం విశేషం.

**ఒక్కో జట్టుకు రూ.2 కోట్ల ప్రైజ్ మనీ..**

ఐసీసీ నిబంధనల ప్రకారం.. ఈ మెగా టోర్నీలో పాల్గొన్న ప్రతి జట్టుకు వారి ర్యాంకింగ్ ఆధారంగా ప్రైజ్ మనీ లభిస్తుంది. గత గణాంకాల ప్రకారం, ఈ టోర్నీలో 13 నుంచి 20వ స్థానాల మధ్య నిలిచిన జట్లకు సుమారు ఖువి225,000 అందజేస్తారు. అంటే భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.2 కోట్లతో సమానం. 9 నుంచి 12వ స్థానాల్లో నిలిచిన జట్లకు సుమారు రూ.2.25 కోట్లు (ఖువి247,500) లభిస్తాయి. దీని ప్రకారం, ఒక్క విజయం కూడా సాధించని ఒమన్, నమీబియా, కెనడా జట్లకు ఒక్కొక్కరికి కనీసం రూ.2 కోట్ల రూపాయల చొప్పున ఐసీసీ నుంచి అందనున్నాయి.

**ఈ నిధులు దేనికి ఉపయోగపడత్రాయంటే..**

అసోసియేట్ దేశాలైన ఈ జట్లకు అందించే ప్రైజ్ మనీ ఒక వరమనే చెప్పాలి. ఐసీసీ అందించే ఈ నిధులను ఆయా దేశాల్లో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి, యువ ఆటగాళ్లను ప్రోత్సహించడానికి, తదుపరి అంతర్జాతీయ టోర్నీల సన్నాహాల కోసం ఖర్చు ఉపయోగిస్తారు.



సూర్య
www.suryaa.com

# సినిమా

# మహేష్‌తో బాలీవుడ్ డైరెక్టర్



బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ అలీ అబ్బాస్ జాఫర్ -టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుల కలయిక ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. మహేష్ బాబును అలీ అబ్బాస్ జాఫర్ ఎందుకు కలిశారు? అంటూ ఒకటే ఆరాలు మొదలయ్యాయి. ఇటీవల అలీ అబ్బాస్ జాఫర్ తన ఎక్స్ ఖాతాలో మహేష్ బాబుతో ఉన్న ఫోటోను షేర్ చేశారు. అయితే ఇది ఏదైనా సినిమా కోసం జరిగిన భేటీ అని చాలా మంది భావించినా కానీ.. ప్రాథమిక సమాచారం ప్రకారం ఇది ఒక వాణిజ్య ప్రకటన చిత్రీకరణ కోసం జరిగిన కలయిక అని తెలుస్తోంది. మహేష్ బాబు పలు కోక్ బ్రాండ్ లకు అంబాసిడర్‌గా ఉన్న సంగతి తెలిసిందే. వీటిలో మౌన్ డ్యూ యాడ్ షూటింగ్ కోసం వీరిద్దరూ కలిసినట్లు వార్తలు వస్తున్నాయి. జాఫర్ ఈ సందర్భంగా చాలా ఎగ్జయిటింగ్ గా కనిపించారు. మహేష్ బాబుతో గడిపిన సమయం అద్భుతంగా ఉంది. గొప్ప గా కలిసిపోయి మాట్లాడుకున్నాం... గొప్ప ఎనర్జీ ఆయన... ఇలాగే వెలిగిపో మహేష్ బాబు! అంటూ జాఫర్ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. సినిమా చేసే అవకాశం ఉందా? ప్రస్తుతానికి వీరిద్దరి కలయికలో సినిమా గురించి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. కానీ జాఫర్ తన మాస్ యాక్షన్ చిత్రాలతో బ్లాక్ బస్టర్లు అందుకున్నాడు. టైగర్ జిందా హై, సుల్తాన్ లాంటి బ్లాక్ బస్టర్లను సల్మాన్ ఖాన్ కి అందించాడు. భవిష్యత్తులో మహేష్ కోసం ఒక భారీ యాక్షన్ స్క్రిప్ట్ సిద్ధం చేసే అవకాశం ఉందనే ఊహాగానాలు మొదలయ్యాయి. సల్మాన్ కి మహేష్ సన్నిహితుడే గనుక ఈ కాంబినేషన్ పాజిబుల్ అయ్యేందుకు అవకాశం ఉంది. ఒకవేళ మారిన మల్టీస్టారర్ ట్రెండ్ లో ఒక బాలీవుడ్ స్టార్, ఒక టాలీవుడ్ స్టార్ ని కలిపి సినిమా తీయాలనుకుంటే, సల్మాన్ - మహేష్ లను కలిపి అలీ అబ్బాస్ జాఫర్ ఏదైనా ప్రయత్నిస్తే బావుంటుందేమో! అని అభిమానులు సూచిస్తున్నారు. అలీ అబ్బాస్ జాఫర్ ప్రస్తుత ప్రాజెక్టులు: ప్రస్తుతం యష్ రాజ్ ఫిలిమ్స్ వైఆర్ఎఫ్ బ్యానర్‌లో అహాన్ పాండే-శార్వరీ వాఘ్‌లతో ఒక భారీ యాక్షన్ రొమాన్స్ చిత్రాన్ని జాఫర్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో బాబీ డియోల్ ఒక కీలక పాత్ర (నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్ర) పోషిస్తున్నట్లు సమాచారం. దీని షూటింగ్ 2026 మొదటి త్రైమాసికంలో ప్రారంభం కానుంది. డిటెక్టివ్ షేర్దిల్ అనే చిత్రానికి జాఫర్ రచయితగా, నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

వివాదంలోను.. అలీ అబ్బాస్ జాఫర్ ఇటీవల 'బడే మియాన్ చోటే మియాన్' (2024) లాంటి డిజాస్టర్ కి దర్శకత్వం వహించాడు. దీని కారణంగా నిర్మాత వాషూ భగ్నానీతో పెద్ద వివాదంలో చిక్కుకున్నారు. భగ్నానీ- జాఫర్ ఒకరితో ఒకరు కోర్టులో పోరాడుతున్నారు. ఈ భారీ సినిమా బడ్జెట్ ను అలీ అబ్బాస్ జాఫర్ సుమారు 80 కోట్లు పెంచేశారని, దుబాయ్‌లో ఒక బినామీ కంపెనీ ద్వారా మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారని వాషూ భగ్నానీ ఆరోపించారు. ఈ వివాదం ముదిరి ముంబై పోలీసులు జాఫర్‌పై ఎఫ్.ఐ.ఆర్ కూడా నమోదు చేశారు. మరోవైపు తన పారితోషికంలో రూ.7.3 కోట్లు నిర్మాత చెల్లించలేదని జాఫర్ కూడా ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్ (ఎఫ్‌డబ్ల్యూఐసిఇ)లో ఫిర్యాదు చేశారు.

## నెల్సన్ దర్శకత్వంలో
# లెజెండ్స్



ఇండియన్ సినిమా లెజెండ్స్‌గా కోట్లాది మంది ప్రేక్షకుల ప్రేమను సంపాదించుకున్నారు రజనీకాంత్, కమల్ హాసన్. వీరు కలిసి నటించే సినిమా కోసం అభిమానులు, సినీ ప్రియులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. ఆ మోస్ట్ అవేటెడ్ సినిమాను మన ముందుకు తీసుకురాబోతోంది ప్రెస్టీజియస్ బ్యానర్ రెడ్ జెయింట్ మూవీస్. 47 ఏళ్ల తర్వాత రజనీకాంత్, కమల్ హాసన్ కాంబోలో భారీ పాన్ వరల్డ్ మూవీని నిర్మిస్తోందీ సంస్థ. వర్కింగ్ టైటిల్ తో ఈ అరుదైన చిత్రాన్ని రెడ్ జెయిం ట్ మూవీస్ అనౌన్స్ చేసింది. టాలెంటెడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు. 70వ దశకంలో రజనీకాంత్, కమల్ హాసన్ కలిసి నటించారు. ఆ తర్వాత తమదైన పంథాలో వెళ్తూ భారతీయ సినీ చరిత్రలో సువర్ణాధ్యాయాలు లిఖించారు. తమ సుదీర్ఘ సినీ ప్రస్థానంలో దిగ్గజాలుగా ఎదిగారు. ఈ లెజెండ్స్ కలిసి నటించేందుకు ముందుకు రావడం ఒక చారిత్రక ఘట్టంగా చెప్పుకోవచ్చు. రజనీకాంత్, కమల్ హాసన్ కలిసి నటించే చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ సంస్థ భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో చిరకాలం గుర్తుండిపోయే గొప్ప కథతో నిర్మించేందుకు సన్నద్ధమవుతోంది. ఈ సందర్భంగా రెడ్ జెయింట్ మూవీస్ ప్రతినిధి మాట్లాడుతూ - రజనీకాంత్, కమల్ హాసన్ లాంటి ఇద్దరు లెజెండ్స్‌తో సినిమా నిర్మించే అవకాశం రావడం మా సంస్థ కల నిజమైన అనుభూతి కలుగుతోంది. 47 ఏళ్ల తర్వాత ఈ ఇద్దరు దిగ్గజాల కాంబి నేషన్ లో సినిమా నిర్మించడం గర్వంగా, గౌరవంగా భావిస్తున్నాం. ఇండి యన్ సినిమాకు ఇదొక హిస్టారిక్ మూవ్ మెంట్.

## ఫిబ్రవరి 27న
# విష్ణు విన్యాసం



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు హిలేరియస్ జాయ్‌రైడ్ విష్ణు విన్యాసంతో అలరించబోతున్నారు. ఈ సినిమా ప్రతి అప్‌డేట్‌తో బజ్ పెంచుతోంది. యదు నాథ్ మారుతీ రావు దర్శకత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్ పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన నయన సారిక హీరోయిన్ గా నటిస్తోంది. 'విష్ణు విన్యాసం' చుట్టూ ఉన్న బజ్ ఇప్పుడు మరింత ఎగ్జైటింగ్‌గా మారింది. పెరుగుతున్న అంచనాలకు అనుగుణంగా మేకర్స్ ఈ సినిమాను ముందుగా ప్లాన్ చేసిన ఫిబ్రవరి 28 కంటే ఒక రోజు ముందే, ఫిబ్రవరి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.

# త్రిగుణ్ హీరోగా 'ఆకర్షిత' ప్రారంభం



లక్కీ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ వన్‌గా 'ఆకర్షిత' చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఫిబ్రవరి 21 ఘనంగా జరిగాయి. త్రిగుణ్ హీరోగా పదినే కుమార్ హీరోయిన్‌గా నటించనున్నారు. ఈ మూవీలో రాజ్ కుమార్ కసిరెడ్డి, అదుర్స్ రఘు, సత్యం రాజేష్, రవివర్మ, ప్రియా ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. ఈ సినిమాకి సూరిశెట్టి కిషోర్ దర్శకత్వం వహించనున్నారు. ఈ చిత్రాన్ని కోరె సందీప్ యాదవ్, శ్రీకాంత్ బట్టు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ షేక్ హాజారత్ (వలి) కెమెరామెన్‌గా పని చేయనున్నారు. ఈ పూజా కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి, వేణు స్వామి, ప్రముఖ నిర్మాత దామోదర ప్రసాద్, సి. కళ్యాణ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పూజా కార్యక్రమంలో ముహూర్తపు సన్నివేశానికి సి. కళ్యాణ్ క్లాప్ కొట్టారు. ప్రముఖ జ్యోతిశ్య నిపుణులు వేణు స్వామి స్క్రిప్ట్‌ను అందజేశారు. హీరో త్రిగుణ్ మాట్లాడుతూ .. 'లక్కీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద కొత్త దర్శకుడు కిషోర్ మంచి కథతో సినిమాని తీస్తున్నారు. ఈ మూవీని సందీప్, శ్రీకాంత్ నిర్మిస్తున్నారు. వీరందరికీ ఇది మొదటి చిత్రం. మంచి సినిమాతో మేమంతా రాబోతోన్నాం. మా కోసం వచ్చిన సి. కళ్యాణ్ గారికి, వంశీ నందిపాటి గారికి, వేణు స్వామి గారికి, దాము గారికి థాంక్స్. ఈ చిత్రంలో నేను హీరోని కాదు కసిరెడ్డి హీరో. కసిరెడ్డితో పని చేయడం ఆనందంగా ఉంది. ఈ మూవీలో మాతో పాటుగా రవి వర్మ గారు, రఘు గారు, ప్రియా గారు నటిస్తున్నారు.

# భోగి యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం




సంక్రాంతి బ్లాక్ బస్టర్ నారీ నారీ నడుమ మురారితో అలరించిన చార్మింగ్ స్టార్ శర్వా, ఇప్పుడు తొలిసారిగా యాక్షన్ స్పెషలిస్ట్ సంపత్ నందితో కలిసి భోగి అనే భారీ పాన్-ఇండియన్ పీరియడ్ యాక్షన్ డ్రామా చేస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. సినిమా వరల్డ్ ని పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన ఫస్ట్ స్పార్క్ కాన్సెప్ట్ వీడియోకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. టీమ్ ఇప్పటికే ఒక షెడ్యూల్‌ను పూర్తి చేసింది. అందులో శర్వా, ఇతర నటీనటులతో కొన్ని టాకీ పార్ట్స్ చిత్రీకరించారు. ప్రస్తుతం హైదరా బాద్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభమైంది. ఈ కీలక షెడ్యూల్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించారు. ఈ షెడ్యూల్‌లో రెండు భారీ యాక్ష న్ ఎపిసోడ్‌లు ఉండగా, వాటికి ప్రముఖ స్టంట్ మాస్టర్ దిలీప్ సుబ్బరాయన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ భారీ షెడ్యూల్ పూర్తయ్యే వరకు శర్వా నాన్ స్టాప్ గా షూటింగ్‌లో పాల్గొననున్నారు. స్ట్రైకింగ్ వె నా నో క్రో వ్ ు లో చిత్రీకరించిన షూట్ ఫ్రేమ్‌లో శర్వా రోడ్డుపై నిలబడి, భుజంపై హ్యామర్‌ను పట్టుకుని కనిపిస్తున్నారు.

## న్యూ కాన్సెప్ట్ ది
# రైజ్ ఆఫ్ అశోక్ ట్రైలర్




సతీష్ నీనసాం కథానాయకుడిగా కాంతార ఫేమ్ సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం ది రైజ్ ఆఫ్ అశోక. కన్నడ, తెలుగు,తమిళ భాషలో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రానికి వినోద్.వి.దుండలే దర్శకుడు. వృద్ధి క్రియేషన్స్ అండ్ సతీష్ పిక్చర్ హౌస్ పతాకంపై వర్ధన్ హరి, జైష్ణవి, సతీష్ నీనసాం సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగులో కళాసృష్టి ఇంటర్నేషనల్ పతాకంపై రవిశంకర్ తెలుగులో ఈ చిత్రాన్ని ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పంపిణి చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఈ నెల 27న ఈ చిత్రం అన్ని భాషల్లో విడుదల కాబోతుంది. కాగా ఈ చిత్రం తెలుగు ట్రైలర్ విడుదల కార్యక్రమం శుక్రవారం చిత్ర టీమ్ సమక్షంలో జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా కథానాయకుడు సత్యదేవ్ హాజరై ట్రైలర్‌ను విడుదల చేశారు.

# ఈ సమ్మర్ అంతా నభా సందడే.. సందడి



బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ నభా నటేష్ కు ఈ సమ్మర్ ఎంతో స్పెషల్ గా ఉండబోతోంది. ఆమె నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు స్వయంభు, నాగబంధం ఈ వేసవి విడుదలకు సిద్ధమవుతున్నాయి. భిన్నమైన కథా నేపథ్యాలతో తెరకెక్కిన ఈ రెండు చిత్రాల్లో నభా డిఫరెంట్ రోల్స్ లో ప్రేక్షకుల్ని అలరించబోతోంది. నాగబంధం చిత్రంలో పార్వతి క్యారెక్టర్ లో, స్వయంభు చిత్రంలో సుందరవల్లి అనే యువరాణి పాత్రలో ఆమె నటిస్తోంది. ఈ రెండు చిత్రాలతో ఆమె సాలిడ్ లైనప్ చేసుకుందని చెప్పుకోవచ్చు. స్వయంభు, నాగబంధం చిత్రాల్లోని కంటెంట్ ఆడియెన్స్ కు రీచ్ అయితే నభా నటేష్ హీరోయిన్ గా మరో స్థాయికి వెళ్లడం ఖాయం. ఈ రెండు చిత్రాల విజయాల పట్ల, తన క్యారెక్టర్స్ కు రాబోయే రెస్పాన్స్ పట్ల నభా నటేష్ కాన్ఫిడెంట్ గా ఉంది. ఇప్పటికే స్వయంభు, నాగబంధం చిత్రాల టీజర్స్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఇలా ఒక యంగ్ హీరోయిన్ నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు సమ్మర్ రిలీజ్ కు వస్తుండటం విశేషంగా చెప్పుకోవచ్చు.



## ట్రెండ్ సెట్టింగ్
# సైన్స్ ఫిక్షన్ కిల్లర్ టీజర్



జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, లీడ్ రోల్స్ లో నటిస్తున్న సినిమా కిల్లర్. మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను ధ్యానం నాన్నగారు ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్ పై పూర్వాజ్ , పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. ఊర్వీశ్ పూర్వజ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో ఈ మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమా టీజర్ రేపు రిలీజ్ కాబోతోంది. అయితే టీజర్ చూసి తనకు బాగా నచ్చడంతో ఈ రోజే బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి రిలీజ్ చేశారు. అనంతరం డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ - పూర్వజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తూ, దర్శకత్వం వహిస్తూ నటిస్తున్నారు. కిల్లర్ మూవీ టీజర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. టీజర్ చాలా బాగుంది. డిఫరెంట్ జానర్ లో ఈ సినిమాను తెరకెక్కించారు. సై ఫై థ్రిల్లర్ జానర్స్ కలిపి ఈ సినిమాను బాగా రూపొందించారు. కాంబినేషన్స్ అన్నీ వెరైటీగా ఉన్నాయి. బాగా ఎగ్జిక్యూట్ చేశారు. గ్రాండ్ గా సినిమాను నిర్మించారు. టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ చెబుతున్నాను. త్వరలోనే కిల్లర్ సినిమా థియేటర్స్ లోకి రాబోతోంది. పూర్వజ్ నాకు చాలా కాలంగా తెలుసు. అప్పుడప్పుడు కలుస్తుంటాడు. ఈ సినిమాకు సంబంధించిన సీక్వెన్స్ కొన్ని చూపించాడు. చాలా బాగున్నాయి. జ్యోతి గారిని ఎన్నో సీరియల్స్ లో చూశాం. ఇప్పుడు ఈ మూవీలో ఆమె ట్రాన్స్‌ఫర్మేషన్ షాకింగ్ గా ఉంది. యాక్షన్ బాగా చేశారు. రియల్ లైఫ్ లో భార్య భర్తలు ఈ రీల్ లైఫ్ లో ఎలా చేశారు అనేది ఆసక్తికరంగా ఉంది. కిల్లర్ సినిమాకు మీరంతా సపోర్ట్ చేయాలని కోరుతున్నా అన్నారు.

## గాడ్స్ అండ్ సోల్జర్స్
# షూటింగ్ పూర్తి



రఫ్ నోట్ ప్రొడక్షన్ సంస్థ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక తమిళతెలుగు ద్విభాషా చిత్రం 'గాడ్స్ అండ్ సోల్జర్స్' ప్రధాన చిత్రీకరణ పూర్తైంది. ప్రముఖ దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం విభిన్న ప్రదేశాల్లో విస్తృతంగా షూటింగ్ జరుపుకుంది. ప్రస్తుతం చిత్రబృందం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమైంది. భారీ స్థాయిలో, భావోద్వేగాల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం, విజయ్ మిల్టన్ శైలికి అనుగుణంగా వాస్తవిక కథనంతో పాటు వాణిజ్య అంశాలను మేళవించిన సినిమాటిక్ అనుభూతిని అందించనుంది. ఈ చిత్రంలో విశిష్టమైన నటీనటుల సమాహారం ఉంది. ఆరి అరుజునన్ తొలిసారి పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. రాజ్ తరుణ్ ఈ చిత్రంతో తమిళంలో అడుగుపెడుతున్నారు. భరత్ కీలక భావోద్వేగ పాత్రలో నటిస్తున్నారు. అమూ అభిరామి, కిశోర్ ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో కనిపించనున్నారు. ప్రత్యేక ఆకర్షణగా స్వతంత్ర సంగీత కళాకారుడు వేధన్ కూడా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. తన ప్రత్యేక గాత్రం, సామాజిక అంశాలపై ఆధారిత గీతాలతో యువతలో గుర్తింపు పొందిన వేధన్ పాల్గొనడం ద్వారా చిత్రానికి సాంస్కృతిక, సంగీత పరమైన ప్రత్యేకత కలగనుంది. షూటింగ్ పూర్తైన సందర్భంగా దర్శకుడు విజయ్ మిల్టన్ తన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సినిమా కోసం అందరూ శారీరకంగా, భావోద్వేగంగా కష్టపడ్డారని తెలిపారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-